www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 శనివారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 24, ఫిబ్రవరి 2024

సంపుటి: 5 సంచిక: 276, పేజీలు: 12, వెల: రూ.5/-

వెలుతురు TV NEWS

## మల్లు రవి సంచలన నిర్ణయం



- ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధికి రాజీనామా

**హైదరాబాద్,ఫిబ్రవరి23(వెలుతురు):** టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను సీఎం రేవంత్ రెడ్డికి మల్లురవి పంపించారు. తన రాజీనామాను ఆమోదిస్తారా లేక ఆమోదించకుండానే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటిస్తారా అనేది సీఎం రేవంత్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉండనున్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన బూస్టప్‌తో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. దీనిలో భాగంగానే జిల్లాలో బాగా పట్టున్న అభ్యర్థిని నాగర్ కర్నూల్ జిల్లా నుంచి బరిలో నిలపాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగానే మిగతా.. 2లో

### కేసీఆర్ పాపాల ఫలితంగానే

## బీఆర్ఎస్ ఓటమి



- బిఆర్ఎస్ ఒక్కసీటు గెల్చినా లాభం లేదు
- విజయసంకల్ప యాత్రలో కిషన్ రెడ్డి

**మంచిర్యాల,ఫిబ్రవరి23(వెలుతురు):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబ పాలన ఖతమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కెసిఆర్ అవినీతే ఆయనను బొందపెట్టిందన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్ర లో కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు.ఫామ్ హౌస్‌కు వెళ్లి కాలు విరగొట్టుకున్నాడన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే వృథా అవుతుందన్నారు. ఆ పార్టీ ఒక్క ఎంపీ సీటు గెలిచినా.. తెలంగాణకు లాభం లేదని.. గెలవకున్నా రాష్ట్రానికి నష్టం ఉండదన్నారు. మోసపూరిత కాంగ్రెస్ ను కూడా నమ్మొద్దని.. అవినీతి కి చిరునామా ఆ పార్టీ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలు మిగతా.. 2లో



### ఢిల్లీ లిక్కర్ కేసు

## కీలక మలుపు

- కేసులో నిందితురాలిగా ఎమ్మెల్సీ కవిత
- 26న విచారణకు రావాలని సిబిఐ నోటీసులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి23 (వెలుతురు):** ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు తిరిగింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా సీబీఐ చేర్చింది. ఈ మేరకు కవితకు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ సీఎం కేజీవ్రాల్‌తో పాటు కవితను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉందని సీబీఐ వర్గాలు అంటున్నాయి. ఇదే కేసుల ఇప్పటికే కవితను మూడుసార్లు సీబీఐ ప్రశ్నించింది. 2022లో ఇదే కేసులో సీబీఐ ప్రశ్నించింది. లిక్కర్ కేసులో నిందితురాలిగా సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసింది. గతంలో ఇచ్చిన నోటీసులను సవరిస్తూ తాజాగా మరోసారి సీబీఐ నోటీసులిచ్చింది. దర్యాప్తు తర్వాత కవితను నిందితురాలిగా సీబీఐ పేర్కొంది. మిగతా.. 2లో

### రుణమాఫీపై

# త్వరలో తీపికబురు

బ్యాంకర్లతో తుది దశకు చేరిన చర్చలు.. 27న ఫ్రీ విద్యుత్తు, సిలిండర్ పథకాలకు శ్రీకారం

- ప్రియాంక చేతుల మీదుగా ప్రారంభిస్తాం.. 2న మరో 6000 కొలువులకు నోటిఫికేషన్
- లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఏడుచోట్ల, బీఆర్ఎస్ పదిచోట్ల పోటీకి ఒప్పందం!
- కుంభమేళాకు రూ.కోట్లు ఖర్చు చేయట్లేదా!?.. మేడారానికి జాతీయ హెూదా ఇస్తే తప్పేంటి?
- కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి.. మేడారంలో 'శాశ్వత అభివృద్ధి'కి కమిటీ
- జాతరకు మోదీ, షా రావాలి: సీఎం.. వనదేవతలను దర్శించుకుని మొక్కుల సమర్పణ
- గిరిజనుల అభ్యున్నతికి కృషి.. ఆదివాసీలను ప్రధాన స్రవంతిలోకి తెస్తా: తమిళిసై
- మేడారంలో భక్తులకు అనారోగ్య సమస్యలు.. 4 రోజుల్లో 1.5 లక్షల మందికి మందులు
- మేడారంలో శాశ్వత అభివృద్ధి పనులకు మంత్రులతో కమిటీ
- జాతరకు ప్రధాని మోదీ,అమిత్ షా రావాలి: సీఎం రేవంత్



**వరంగల్, ఫిబ్రవరి 23 (వెలుతురు):** రైతులకు త్వరలో తీపి కబురు చెప్పబోతున్నామని, వారికిచ్చిన హామీ అమల్లో భాగంగా రూ.2 లక్షల రుణ మాఫీపై బ్యాంకర్లతో చర్చలు తుది దశకు చేరుకున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. త్వరలోనే రైతులకు రుణమాఫీ ప్రకటన చేస్తామని తెలిపారు. తాము హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని, ఇప్పటికే రెండు పథకాలను అమలు చేస్తున్నామని, 27వ తేదీ నుంచి మరో రెండింటిని ప్రారంభిస్తామని తెలిపారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు శుక్రవారం వచ్చిన ఆయన తల్లులను దర్శించుకున్నారు. నిలువెత్తు బంగారాన్ని (66 కిలోల బెల్లం) తులాభారం వేయించి గద్దెల వద్ద అమ్మవార్లకు సమర్పించారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. "రూ.500కే గ్యాస్ సిలిండర్‌తోపాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందించే పథకాలను 27వ తేదీ నుంచి అమలు చేస్తాం. కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ చేతులమీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం" అని తెలిపారు. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఆదరణ పొందిందని, మేడారం జాతరకు 6 వేల బస్సులు నడిపి వాటిలోనూ మహిళలను ఉచితంగా జాతరకు తరలించామని చెప్పారు. జాతరను దృష్టిలో ఉంచుకొని కొత్తగా 100 బస్సులను కొనుగోలు చేసి నడుపుతున్నామని తెలిపారు. మిగతా.. 2లో

### మేడారంలో అమ్మవార్లను

## దర్శించుకున్న గవర్నర్

- గద్దెల వద్ద కేంద్రమంత్రి ముండాతో కలసి పూజలు
- నిలువెత్తు బంగారం సమర్పణ

**ములుగు,ఫిబ్రవరి23(వెలుతురు):** మేడారం సమక్క – సారమ్మ మహా జాతర వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే పెద్దసంఖ్యలో భక్తులు మేడారంకు చేరుకుని మొక్కులు చెల్లించు కుంటున్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ , కేంద్ర మంత్రి అర్జున్ ముండా మేడారం చేరుకుని అమ్మ వార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్, కేంద్రమంత్రి నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం తమిళిసై, అర్జున్ ముండా వనదేవతలను దర్శించుకున్నారు.

దర్శనానంతరం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరానని తెలిపారు. ఇది గొప్ప జాతర అని కొనియాడారు. లక్షల కొద్దీ ప్రజలు తరలివచ్చి అమ్మవార్లను మిగతా.. 2లో




### కమ్యూనిటీ కిచెన్‌ల ఏర్పాటుపై

## ఆదేశాలివ్వలేం..

- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి23 (వెలుతురు):** చిన్నారుల్లో పోషకాహారలోపం నివారించేందుకు కమ్యూనిటీ కిచెన్‌ల స్కీమ్‌ను తీసుకు రావడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి ఆదేశాలివ్వలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. పథకాలను సమీక్షించడంపై తమకున్న అధికారాలు పరిమితమని జస్టిస్ బేలా ఎమ్ త్రివేది, పంకజ్ మిట్టల్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ చట్టం కింద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే అమలు చేస్తున్న స్కీమ్‌లకు ప్రత్యామ్నాయంగా మరో స్కీమ్ తీసుకురావాలని తాము ఆదేశించలేమని సుప్రీంకోర్టు తెలిపింది. కాగా, గతంలో కమ్యూనిటీ కిచెన్‌లు ఏర్పాటు చేసి మిగతా.. 2లో







### బీఆర్ఎస్ ఎమ్మెల్యే

## లాస్య నందిత దుర్మరణం

- ఔటర్ రింగురోడ్డుపై ఘోర ప్రమాదం
- పటాన్‌చెరు సమీపంలో ముందున్న వాహనాన్ని, రెయిలింగ్‌ను ఢీకొన్న కారు
- లాస్య తల, ముఖానికి తీవ్రగాయాలు.. విరిగిన దంతాలు, ఛాతీ ఎముకలు.. అక్కడికక్కడే మృతి
- తండ్రి సంవత్సరీకం ముగిసిన 4 రోజులకే కన్నుమూత.. అధికారలాంఛనాలతో అంత్యక్రియలు
- పాడె మోసిన మాజీ మంత్రులు హరీశ్, తలసాని..
- సీఎం రేవంత్, కేసీఆర్ సహా పలువురి నివాళులు

**హైదరాబాద్ ఫిబ్రవరి 23 (వెలుతురు):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే (కంటోన్మెంట్) లాస్య నందిత (37) ఔటర్ రింగ్ రోడ్డుపై శుక్రవారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. శామీర్‌పేట నుంచి ముత్తంగి ఔటర్ జంక్షన్ వైపు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. సుల్తాన్‌పూర్ ఎగ్జిట్ దాటిన తరువాత పటాన్‌చెరు శివారు ప్రాంతంలో కారు అతివేగంగా.. గుర్తుతెలియని వాహనాన్ని వెనక నుంచి ఢీకొని అదుపు తప్పి రోడ్డుకు ఎడమవైపు దూసుకెళ్లి రెయిలింగ్‌ను బలంగా ఢీకొంది. ప్రమాదం తీవ్రతకు వాహనం ముందువైపు ఎడమ భాగం నుజ్జునుజ్జయింది. కారు నడుపుతున్న ఆమె పీఏ ఆకాశ్ (26) తీవ్రంగా గాయపడ్డారు. రెండు కాళ్లూ విరిగిపోవడంతో ఆయన మిగతా.. 2లో

### యువతను మద్యానికి

## బానిసలంటారా ?

- రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రధాని మోదీ

**వారణాసి,ఫిబ్రవరి23(వెలుతురు):** వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన



మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని మోదీ వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఓ సభలో పాల్గొని మాట్లాడారు. 'వాళ్లు నరేంద్ర మోదీని దశాబ్దాలుగా దూషిస్తున్నారు. కానీ ప్రస్తుతం వాళ్లు తమ అసహనాన్ని ప్రజల మీద చూపిస్తున్నారు. వాళ్లు కనీసం తెలివి మిగతా.. 2లో

### కాల్పుల్లో మరణించిన రైతు కుటుంబానికి

## కోటి పరిహారం

- యువకుడి చెల్లెలుకు ప్రభుత్వ ఉద్యోగం
- పంజాబ్ సిఎం భగవంత్ సింగ్ మాన్ ప్రకటన



**చండీఘడ్,ఫిబ్రవరి23(వెలుతురు):** పోలీస్ కాల్పుల్లో మరణించిన యువరైతు కుటుంబానికి కోటి రూపాయల పరిహారాన్ని అందిస్తామని పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్ కీలక ప్రకటన చేశారు. కన్నౌరి బోర్డర్ వద్ద జరిగిన కాల్పుల్లో మృతిచెందిన రైతు శుభ్‌కరణ్ సింగ్ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, అతని సోదరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. బటిండాకు చెందిన శుభ్‌కరణ్ సింగ్ (21) అనే యువ రైతు బుధవారం పంజాబ్–హర్యానా సరిహద్దులోని ఖనౌరీ సరిహద్దు పాయింట్ వద్ద పోలీసులతో జరిగిన ఘర్షణల్లో మరణించాడు. శుభ్‌కరణ్ మృతికి కారణమైన పోలీసుపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు పంజాబ్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. శుభకరన్ సింగ్ రబ్బరు బులెట్ తగిలి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని పాటియాలా రేంజ్ డిఐజీ తెలిపారు. ఖనౌరీ, శంభు సరిహద్దు క్రాసింగ్ వద్ద హర్యానా పోలీసులు రైతుల మార్చ్ అడ్డుకునేందుకు భాష్ప వాయువు షెల్స్ ప్రయోగించడంతో మొత్తం 26 మంది రైతులు గాయపడ్డారని పంజాబ్ అధికారులు తెలిపారు.

యువ రైతు మరణించడంతో రైతులు ఢిల్లీ ఛలో మార్చ ను రెండు రోజుల పాటువాయిదా వేశారు. తదుపరి కార్యచరణపై చర్చించేందుకు రైతులు సమావేశం కానున్నారు. పంటలకు ఎంఎస్పీకి చట్టబద్ధత, రైతులపై కేసుల ఎత్తివేత, ఇతర డిమాండ్లతో రైతులు చేపట్టిన ఢిల్లీ చలో మార్చ్ కు ఎస్ కేఎమ్, కిసాన్ మజ్దూర్ సంఘ్ నాయకత్వం వహిస్తున్నాయి.

# రుణమాఫీపై త్వరలో తీపికబురు

(మొదటి పేజీ తరువాయి)

తాము అధికారంలోకి వచ్చిన 75 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, వీటిలో 6,956 స్టాఫ్ నర్సుబీ సింగరేణిలో 441బీ 10 వేలకుపైగా పోలీస్, ఎక్సైజ్, ఫైర్ శాఖలో కొలువులు కల్పించామని సీఎం రేవంత్ తెలిపారు. మార్చి 2న మరో 6 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తామన్నారు. ఇటీవల 25 వేల ఉద్యోగాల భర్తీని చూసి కుళ్లుకుంటున్నవారు చూసేలా ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించామన్నారు. మామ, అల్లుడు, బావ, బామ్మర్దులు అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగ బదిలీల్లో పారదర్శకత పాటిస్తున్నామని, గతంలో జీతం ఎప్పు డు వస్తుందోనని ఉద్యోగులు ఎదురు చూసేవారని, ప్రస్తుతం ఒకటో తేదీనే జీతాలు వేస్తున్నామని అన్నారు. ఒక గంట కూడా సెలవు



తీసుకోకుండా తన మంత్రివర్గ సహచరులు పని చేస్తున్నారని తెలిపారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు రాష్ట్రంలో పది స్కిల్ యూనివర్సిటీలను ప్రారంభించారని, అనేక మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని చెప్పారు.

**బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందం**

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ చీకటి ఒప్పందానికి తెగబడుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. "బయటకు విమర్శలు చేసుకుంటున్నా.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ఏడుచోట్ల



బీజేపీ, పది స్థానాల్లో బీఆర్ఎస్ పోటీ చేసేలా చీకటి ఒప్పందం కుదిరింది. బీఆర్ఎస్, బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలి" అని పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై జ్యుడిషియల్ విచారణకు ఆదేశించామని, బీజేపీ నేతలు మాత్రం సీబీఐకి అప్పగించాలని కోరుతున్నారని, సీబీఐకి అప్పగిస్తే కేసులతో బెదిరించి కేసీఆర్‌ను గిల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసీఆర్ అవినీతిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని, సీబీఐ, ఈడీ, ఐటీ వాళ్ల చేతుల్లోనే ఉన్నా ఎటువంటి విచారణ జరపలేదని గుర్తు చేశారు. అందుకే, హైకోర్టు లేదా సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ చేయించాలని భావిస్తున్నామన్నారు. "కుంగిన మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తి అన్నారం బ్యారేజీలో పోయాలని హరీశ్ రావు అంటున్నారు. దూలంలా పెరిగినా దూడకు ఉన్న బుద్ధి కూడా ఆయనకు లేదు. అన్నా రం బ్యారేజీలో లీకేజీలు అవుతున్నాయనే కిందికి వదులుతున్నాం. కిందికి వదిలిన నీటిని పైకి ఎత్తిపోయాలని ఎలా అంటున్నారు!?" అని మండిపడ్డారు.

**కిషన్ రెడ్డి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

మేడారం జాతరకు జాతీయ హోదా ఇవ్వలేమం టూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తక్షణమే వెనక్కి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. కుంభమేళాకు లక్షల కోట్లు ఖర్చు పెడుతున్న కేంద్రం.. గిరిజన జాతరకు జాతీ య హోదా ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. మేడారానికి కేంద్రం మొండి చేయి చూపిందని పత్రికల్లో వార్తలు వస్తే.. రూ.3 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకొన్నారని విమర్శించారు. అయోధ్యలో రామాలయాన్ని ఎలా దర్శించుకుంటామో సమ్మక్క-సారలమ్మలను కూడా అలాగే దర్శించుకునేందుకు మోదీ, షా రావాలని, వారి కోసం అన్ని రకాలుగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం మేడారంపై నిర్లక్ష్యం చేసి మూల్యం చెల్లించుకుందని, బీజేపీకి కూడా అలాంటి పరిస్థితే వస్తుందని హెచ్చరించారు. జాతరలో తాత్కాలిక పనులతో కోట్ల రూపాయలు వృథా అవుతున్నాయని పత్రికల్లో వార్తలు వచ్చాయని, శాశ్వత పనుల కోసం త్వరలోనే మంత్రులతో కమిటీ వేస్తామని చెప్పారు. మంత్రులు సీతక్క, సురేఖ, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కమిటీ వేసి ఆదివాసీలు, భక్తుల నుంచి సలహాలు తీసుకుంటామన్నారు.

**75 రోజుల్లో ప్రజల్లో విశ్వాసం కల్పించాం**

సమస్యలు చెబితే తీరుతాయనే నమ్మకాన్ని ఈ 75 రోజుల తమ హయాంలో కల్పించామని సీఎం రేవంత్ తెలిపారు. సరిగ్గా ఏడాది కిందట ప్రతిపక్ష నేతగా అమ్మవార్లను దర్శించుకొని మొక్కుకున్నానని, రాష్ట్ర ప్రజల అభీష్టాన్ని ఆ తల్లి మన్నించినందుకు మొక్కు తీర్చుకున్నానని తెలిపారు. వన దేవతల ఆశీస్సులతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. సీఎం వెంట జాతరకు వచ్చిన సీఎస్ శాంతి కుమారి కూడా అమ్మవార్లకు మొక్కులు సమర్పించారు.

**గృహజ్యోతి, సిలిండర్ పథకాలకు చేవెళ్ల నుంచే శ్రీకారం**

కాంగ్రెస్ పార్టీ తనకు సెంటిమెంట్‌గా మారిన చేవెళ్ల నుంచే ఉచిత విద్యుత్తు, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకాలకు శ్రీకారం చుట్టనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ హాజరుకానున్నారు. ఈనెల 27న సీఎం రేవంత్ రెడ్డి, ప్రియాంకగాంధీ పథకాలను ప్రారంభించనున్నారు. ఈ మేరకు చేవెళ్లలోని ఫరా ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు నిర్వహిస్తున్న సభ కావడంతో పెద్దఎత్తున మహిళా సంఘాలను తరలించనున్నారు. సభ ఏర్పాట్ల పరిశీలనకు శుక్రవారం సాయంత్రం కలెక్టర్ శశాంక్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు. ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

కారులోనే ఇరుక్కుపోయారు. డ్రైవర్ పక్క సీట్లో కూర్చున్న నందిత సీటు బెల్ట్ పెట్టుకున్నా, ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకున్నా.. ఆమె తలకు, ముఖానికి, కాళ్లకు తీవ్రగాయాలై అక్కడికక్కడే దుర్మరణం చెందారు. గురువారం ఆమె తన కుటుంబసభ్యులతో కలిసి సదాశివపేట మండలం ఆరూర్‌లోని మిస్కిన్ షా దర్గాను సందర్శించారని.. శుక్రవారం తెల్లవారుజామున ఇంటికి చేరుకునే క్రమంలో టిఫిన్ చేసేందుకు మరోమారు సంగారెడ్డి వైపునకు తిరుగు ప్రయాణం అయ్యారని పటాన్‌చెరు పోలీసులు తెలిపారు. ముత్తంగి జంక్షన్ వద్ద ఉన్న టిఫిన్ సెంటర్ల వద్దకు వెళ్లే క్రమంలో ప్రమాదం జరిగిందని వారు పేర్కొన్నారు. ప్రమాదవార్త తెలియగానే ఘటనాస్థలికి చేరుకున్న పటాన్‌చెరు పోలీసులు.. తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్‌ను మియాపూర్ శ్రీకర ఆస్పత్రికి తరలించారు. ఎమ్మెల్యే లాస్యనందితను పటాన్‌చెరులోని అమే?ధా ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందారని వైద్యులు నిర్ధారించారు. ఆమె మృతి వార్త తెలియగానే కుటుంబసభ్యులు, బంధువులతోపాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో దుర్మరణంపాలవడం పట్ల ఆయన దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. లాస్య కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆమె మృతిపై మాట్లాడాలని విలేకరులు కోరినా విషణ్ణవదనంతో మౌనంగా ఉండిపోయారు. గాంధీ ఆస్పత్రిలోపోస్టమార్టమ్ జరుగుతున్నంతసేపూ అక్కడి వెయిటింగ్ హాలులోనే కూర్చున్నారు. అనంతరం లాస్య ఇంటికి వెళ్లి ఏర్పాట్లు పర్యవేక్షించడంతోపాటు అంతిమ సంస్కారాలు పూర్తయ్యే వరకూ ఉన్నారు.

**డ్రైవర్ నిద్రమత్తు వల్లనే..**

డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేశ్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం ఆరూర్ గ్రామంలోని మిస్కిన్ షా బాబా దర్గా సందర్శన అనంతరం.. లాస్య తన కుటుంబసభ్యులతో కలిసి రెండు కార్లలో హైదరాబాద్‌కు తిరుగుపయనమయ్యారు. ఆమె టీఎస09జీజీ టీఆర్ 1955 నంబర్ గల మారుతీ సుజుకీ ఎక్స్‌ఎల్ 6 కారులో ప్రయాణిస్తున్నారు. అల్పాహారం కోసం శామీర్‌పేట వద్ద ఓఆర్ఆర్ ఎక్కి సంగారెడ్డి వైపు వస్తుండగా సుల్తాన్‌పూర్ టోల్‌ప్లాజా దాటిన తర్వాత సుమారు 5.10 గంటల సమయంలో డ్రైవర్ ఆకాశ్ నిద్రమత్తులోకి జారుకుని, కారుపై నియంత్రణ కోల్పోయి, ఎడమ వైపు ఉన్న ఓఆర్ఆర్ మెటల్ బీమ్‌కు బలంగా ఢీకొట్టాడు. దీంతో ఎమ్మెల్యే అక్కడికక్కడే మృతి చెందారు. కాగా.. 5.15 గంటల సమయంలో ఆకాశ్ తనకు ఫోన్ చేసి ప్రమాదం జరిగిందని, కేవలం గాయాలు మాత్రమే అయ్యాయని తెలిపాడని లాస్య నందిత సోదరి నివేదిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను ప్రమాద స్థలికి వచ్చి చూసేసరికి లాస్య చనిపోయి ఉందని ఆమె పేర్కొన్నారు. దీంతో డ్రైవర్ ఆకాశ్‌పై ఐపీసీ 304(ఎ) కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనా స్థలంలో కారు విడిభాగాలు చెల్లాచెదురుగా పడి ఉన్న తీరుచూస్తే.. ముందు వెళు తున్న వాహనం వెనకభాగాన్ని ఢీకొనగా, అది సుమారు వందమీటర్ల వరకు ఈ కారును ఈడ్చుకెళ్లినట్టు అంచనా వేస్తున్నారు. ఆ వాహనం ఆచూకీ మాత్రం తెలియరాలేదు. అలాగే.. ప్రమాద సమయంలో వారి కారు వంద కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నట్టు స్పీడోమీటర్ వల్ల తెలుస్తోంది.

**పోస్ట్‌మార్టమ్ రిపోర్టు..**

ఈ ప్రమాదంలో లాస్య తలకు బలమైన గాయమై మరణించినట్టు పోస్ట్‌మార్టమ్ నిర్వహించిన వైద్యులు నిర్ధారణకు వచ్చారు. శుక్రవారం ఉదయం 9.55 గంటల సమయంలో లాస్య భౌతికకాయాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించగా.. ఆస్పత్రి ఫోరెన్సిక్ విభాగాధిపతి కృపాల్‌సింగ్, డాక్టర్ లావణ్య, పీజీ వైద్యులు పోస్ట్‌మార్టమ్ నిర్వహించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రమాదంలో ఆమె తలకు కుడిభాగంలో, మెడవద్ద తీవ్రగాయాల య్యాయి. ఎడమ కాలు ఫ్రాక్చర్ అయ్యింది. ఛాతీ ఎముకలు విరిగాయి. వెన్నుకు తీవ్రగాయాలయ్యాయి. ఆరు దంతాలు పూర్తిగా విరిగిపోయాయి. తీవ్రంగా రక్తస్రావం జరిగింది. అయితే, తలకు తీవ్రగాయం కావడంతో అపస్మారక స్థితికి చేరుకుని అక్కడే మృత్యువాత పడినట్లు వైద్యులు అంచనాకు వచ్చారు. పోస్ట్‌మార్టమ్ పూర్తి నివేదిక రావాల్సి ఉంది. ఇక.. ప్రమాద సమయంలో కారు నడుపుతున్న ఆకాశ్ కనుబొమ పైభాగం, ముఖం వద్ద చిన్న చిన్న ఫ్రాక్చర్లు అయినట్లు, ఎడమ కాలు తొడ వద్ద ఎముక విరిగినట్లు వైద్యులు గుర్తించారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఐసీయూలో చికిత్స చేస్తున్నామని చెప్పారు.

**కన్నీటి నివాళులు..**

లాస్య తండ్రి మాజీ ఎమ్మెల్యే జి.సాయన్న గత ఏడాది ఫిబ్రవరి 19న అనారోగ్యంతో మరణించారు. నాలుగు రోజుల క్రితమే ఆయన ప్రథమ వర్ధంతి జరిగింది. అంతలోనే ఆయన కుమార్తె మృతి చెందడంతో.. వారి కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. లాస్య మరణవార్త తెలియగానే ఆమె తల్లి గీత స్పృహ తప్పిపడిపోయారు. లాస్యను తలచుకుంటూ భోరున విలపిస్తున్న ఆమె తోబుట్టువులు నమ్రత, నివేదితను, కుటుంబసభ్యులను ఆపడం ఎవరితరం కాలేదు. ఏడాది వ్యవధిలో తండ్రి, తనయ మరణించడంతో కంటోన్మెంట్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం అనంతరం ఉదయం 11.45 గంటలకు లాస్య భౌతికకాయాన్ని సికింద్రాబాద్ కారానా గృహలక్ష్మి కాలనీలోని నివాసానికి తీసుకువచ్చారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాసయాదవ్ దగ్గరుండి ఏర్పాట్లు చేయించారు. అనంతరం మృతదేహాన్ని ప్రజల సందర్శనార్థం ఉంచారు. లాస్య మృతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మేడారంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బేగంపేట విమానాశ్రయానికి వచ్చిన రేవంత్.. నేరుగా లాస్య నివాసానికి చేరుకొని ఆమె పార్థివ దేహానికి నివాళు లర్పించారు. అంతకుముందు మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో కేసీఆర్ ఆమె భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. లాస్య కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్సీ కవిత మృతదేహం రాక ముందే కారా?నాలోని ఇంటికి చేరుకున్నారు. లాస్య తల్లి గీత, సోదరి నమ్రత, నివేదితను ఓదార్చారు. స్పీకర్ గడ్డం ప్రసాద్, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, ఎంపీలు కే కేశవరావు, సంతోషకుమార్ తదితరులు కన్నీటి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, స్థానికులు లాస్య కడసారి చూపు కోసం తరలివచ్చారు. రేవంత్ ఆదేశాలతో లాస్యనందితకు వెస్ట్‌మారేడ్‌పల్లిలోని హిందూ శ్మశానవాటికలో రాత్రి 7.10 గంటలకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. హరీశ్, తలసాని, వేముల, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, పాడి కౌశిక్‌రెడ్డి పాడె మోశారు. సాయన్న మరదలు కుమారుడు పీయూష్ రాఘవ లాస్య చితికి నిప్పంటించారు. కాగా.. లాస్యనందిత మృతి పట్ల తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, మంత్రి కొండా సురేఖ, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్, టీడీపీ అధినేత చంద్రబాబు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంతాపం తెలిపారు. లాస్య మృతి పట్ల తీవ్రదిగ్భ్రాంతి వ్యక్తంచేసిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్.. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.

**ఓటమితో మొదలై..**

దివంగత ఎమ్మెల్యే సాయన్నకు లాస్యనందితతో పాటు మరో ఇద్దరు కుమార్తెలు నమ్రత, నివేదిత ఉన్నారు. కుటుంబ సభ్యులందరి ఆమోదంతో ఆయన లాస్య నందితను తన రాజకీయ వారసురాలిగా గతంలోనే ప్రకటించారు. 2015లో కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలిగా పోటీ చేసి ఓటమిపాలైన లాస్య.. 2016లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కవాడిగూడ కార్పొరేటర్‌గా బరిలో నిలిచి విజయం సాధించారు. 2020 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో కవాడిగూడ నుంచి మరోసారి పోటీ చేసిన లాస్య పరాజయం పాలయ్యారు. నిరుడు జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్ నుంచి పోటీచేసే అవకాశం ఆమెకు కల్పించింది. సాయన్నకు ఉన్న మంచి పేరు, ఆయన అనుచరుల కృషితో లాస్య 17 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. తన తండ్రి స్ఫూర్తితో ఆమె సామాజిక సేవా కార్యక్రమాలూ నిర్వహించేవారని.. పుట్టినరోజు, ఇతర సందర్భాల్లో ఆహారం, చలికాలంలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసేవారని పార్టీ నాయకులు గుర్తు చేసుకుంటున్నారు. కానీ, ఎమ్మెల్యేగా ఎన్నికై మూణ్నెల్లు కాకముందే ఆమె మరణించడం విషాదం.

**ఎప్పుడూ వెంట ఉండే గన్‌మెన్ లేకుండా ఎలా వెళ్లారు?**

ఇరవై నాలుగు గంటలూ ఎమ్మెల్యేకు నీడలా ఉంటూ కాపాడే గన్‌మెన్ వెంట లేకుండానే ఆమె ప్రయాణం చేయడంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఔటర్ రింగ్ రోడ్డుపై ఎమ్మెల్యే కారు ప్రయాణించిన మార్గంలోని టోల్‌గేట్లు, సీసీ టీవీలను పరిశీలిస్తున్నారు.

**నాడు సాయన్నకు సాధారణ అంత్యక్రియలు**

గత ఏడాది ఫిబ్రవరిలో మరణించిన సాయన్న అంత్యక్రియల నిర్వహణ అప్పట్లో వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఎమ్మెల్యేకు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాల్సి ఉన్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటూ శ్మశానవాటికలో ఆయన అనుచరులు నాడు ఆందోళన వ్యక్తం చేశారు. చివరికి పార్టీకి చెందిన నాయకులు సర్దిచెప్పడంతో కుటుంబసభ్యుల అంగీకారం మేరకు సాధారణంగానే అంత్యక్రియలు నిర్వహించారు.

**ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక 3 ప్రమాదాలు**

లాస్య నందిత ఎమ్మెల్యేగా ఎన్నికైన మూడు నెలల్లో మూడు ప్రమాదాలు జరిగాయి. రెండు ఘటనల్లో ప్రాణాలతో బయటపడిన ఆమె.. మూడో ప్రమాదంలో కన్నుమూశారు! వీటిలో మొదటి ప్రమాదం గత ఏడాది డిసెంబరు 24న జరిగింది. ఆరోజు ఆమె బోయిన్‌పల్లి బాపూజీనగర్ సమీపంలోని ఓప్రైవేటు ఆస్పత్రి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అక్కడ ఆమె లిఫ్టులో ఇరుక్కోవడంతో.. దాన్ని పగలగొట్టి ఆమెను బయటకు తీసుకొచ్చారు. తర్వాత, ఈనెల 13న నల్గొండలో కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభకు హాజరైన లాస్య నందిత.. తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో ఆమె స్వల్పగాయాలతో బయట పడ్డారు. కానీ ఆమె కారు ఢీకొని.. బందోబస్తు విధుల్లో ఉన్న హోంగార్డు మృతి చెందాడు. సరిగ్గా వారంలోనే ఆమె ఘోర రోడ్డు ప్రమాదానికి గురై కన్నుమూయడం విషాదం. కాగా.. లాస్య కుటుంబానికి ఒక పాత కారు, ఫార్చ్యూనర్ ఉన్నాయి. ఇటీవలే తెలిసిన బంధువుల పేరుతో ఎక్స్‌ఎల్6 కారును కొనుగోలు చేసినట్లు తెలిసింది. ప్రమాదానికి గురైంది ఆ కారే.

# సిద్దిపేట, జనగామ కలెక్టర్ల బదిలీ

**పలువురు ఐఎఎస్‌లకు స్థానచలనం**

హైదరాబాద్,ఫిబ్రవరి23(వెలుతురు):
తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి.
తాజాగా ఐదుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బదిలీ అయ్యారు. ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. సిద్దిపేట కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి నియామకం అయ్యారు. జనగామ కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్ నియామకం అయ్యారు. జనగామ కలెక్టర్ శివలింగయ్యను జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజ రామయ్యర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను నీటిపారుదల శాఖ స్పెషల్ సెక్రటరీగా బదిలీ చేశారు.

సిద్ధిపేట నూతన కలెక్టర్‌గా కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని నియమించించారు. వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను జనగాం జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. అలాగే జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్యను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు.

ప్రస్తుత పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న శైలజా రామయ్యర్‌కు రెవెన్యూ ముఖ్య కార్యదర్శి బాధ్యతలను అదనంగా అప్పగించింది. ఇంతకాలం ఆ బాధ్యతలు అదనపు హోదాలో చూస్తున్న సునీల్ శర్మను అక్కడి నుంచి రిలీవ్ చేసింది రాష్ట్ర సర్కార్.

## ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. న్యాయమూర్తి ముందు కవిత పీఏ అశోక్ కౌశిక్ సంచలన విషయాలు బయటపెట్టినట్లు సమాచారం. లిక్కర్ కేసులో పలువురికి ముడుపులు అందజేసినట్లు జడ్జి ముందు కౌశిక్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలిసింది. కవితతో పాటు కౌశిక్‌ని కూడా నిందితుడిగా సీబీఐ పరిగణిస్తోంది. సీబీఐ గతంలో ఇదే కేసుకు సంబంధించి హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వచ్చి స్టేట్‌మెంట్ తీసుకున్న విషయం తెలిసిందే. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా పలుమార్లు కవితను ప్రశ్నించింది. చివరగా గత ఏడా ది జనవరి 16న విచారణకు రావాల్సిందిగా కవితకు ఈడీ నోటీసులు జారీచేసింది. అయితే ఈడీ విచారణకు సంబంధించి సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున విచారణకు హాజరుకాలేనంటూ ఆమె లేఖ రాశారు. ఆ తర్వాత ఈడీ నుంచి కవితకు ఏ విధమైన సమాధానం రాలేదు. సుప్రీంలో పిటిషన్‌పై ఈ నెల 28న విచారణ జరగనుంది.

## కమ్యూనిటీ కిచెన్‌ల ఏర్పాటుపై ఆదేశాలివ్వలేం..

(మొదటి పేజీ తరువాయి)

పిల్లల్లోపోషకాహార లోపాన్ని, ఆకలి చావులను నివారించేందుకు అవసరమైన చర్యలు జరపాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఆకలి, పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి కమ్యూనిటీ కిచెన్‌ల స్కీమ్ రూపొందించడానికి రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ సామాజిక కార్యకర్తలు అనున్ ధావన్, ఇషాన్ సింగ్, కునాజన్ సింగ్ ప్రజా పయోజన వ్యాజ్యం(పిల్) దాఖలు చేశారు. ఆకలి, పోషకాహారలోపం కారణంగా రోజూ వందల సంఖ్యలో ఐదేళ్లలోపు పిల్లలు మరణిస్తున్నారని, ఈ పరిస్థితి పౌరులు జీవించే హక్కును ఉల్లంఘిస్తోందని పిటిషన్‌లో పేర్కొన్నారు.

## యువతను మద్యానికి బానిసలంటారా ?

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా ఉత్తరప్రదేశ్ యువతను మద్యం బానిసలు అంటూ నిందిస్తున్నారు. వారణాసి యువతపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా' అని ప్రధాని మోదీ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ఉత్తరప్రదేశ్‌లో కొనసాగుతున్న సమయంలో వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. 'ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ అభివృద్ధి చెందుతోంది.

కాంగ్రెస్ కుటుంబానికి చెందిన యువరాజు(రాహుల్ గాంధీ) యూపీ యువతను మద్యం బానిసలు అన్నారు. ఇదేం భాష. ఇండియా కూటమి యూపీ యువతను అవమానించిన తీరును ఎవరూ మర్చిపోరు. వారసత్వంగా వచ్చి ఆ వ్యక్తి(రాహుల్ గాంధీ) దేశంలోని సామాన్య ప్రజలకు ప్రమాదకారి. తెలివిలేనివారు మాత్రమే నా వారణాసి యువతను మద్యం బానిసలు అని పిలుస్తారు.

## మల్లు రవి సంచలన నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

మల్లు రవి రాజీనామా చేసినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే వారం క్రితమే రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మహబూబ్‌నగర్‌కు వంశీచంద్ పేరును ప్రకటించగా, నాగర్ కర్నూలుకు మల్లు రవి పేరు దాదాపు ఖరారు అయినట్లేనని భావిస్తున్నారు.

## కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓటమి

(మొదటి పేజీ తరువాయి)

దేశ భవిష్యత్తుకు సంబంధించినవని.. మోదీతోనే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు చచ్చేది లేదన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కాంగ్రెస్ నాయకులే వద్దంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఏలి రూ.12 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాజేసిందని ఆరోపించారు. దేశంలో సకల సమస్యలకు కాంగ్రెస్ (అనీనిణసఃబబ) కారణమన్నారు. ఆర్టికల్ 370 ని రద్దుతో కశ్మీర్‌లో జాతీయ జెండా రెపరెపలాడుతోందన్నారు. 500 ఏళ్ల క్రితం నాటి అయోధ్య సమస్యను కేంద్ర ప్రభుత్వం శాంతి యుతంగా పరిష్కరించి, రామ మందిరాన్ని నిర్మించిందని తెలిపారు. 370 పార్లమెంటు స్థానాలు బీజేపీకి రాబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. అందులో పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం కూడా ఉండాలన్నారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిందని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనం ఏమీ ఉండదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలందరూ నరేంద్ర మోదీ మళ్లీ ప్రధాన మంత్రి కావాలని కోరుకుంటున్నారని కిషన్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ జన్మలో ప్రధాన మంత్రి కాలేదని విమర్శించారు. ప్రజలను మరోసారి మోసం
చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ని గెలిపిస్తేనే హామీలు అమలు చేస్తామనే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్‌లో నిర్వహించిన బీజేపీ విజయ్ సంకల్ప్ యాత్రలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు నిధులనెలా సమకూర్చుకుంటారో బయట పెట్టాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ఎన్నిక అవుతారని కిషన్ రెడ్డి అన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ 400లకు పైగా సీట్లను గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు సైతం మోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు.

## మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్

(మొదటి పేజీ తరువాయి)

దర్శించుకుంటున్నారని తెలిపారు. 'నేను గవర్నర్‌గా మూడోసారి మేడారం జాతరకు రావడం నా అదృష్టం' అని గవర్నర్ తమిళిసై హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర అని కేంద్రమంత్రి అర్జున్ ముండా అన్నారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారన్నారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు. కాగా..



సమ్మక్క-సారలమ్మల నామస్మరణతో మేడారం మహా జాతర ప్రాంగణం మార్మోగుతోంది. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారాలను భక్తులు సమర్పిస్తున్నారు. ఇప్పటికే గద్దెలపైకి సమక్క సారలమ్మలు చేరుకోవడంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈనెల 21 నుంచి జాతర ప్రారంభమవగా.. నాలుగు రోజుల పాటు వనదేవతల జాతర జరుగనుంది. తిరిగి అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగియనుంది.



## రాజేంద్రనగర్‌లో ఘనంగా సమ్మక సారక్క మినీ మేడారం జాతర

**రాజేంద్రనగర్ (వెలుతురు):**
సమ్మక్క ఆగమనం పులకించిన భక్తజనం.. వన దేవతలకు ఎత్తు బంగారం తల్లీ బిడ్డలకు ఓడిబియ్యం మదినిండా భక్తి పారవశ్యం రాజేంద్రనగర్ మానసహిల్స్ లో మినీ మేడారం జాతర శుక్రవారం సమ్మక్క దేవత ప్రవేశం అంగరంగ వైభవంగా సాగింది.
సమ్మక్క-సారలమ్మల నామస్మరణలతో నగర శివారు రాజేంద్రనగర్ సర్కిల్ మానస హిల్స్ ప్రాంగణం మార్మోగింది.సమ్మక్క-సారలమ్మల పూజారి శ్రీరాములు ముదిరాజ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మినీ జాతర ఘనంగా నిర్వహించారు .సమ్మక్క ఆగమనంతో భక్తులు పోటెత్తారు.సమక్క-సారలమ్మను దర్శించుకొని మొక్కులు చెల్లించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.
భక్తులుబంగారం, కొబ్బరికాయలు, మొక్కులు, ఓడిబియ్యం సమర్పించారు.సమ్మక్క-సారలమ్మలు ఇద్దరు గద్దెకు చేరడంతో శుక్రవారం భారీ సంఖ్యలో భక్తులు మొక్కులు చెలించుకున్నారు భక్తులకు అన్నదానం నిర్వహించారు


## నీళ్ల కొరత లేకుండా చూడాలి

### హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 23:**
శుక్రవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లోని పైప్ లైన్ బస్తీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా బస్సులు వారికి మంచినీటి సమస్యను మరియు వాటి పైపులు ప్రాతనమైనవి అని వాటిని కొత్త పైపులు వేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ పనిలో సాంక్షన్ అయి ఉన్నాయి కాబట్టి ఎమ్మెల్యే దానం నాగేందర్ గారితో మాట్లాడి వారం రోజుల్లో



ప్రారంభిస్తామని వారికి తెలిపారు. అదేవిధంగా బిజిఎం సన్యాసిరావు మరియు మహేందర్ రెడ్డిని ఫోన్ చేసి నీళ్ల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, పూజ జేస్వాల్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



**అమీన్‌పూర్ వెలుతురు ఫిబ్రవరి 23:**
అమీన్ పూర్ మున్సిపాలిటీ న్యూ ఇక్రిసాట్ కాలనీ లోని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేష్ కుమార్ వారి బృందంతో కలిసి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు.



## ఎంపీ స్థానాలలో గెలుపే లక్ష్యంగా ...

**ఇబ్రహీంపట్నం ,వెలుతురు:**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో ఉన్న 17 ఎంపీ స్థానాలు గెలుపే లక్ష్యంగా రాష్ట్ర నలుమూలల విజయ్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరుగుతుందని కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి అన్నారు. అందులో భాగంగానే శుక్రవారం నాడు యాచారం, ఇబ్రహీంపట్నం తుర్కయంజాల్‌లలో విజయ సంకల్పయాత్ర సభ నిర్వహించడం జరిగింది. మధ్యప్రదేశ్ ఇంచార్జ్ మురళీధర్ రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, బీజేపీ ఎమ్మెల్యేలు వెంకట రమణ రెడ్డి, రాకేష్ రెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లి ప్రతాప్ , రాష్ట్ర మాజీ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొప్పు భాష , లచ్చిరెడ్డి , శ్యామల , శోభ రెడ్డి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుతురు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**నారాయణపూర్, వెలుతురు న్యూస్:**
వెలుతురు దినపత్రిక 2024 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై జగన్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెలుతురు దినపత్రిక స్టేట్ స్టాఫ్ రిపోర్టర్ శ్రీరాముల నరసింహ, నారాయణపురం మండల రిపోర్టర్ శికిలమెట్ల ప్రభాకర్ పాల్గొన్నారు.







## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పటాన్‌చెరు కాంగ్రెస్ ఇంఛార్జి: కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు వెలుతురు ఫిబ్రవరి 23:** పటాన్ చెరు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మతిన్ బెగ్ మరియు పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్ కె అతిక్ గార్లు ఈరోజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారి సమక్షంలో పార్టీ లో చేరారు.


## పటేల్‌గూడలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవం

### దర్శించుకున్న పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్


**అమీన్‌పూర్ వెలుతురు ఫిబ్రవరి 23:**
అమీన్‌పూర్ మండలం పటేల్ గూడ గ్రామం బీ.హెచ్.ఇ.ఎల్ మెట్రో ఎన్ క్లేవ్ లో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దేవాలయ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీనన్న గారిని ఘనంగా సన్మానించారు.







**హత్నూర మండలం వెలుతురు ఫిబ్రవరి 23:** హత్నూర మండలం శేర్ ఖాన్ పల్లి గ్రామంలోని శ్రీ పలుగు మీద నల్ల పోచమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకొని ఆలయం వద్ద రొయ్యపల్లి గ్రామ అధ్యక్షుడు ప్రశాంత్ గౌడ్ గారి కూతురి జన్మదిన వేడుకలో పాల్గొన్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్





## నల్తూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర

### దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి : కాట శ్రీనివాస్ గౌడ్

**జిన్నారం వెలుతురు ఫిబ్రవరి 23:** జిన్నారం మండలం నల్తూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీనన్న గారిని ఘనంగా సన్మానించారు.

## అధికార ప్రతినిధిగా కొండ్రు పురుషోత్తం

**తుర్కయంజాల్, వెలుతురు:**



రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధిగా కొండ్రు పురుషోత్తంను రాష్ట్ర ఎస్సీ అధ్యక్షులు కొండేటి శ్రీధర్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కొండ్రు పురుషోత్తం మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యత ఇచ్చినందుకు సంతోషాన్ని వ్యక్త పరుస్తూ రానున్న రోజుల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా కష్టపడి పనిచేస్తానని రాష్ట్రంలోని ఎస్సీ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం చేస్తున్నటువంటి మోసాలు అన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని ఒత్తిడి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. నాకు అవకాశం కల్పించిన బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ కి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ సభ్యులు ప్రతాప్, బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పారిశుధ్యంపై ప్రతి ఒక్కరు బాధ్యతగా కలిగి ఉండాలి

### - తుర్కయంజల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి

**తుర్కయంజాల్, వెలుతురు:**
తుర్కయంజల్ మున్సిపాలిటీ నీ పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు పాటు పడాలని కమిషనర్ సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలలో పర్యటించి ప్లాస్టిక్, పారిశుద్ధంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్లాస్టిక్, పర్యావరణం,



పారిశుద్ధంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ కార్మికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, వినయ్, హరీష్, జవాన్లు, కుమార్, శివ పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మలకు

### మొక్కులు చెల్లించిన బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు

**గన్నేరువరం, వెలుతురు, ఫిబ్రవరి 23:** గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి, మండలాల బ్లాక్ కాంగ్రెస్ క్లస్టర్ ఉపాధ్యక్షుడు మైసంపెల్లి తిరుపతి శుక్రవారం గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో జరిగిన సమ్మక్క సారలమ్మ ల జాతరకు హాజరై అమ్మవార్లకు



మొక్కులు చెల్లించుకున్నారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు నేరెళ్ల నరేష్, దుడ్డు పర్శరాములు, దుడ్డు నాగరాజు, పాల్గొన్నారు.

## గల్ఫ్‌లో సమ్మక్క సారలమ్మ సంబరాలు


**గన్నేరువరం, వెలుతురు, ఫిబ్రవరి 23:**
గన్నేరువరం మండల కేంద్రంనికి చెందిన జె డబ్ల్యూ ఏసి గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం రోజునా సౌది లో అందరూ కలిసి సమ్మక్క బంగారం పంచి రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అ తల్లులను మొక్కకున్నారు అనంతరం వేడుకలు జరుపు



కున్నారు.

ఈ కార్యక్రమంలో జీల ఎల్లయ్య యాదవ్ కూన అంజయ్య బుర్ర కోటేష్ గౌడ్ కూన రమేష్ జీల ప్రశాంత్ యాదవ్ శంకరన్న రాజు మునీందర్ యాదవ్ రంగన్న వేణి సతీష్ కూన రాజు గొల్లపెల్లి హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..





## వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

### ఐడీఎస్ఎంటీ సమస్య పరిష్కరానికి కృషి
### పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి
### జహీరాబాద్ ప్రాంతీయ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ
### డయాలసిస్ విభాగంలో తక్షణమే 5 ఐ సి యు బెడ్ మంజూరు
### రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**జహీరాబాద్, 23 ఫిబ్రవరి, వెలుతురు :**
జహీరాబాద్ మున్సిపల్ పరిధిలో వేసవిలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంబంధిత జిల్లా , మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జహీరాబాద్ నియోజకవర్గంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సమావేశ మందిరంలో అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిని సందర్శించి పలు వార్డులను పరిశీలించారు. ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డు లో టైఫాయిడ్ జ్వరం తో చికిత్స తీసుకుంటున్న కోహిర్ మండలం రాజనిల్లి గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ బైపీసీ విద్యార్థిని మిస్సి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మిస్సీ టైఫాయిడ్ జ్వరం తో చికిత్స తీసుకుంటూ...ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం బోటనీ, జువాలజీ పరీక్షల కోసం సిద్ధం అవుతున్నందుకు అభినందించారు. ఆస్పత్రిలోని ప్రధాన విభాగాలను మంత్రి స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కు పలు సూచనలు చేశారు.
ఏరియా ఆసుపత్రిలో ఉన్న డయాలసిస్ విభాగాన్ని సందర్శించి రోగులతో మాట్లాడారు. నిమ్స్ ఆసుపత్రి నెఫ్రాలజీ నిపుణులైన డాక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. డయాలసిస్ విభాగంలో రోగులకు మరిన్ని వైద్య ఆరోగ్య సేవలు అందించడానికి 5 ఐ సి యు బెడ్ లను తక్షణం మంజూరు చేశారు. సమీక్ష సందర్భంగా అదేవిదంగా ఐ డి ఎస్ టీ కాలోనికి సంభందించి 12 వందల పైచిలుకు ప్లాట్లకు సంబంధించి కోర్టు డైరెక్షన్ ప్రకారం త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. పట్టణ పారిశుద్ధ్యం మెరుగుపర్చి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా కనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు దృష్టి పెట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. పట్టణంలో మురుగు నీటి వ్యవస్థ, పారిశుధ్యం, రోడ్డు మరమ్మతులు, చెత్త డంపింగ్ యార్డు సమస్యల పరిష్కారానికి సుదీర్ఘంగా చర్చించారు. పట్టణంలో వివిధ జంక్షన్ల సుందరీకరణపై చర్చించారు. సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవన దుకాణాల తాళాలను కాంట్రాక్టర్ నుంచి కలెక్టర్ చేతుల మీదుగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు.
జహీరాబాద్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంత్రి దామోదర రాజనర్సింహ ఝరాసంఘం మండలం బర్దిపూర్ లో రూ. 2.5 కోట్ల జాతీయ ఆరోగ్య మిషన్ నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు.
నియోజకవర్గ బర్దిపూర్ లో ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాజీ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ , మాజీ మంత్రి డాక్టర్ ఏ. చంద్రశేఖర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్ డి ఓ రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.






## అంక్షాపూర్ గ్రామంలో కె.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ మ్యాచ్ ప్రారంభించిన కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కల్వకుంట్ల వంశీధర్ రావు

**నంగునూర్ మండలం, వెలుతురు ఫిబ్రవరి 23:**
నంగునూర్ మండలం అంక్షాపూర్ గ్రామంలో కె.వి.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే ఉదేశ్యంతో నిర్వహిస్తున్న కల్వకుంట్ల వంశీధర్ రావు క్రికెట్ ట్రోఫిని టోర్నమెంట్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా క్రీడాకారులను ఉదేశించి మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములను స్పోర్టివ్గా తీసుకువాలి అలాగే సిద్దిపేట నియోజక వర్గంలో కె.వి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మహారాష్ట్ర బి ఆర్ ఎస్ ఇన్చార్జ్ కల్వకుంట్ల వంశీధర్ రావు గారు గత కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడి క్రీడాకారుల కోసం ఎన్నో కార్యక్రమలు చేపట్టారు దాని కృషి ఫలితంగానే క్రీడారంగాలో సిద్దిపేట నియోజకవర్గం రాష్ట్రంలో చాలా ముందదుగు వేసింది అనీ గుర్తు చేస్తు టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఆర్గనైజేషర్స్ కీ పెద్ద ఎత్తున్న తరలి వచ్చిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి మొదటి మ్యాచ్ ని టాస్ వేసి ప్రారంభించడం జరిగింది.





## వేసవిలో విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడాలి

### సరఫరాలో అంతరాయం ఏర్పడిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలి
### విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
### విద్యుత్ శాఖ డీఈఈ లక్ష్మీనారాయణ

**జహీరాబాద్, 23 ఫిబ్రవరి వెలుతురు:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ పరిధిలో రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలుగకుండా అధికారులు, సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ డిఈ లక్ష్మీనారాయణ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని పివిఆర్ గార్డెన్లో శుక్రవారం నిర్వహించిన డివిజన్ స్థాయి ఉద్యో గుల సమావేశంలో అయన మాట్లాడుతూ... రాబోయే వేసవికాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా అధికారులు, సిబ్బం ది నిరంతర పర్యవేక్షణ ఉండాలి అన్నారు. సరఫరాలో అంతరాయం ఏర్పడిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలి అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపోందించుకోవాలి అన్నారు. లోటపాట్లు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మండల అధికారి ఏఈల పై ఉందన్నారు. ప్రజల నుండి విద్యుత్ సమస్యపై ఏవైనా పిర్యాదులు అందితే వెంటనే స్పందించాలని, విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ మధుసూదన్, రజనీకాంత్, ఆయా మండలాల ఏ. ఈలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల మంత్రి దామోదర్ రాజనర్సింహ సంతాపం

**జహీరాబాద్, 23 ఫిబ్రవరి వెలుతురు :**
కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం ఉదయం పటాన్చెరు సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల మంత్రి దామోదర్ రాజనర్సింహ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం జహీరాబాద్ పర్యటనకు వచ్చిన మంత్రి దామోదర్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపం తెలిపారు. ఎంతో మంచి భవిష్యత్తు ఉన్న యువ ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. లాస్య నందిత మృతి నుండి ఆమె కుటుంబ సభ్యులు తేరుకునేలా భగవంతుడు ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించాలని కోరారు.



## పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ

# వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దుర్గ

**మేడిపల్లి వెలుతురు:**
కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఒక ప్రతి కార్యకర్త కృషి చేయాలని టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. శుక్రవారం నాడు పీర్జాదిగూడ కార్పొరేషన్ కు చెందిన ఎన్ కే దుర్గా ను పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యనిర్వాహక అధ్యక్షురాలిగా నియమిస్తూ కార్పొరేషన్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అధ్వర్యంలో నియామకపు పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నాగ కనక దుర్గ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ లా కాంగ్రెస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దడంలో అందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ జిల్లా చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బద్రు శ్రీలత నాయక్, అలుగువెళ్ల సుదర్శన్ రెడ్డి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పద్యకవి బొద్దుల పుండరీకం మృతి

## సాహిత్య రంగంలో తీరని లోటు

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఫిబ్రవరి23:**



పద్య సాహిత్యంలో ఎనలేని కృషి చేసిన సిద్దిపేటకు చెందిన కవి బొద్దుల పుండరీకం మరణించడం సాహిత్య లోకానికి తీరని లోటని జాతీయ సాహిత్య పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐత చంద్రయ్య అన్నారు. సిద్దిపేటలో జరిగే అనేక సాహిత్య కార్యక్రమాలలో పాల్గొనడమే కాకుండా కవి సమ్మేళనాలలో కవిత గానం చేసి ఎందరికో ఆదర్శంగా నిలిచిన పద్య కవి బొద్దుల పుండరీకం చిరస్మరణీయులని అన్నారు. శేషశైలవాస శతకం పుండరీక శతకం గౌరినాథ శతకం భావవల్లరి ముక్తిక మౌక్తికాలు పరిమళాలు వంటి పలు పుస్తకాలు ప్రచురించారు. తడకమడ్ల సాహితీ పురస్కారంతో పాటుగా పలు సత్కారాలు పుండరీకం పొందారు. ఉపాధ్యాయులుగా పని చేసిన ప్రతి పాఠశాలలో తెలుగు భాషా వికాసానికి ఎంతగానో కృషి చేశారు. కవి బొద్దుల పుండరీకం మరణం పట్ల జాతీయ సాహిత్య పరిషత్ కవులు ఎన్నవెల్లి రాజమౌళి ఉండ్రాళ్ల రాజేశం వరుకోలు లక్ష్మయ్య బి.సుధాకర్ కోణం పర్శరాములు బస్వ రాజ్ కుమార్ మిట్టపల్లి పరశురాములు సింగీతం నరసింహారావు గుల్లపల్లి తిరుమల క్రాంతి కృష్ణ తదితరులు సంతాపం తెలియజేశారు.

## సమ్మక్క, సారలమ్మ ఆశీస్సులతో

# మండలం సుభిక్షంగా ఉండాలి

## మండల బీఆర్ఎస్ నాయకులు

**నంగునూర్ మండలం, వెలుతురు ఫిబ్రవరి 23:**
నంగునూర్ మండలంలోని అక్కేనపల్లి (అరెపల్లి)గ్రామంలో సమ్మక్క సారలమ్మలను నంగునూర్ మండలం బిఆర్ఎస్ నాయకులు దర్శించుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా అమ్మవారి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని మొక్కుకున్నారు. సర్వేజన సుఖినొభవంతు అందరు బాగుండాలని ప్రజల





ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే దిశగా ముందుకు సాగుతుందన్నారు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అంగరంగ వైభవంగా జరిగే ఈ సమ్మక్క సారలమ్మ జాతర మహొత్సవానికి విచ్చేసిన భక్త మహాజనులకు శుభాకాంక్షలు పాడి పంట సాగు అమ్మ వార్ల ఆశీర్వాదంతో గణనీయంగా పెరగాలని అమ్మవారిని మొక్కుకోవడం జరిగింది

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి నంగునూరు పిఎసిఎస్ చైర్మన్ కోలా రమేష్ గౌడ్ మాజీ రైతుబంధు అధ్యక్షులు కృష్ణారెడ్డి స్థానిక ఎంపీటీసీ బెదురు తిరుపతి తదితులున్నారు

# స్కూల్ బస్సును ఢీకొన్న లారీ

## పలువురు విద్యార్థులకు గాయాలు

**ఖమ్మం,ఫిబ్రవరి23 (వెలుతురు):** ఖమ్మం బైపాస్ రోడ్డు టేకులపల్లి బ్రిడ్జి దగ్గర రోడ్డు ప్రమాదం జరిగింది. స్కూల్ బస్ ను లారీ వెనుక నుంచి ఢీకొంది. దీంతో బస్సు వెనుక భాగం పూర్తిగా దెబ్బతింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ప్రమాద సమయంలో బస్సులో 30 విద్యార్థులు ఉన్నారు. వారిలో పలువురికి గాయాలయ్యాయి. 4వ తరగతి విద్యార్థి అయ్యాన్ (9) తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని.. లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి గురైన బస్సు కాకతీయ టెక్నో స్కూల్ కు సంబంధించిందిగా పోలీసులు గుర్తించారు.





# పార్లమెంటు ఎన్నికల కోసం స్ట్రాంగ్ రూం పరిశీలన

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**జహీరాబాద్, 23 ఫిబ్రవరి, వెలుతురు :**
రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ బాగారెడ్డి గ్రౌండ్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్, డి ఆర్ సి కేంద్రం ఏర్పాట్ల శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిసిలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచనలతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం జహీరాబాద్ బాగారెడ్డి గ్రౌండ్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో, స్ట్రాంగ్ రూం ను పరిశీలించడం జరిగిందన్నారు. సెంటర్, స్ట్రాంగ్ రూంలలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రోల్ ఇన్చార్జులు ,సెక్టార్ అధికారులు, బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. పిఓలు, ఏ పిఓ లు, ఎన్నికల సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కి సమయానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తగిన లేబర్లు ఏర్పాటు చేయాలని, ఉదయాన్నే ఈ వి యం లు పంపిణీ చేసే విధంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని , జహీరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ ,రిసెప్షన్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డిఓ రాజు, డి ఏ ఓ మల్లేశం, నాయబ్ తహసీల్దార్ సతీష్, వంశీ, రాజిరెడ్డి, ఎన్నికల సిబ్బంధి తదితరులు పాల్గొన్నారు.

# దళితవాడని పట్టించుకోండి ప్లీజ్....

**వెలుతురు న్యూస్, నారాయణపూర్:**
సంస్థాన్ నారాయణపురం గ్రామంలో ఎంపీటీసీ 2 పరిధిలోని 14 వ వార్డులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం దగ్గర రోడ్డు ప్రమాదంగా మారింది. నీటి పైపులైన్ లు ఇష్టంవచ్చినట్టు వేసుకుంటూ పోయి గుంతలను పుడ్చకుండ మరిచారు. మోరిలో నుంచి అడ్డంగా మిషన్ భగీరథ పైప్ లైన్ వేయడంతో మోరీలో చెత్తంతా జమ అయితుంది. ఇది రహదారి వెంటే ఉండడం నాలుగు దారులు కలిసిన ప్రధాన కుడలి కావడంతో నిత్యం వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. దురదృష్టవశాత్తు వాహనం అదుపుతప్పిందో ప్రాణాలు పోయినట్టే. ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదంటున్నారు కాలనీవాసులు.

దానికి పక్కనే నీటి పైప్ లైన్ పగిలి నీరు వృధాగా పోతుంది అక్కడే గుంతగా ఏర్పడి నీరు నిల్వ ఉండడంతో నీరు కలుషితమై మళ్ళీ పైపులకు వెళ్లి ఇంటింటికి వెళ్లడం ద్వారా కాలనీలోని ప్రజలు అనారోగ్యబారిన పడే అవకాశం కూడా ఉంది.
పక్కనే అంగన్ వాడీ కేంద్రం ఉండడంతో చిన్నపిల్లలు తెలిసి తెలియక ఆడుకుంటూ అందులో పడిన పడొచ్చు.
అదేవిధంగా వాడలో సిసి రోడ్లు కూడా వేయాల్సి ఉంది.
అధికారులు వెంటనే ఇట్టి సమస్యను పరిష్కరించాలని గుంతలను పూడ్చి,నీటి పైపు లైన్ ను మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు కాలనీవాసులు.




# బిజెపితో సీట్ల షేరింగ్‌లో సమస్య లేదు

## కలసి పోటీచేయాలన్నదే మా లక్ష్యం

## అమిత్ షాతో భేటీ అనంతరం కుమారస్వామి

**బెంగళూరు,ఫిబ్రవరి23(వెలుతురు):** కర్ణాటక నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సీట్ల షేరింగ్ విషయంలో బీజేపీతో ఎలాంటి సమస్యలు లేవని జేడీఎస్ నేత, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను తాను, తన కుమారుడు నిఖిల్ న్యూఢిల్లీలో కలిసామని, సీట్ల షేరింగ్‌పై చర్చలు జరిపామని చెప్పారు. బీజేపీతో పొత్తుపై ఎలాంటి సమస్యలు లేవు. సీట్ల షేరింగ్ విషయంలోనూ లేవు. రాష్ట్రంలోని మొత్తం 28 సీట్లను గెలుచుకోవాలన్నదే మా కూటమి లక్ష్యం అని శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ కుమారస్వామి చెప్పారు. తన సమీప బంధువు, ప్రముఖ కార్డియాక్ సర్జన్ మంజునాథ్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై అడిగినప్పుడు, మంజునాథ్‌పై అందరికీ మంచి అభిప్రాయం ఉందని, ఆయన సర్జన్‌గా రాష్ట్ర ప్రజలకు, వైద్యరంగానికి సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఆ కారణంగానే ఆయనను రాజకీయాల్లోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారని, దానిపై తామింకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేష్



ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న బెంగళూరు రూరల్ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా మంజూనాథ్‌ను నిలబెడతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాష్ట్రానికి నిధులను డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన ప్రసంగాన్ని కుమారస్వామి తప్పుపట్టారు. కర్ణాటక రాష్ట్రాన్ని అడుక్కుతినే రాష్ట్రంగా చేయాలని సిద్ధరామయ్య అనుకుంటున్నారా అని ప్రశ్నంచారు. కర్ణాటక సంపన్న రాష్ట్రమని, సొంతంగా టాక్స్ రెవెన్యూ ఉందని, దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోందని అన్నారు. రాష్ట్రానికి ఎలాంటి నిధుల కొరత లేదన్నారు. అయితే రాష్ట్రాన్ని లూటీ చేయాలని అధికార పక్షం భావిస్తున్నందు వల్లే ఖజానా ఖాళీ అవుతోందని ఆరోపించారు. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఘర్షణ వైఖరిని అవలంభిస్తోందని తప్పుపట్టారు. వైద్యులు తనను విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతోనే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

# దేశచరిత్రలో తొలిసారి 31లక్షల మందికి ఇళ్ల పట్టాలు

## ఇళ్ల స్థలాలపై పూర్తిస్థాయి హక్కులు కల్పిస్తూ డీడ్స్

## రాష్ట్రంలో పేదలకు న్యాయం జరిగేలా చర్యలు

## విద్య,వైద్యరంగంలో కీలక నిర్ణయాలు అమలు

## ప్రకాశం జిల్లాలో ఇళ్లపట్టాల పంపిణీలో సిఎం జగన్

**ఒంగోలు,ఫిబ్రవరి23(వెలుతురు):**
లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఏపీ సీఎం జగన్ మరింత దూకుడు పెంచారు. వరుస సభలు, సమావేశాలతో హోరెత్తిస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సామాన్యులకు మరింత చేరువ అవుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒంగోలులో పర్యటించి స్థానికులు ఇళ్ల స్థలాలపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాల పంపిణీ, లబ్దిదారులకు కన్వేయన్స్ డీడ్లు అందజేశారు. చరిత్రలోనే తొలిసారి పేదలకు ఇంటి స్థలాల రిజిస్టర్డ్ కన్వేయన్స్ డీడ్స్ చేస్తున్నామని.. తద్వారా ఇళ్ల స్థలాలపై లబ్దిదారులకే సర్వహక్కులు కల్పిస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు ఎన్.అగ్రహారంలో నిర్వహించిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు ఒంగోలు తాగునీటి ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి జగన్ మాట్లాడారు. 31 లక్షల పేదలకు ఇళ్ల పట్టాలను పొజిషన్ సర్టిఫికెట్ల రూపేణా, అన్ డివైడెడ్ షేర్ ప్లాట్ల రూపేణా ఇచ్చే కార్యక్రమం జరిగిందని జగన్ అన్నారు. దేశ చరిత్రలో తొలిసారి 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలను సైతం రిజిస్ట్రేషన్ చేసి అక్కచెల్లెమ్మల చేతుల్లో పెడుతున్నామని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో పేదలందరికీ ఇళ్ల స్థలాలిచ్చే విషయంగానీ, శాశ్వతంగా మేలు చేసి అడుగులు వేసే విషయంలోగానీ, ఇళ్ల నిర్మాణం విషయంలో గానీ గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి తేడా ఎంత ఉందో గమనించాలన్నారు. మనం చేసే ప్రతి పనీ 58 నెలల కాలంలో వేసిన ప్రతి అడుగూ పేదల జీవితాలు మారాలి, వారి బతుకులు మారాలి, పేద పిల్లలు ఎదగాలి, భవిష్యత్ లో పేదరికం నుంచి బయటకొచ్చే పరిస్థితి రావాలని ప్రతి అడుగూ పడిందని అన్నారు. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయం ఉండటానికి వీల్లేదని, పేదలకిచ్చే ఇళ్ల పట్టాలను కూడా రాష్ట్రంలో ఐఏఎస్ అధికారులకు గానీ,



ఎమ్మెల్యేలకు ఇచ్చే పట్టాలుగానీ, ఏ నిబంధనలైతే వాళ్లకు పెడతామో అటువంటి నిబంధనలతో ఇళ్ల పట్టాలను అందించాం సీఎం జగన్ వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 17,005 జగనన్న కాలనీ లే అవుట్లు. 60వేల కోట్లతో 22 లక్షల ఇళ్ల నిర్మాణాలు. రాష్ట్రవ్యాప్తంగా 71,811 ఎకరాల్లో ఇళ్ల పట్టాల పంపిణీ జరుగుతోంది. మౌలిక సదుపాయాల కోసం ప్రతీ ఇంటికి లక్ష ఖర్చు చేశాం. అక్కచెల్లెమ్మలను లక్షాధికారులు కాదు.. మిలియనీర్లను చేస్తున్నాం. ప్రాంతాన్ని బట్టి ఇంటి స్థలం విలువ 2.5లక్షల నుంచి 15లక్షల వరకు ఉంటుంది. ఒంగోలులో పేదల ఇళ్ల కోసం 210 కోట్లతో భూమి కొనుగోలు చేశాం. మరో 21 కోట్లతో లేఅవుట్ల అభివృద్ధి చేశాం. ఒంగోలులో తాగునీటి కోసం రూ.334 కోట్లతో పనులకు శంకుస్థాపన చేశాం. జగనన్న టౌన్‌షిప్‌లో మౌలిక వసతుల కోసం రూ.247 కోట్లు ఖర్చు చేశాం' అని తెలిపారు. 58 నెలల మన ప్రయాణంలో ప్రతి అడుగూ కూడా ఒక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చే విధంగా అడుగులు పడ్డాయని మీ బిడ్డగా సంతోషపడుతున్నా. గ్రామానికి, గ్రామ ప్రజలకు, పట్టణ ప్రజలకు అందించే పౌర సేవల విషయంలో, ఇంటింటికీ తలుపు తట్టి అందించే సేవల విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి మనందరి ప్రభుత్వం అడుగులు ముందుకు వేసింది. ఈ విప్లవాలకు మూలం.. పేదలకో న్యాయం, పెద్దవారికో న్యాయం అన్న విధానాన్ని ప్రతి అడుగులోనూ మార్చేసేయాలి అనే తపన, తాపత్రయంతో పడిన అడుగులు అని జగన్ అన్నారు. మొట్ట మొదటి సారిగా పిల్లలు చదువుకుంటున్న చదువుల్లో బైజూస్ కంటెంట్ ను అనుసంధానం చేస్తూ తీసుకొచ్చాం. గవర్నమెంట్ బడుల్లో పిల్లలకు 8 వ తరగతి రాగానే పిల్లల చేతుల్లో ట్యాబ్స్ పెట్టి ప్రయివేటు, కార్పొరేట్ బడులకన్నా ఇంకా గొప్ప స్థాయిలో ట్యాబులచ్చి నడిపిస్తున్నాం. పేద పిల్లలు వెళ్లే గవర్నమెంట్ బడులు మారాయి. 6వ తరగతి నుంచి ప్రతి క్లాసు రూములో డిజిటల్ బోధన. ఐఎఫ్ పీ ప్యానల్స్. పేద పిల్లలు కాన్వెట్ డ్రస్, షూస్, చిక్కటి చిరునవ్వులతో పిల్లలు కనిపిస్తారు. ఇంగ్లీషు మీడియం మొదలు , సీబీఎస్ఈ నుంచి ఈరోజు కార్పొరేట్ బడులు పోటీ పడటానికి కష్టపడేలా ఐబీ దాకా గవర్నమెంట్ బడులను తీసుకుని పోతున్నా అని జగన్ అన్నారు. వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నాం. ఆరోగ్యశ్రీ రిధిని రూ.25 లక్షలకు పెంచాం. ఆరోగ్యశ్రీ ప్రొసీజర్లను 3,300కు పెంచాం.. ఆస్పత్రిలో బిల్లు వెయ్యి దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపు చేశాం. రోగులు కోలుకునే వరకు ఆసరాగా ఉంటున్నాం గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా గమనించండి అని సిఎం జగన్ అన్నారు.



# ఖరీదైన జలపాతం!

జలపాతాలను అడవుల్లోనే చూస్తాం. ప్రకృతి అందించిన అద్భుతాల్లో ఇది కూడా ఒకటి. కానీ చైనాలో ఓ జలపాతం ఉంది. ఏకంగా 108 అడుగుల ఎత్తులో ఉంటుంది. దాన్ని చూడాలంటే దక్షిణ చైనాలోని గీయాంగ్ ప్రావిన్స్‌కి వెళ్లాల్సిందే. చుట్టూరా అడవులు పరుచుకున్న ఎత్తయిన పర్వతాల నడుమ ఆ నగరం ఎంతో అందంగా ఉంటుంది. అయితే ఈ జలపాతం ఉండేది నిజమైన అడవిలో కాదు.... మనుషులు తిరిగే కాంక్రీట్ జంగిల్‌లో ఉంటుంది. 121 మీటర్ల పొడవైన బిల్డింగ్‌లోని 108 అడుగుల ఎత్తులో ఉండే ఈ జలపాతం మానవ నిర్మితం. దీని పేరు



'లీబియన్ ఇంటర్నేషనల్ బిల్డింగ్'.. సిటీలోకి అడుగుపెడితే కూడా అడవిలో తిరిగినట్టు ఉండాలన్న ఆలోచనతో దీన్ని నిర్మించారు. ఈ ఆకాశహర్మ్యంలో షాపింగ్ కాంప్లెక్స్‌లు, విలాసవంతమైన హోటళ్లు, రకరకాల ఆఫీసులు ఉన్నాయి.

ఈ నిర్మాణం పూర్తయి రెండేళ్లవుతోంది. రీసైకిల్ చేసిన నీటిని నాలుగు భారీ పంపుల ద్వారా పైకి తోడేలా ఏర్పాట్లు చేశారు. అయితే ఒకసారి నీళ్లను తోడటానికి ఎనిమిది వేల రూపాయలకు పైగా ఖర్చవుతోందట. సాంకేతికతలో ప్రపంచం కన్నా ఒక అడుగు ముందే ఉండే చైనాలో ఉన్న వింతలు విశేషాల్లో ఇది కూడా ఒకటి. ఈ జలపాతం చూడటానికి బాగానే ఉన్నా, దీని నిర్వహణ తలకు మించిన భారం కావడంతో దీన్ని పెద్దగా వినియోగించడం లేదు. ఈ రెండేళ్లలో కేవలం ఆరుసార్లు మాత్రమే ఈ అద్భుతాన్ని చూసే అవకాశం సందర్శకులకు కలిగింది. అయితేనేం భారీ కృత్రిమ జలపాతంగా రికార్డుల్లోకెక్కింది.

# కూల్‌గా సిమ్లా చుట్టేద్దాం...





**వేసవి తాపం నుంచి దూరంగా వెళ్లి, ప్రకృతి అందాలను ఆస్వాదించాలనుకుంటే సిమ్లాను ఎంచుకోండి. ఈ సమయంలో సిమ్లా వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇక్కడ చూడాల్సిన ప్రదేశాలు చాలా ఉన్నాయి.**

## ఏం చూడాలి?

**మాల్‌రోడ్ :** సిమ్లాలో ఇది ప్రధాన రోడ్డు. ఇక్కడ అన్ని రకాల వ్యాపార భవనాలుంటాయి. ఇక్కడ కేఫ్‌లు, రెస్టారెంట్‌లు, థియేటర్‌లు టూరిస్టులతో బిజీగా ఉంటాయి. ఈ స్ట్రీట్‌ను తప్పనిసరిగా చూడాల్సిందే.

**వైసెరెగల్ లాడ్జ్ :** ఇది ఒకప్పుడు బ్రిటిష్ వైస్రాయ్ ఆఫ్ ఇండియాకు నివాసంగా ఉండేది. అద్భుతమైన ఆర్కిటెక్చర్ ఆకట్టుకుంటుంది. చరిత్రాత్మకమైన సిమ్లా ఒప్పందం ఇందులోనే జరిగింది. ఇందులో అలనాటి ఫొటోలు, పుస్తకాలు, ఇతర చారిత్రక అంశాలకు సంబంధించిన ఆధారాలను చూడొచ్చు.

**క్రీస్ట్ చర్చ్ :** ఇండియాలో రెండో అతి పురాతనమైన చర్చ్ ఇది. సిమ్లాకు ల్యాండ్‌మార్క్‌గా నిలిచింది. క్లాక్ టవర్, గ్లాస్ విండోస్, పురాతన గ్రంథాలలో నుంచి సేకరించిన విలువైన సమాచారం ఇక్కడ చూడొచ్చు. రాత్రివేళ ఈ చర్చ్ అందాలు కనువిందుచేస్తాయి.

**కల్కాసిమ్లా రైలులో ప్రయాణం :** పర్వతాల మధ్య నుంచి టాయ్ ట్రైన్‌లో ప్రయాణం చేయడం మధురానుభూతిని అందిస్తుంది. 96 కి.మీల ప్రయాణం ఆద్యంతం ఆకట్టుకుంటుంది.

**హిమాచల్ ఎంపోరియం :** స్థానికంగా తయారుచేసే హ్యాండీక్రాఫ్ట్స్‌ను కొనాలంటే ఈ ఎంపోరియంను సందర్శించాలి. చేతి ఉత్పత్తులు తక్కువ ధరలో లభిస్తాయి. ఈ ఎంపోరియం మాల్‌రోడ్‌లో ఉంటుంది.

**హిమాలయన్ బర్డ్ పార్క్ :** ప్రకృతి ప్రేమికులు తప్పక సందర్శించాల్సిన ప్రదేశం ఇంది. వైసెరెగల్ లాడ్జ్ ఎదురుగా 2వేల మీటర్ల ఎత్తులో ఉంటుంది.

**సీతారామ్ అండ్ సన్స్:** సిమ్లా వెళితే ఇక్కడే భోజనం చేయాలి. లక్కర్ బజార్‌లో ఉన్న ఈ హోటల్ సిమ్లాలో చాలా ఫేమస్. గత ఆరు తరాల నుంచి వాళ్లు ఈ హోటల్ వ్యాపారంలో ఉన్నారు.

## ఎప్పుడు వెళ్లాలి?

మార్చి నుంచి జూన్ మధ్య : వేసవిలో సిమ్లాలో టెంపరేచర్ 25 డిగ్రీలు ఉంటుంది. జూన్‌లో అత్యధికంగా 30 డిగ్రీల వరకు నమోదవుతుంది.

జూలై నుంచి అక్టోబర్ : వర్షాలు కురిసే ఈ సీజన్‌లో ఆగస్ట్ నెలలో ఎక్కువ చిత్తడిగా ఉంటుంది.

నవంబర్ నుంచి ఫిబ్రవరి : ఈ సమయంలో మంచు కురుస్తూ ఉంటుంది. డిసెంబర్‌లో మంచు అధికంగా కురుస్తుంది.

## ఎలా చేరుకోవాలి?

**విమానంలో :** సిమ్లాకు 22 కి.మీల దూరంలో జబర్‌హట్టి విమానాశ్రయం ఉంది. అయితే కొన్ని కారణాల వల్ల ఇక్కడికి కమర్షియల్ ప్లేన్స్ రాకపోకలు సాగించవు. మరో ఎయిర్‌పోర్టు అంటే చండీఘడ్‌లో ఉంది. సిమ్లా నుంచి దూరం 115 కి.మీ.

**రోడ్డు మార్గంలో:** ఢిల్లీ నుంచి సిమ్లాకు 340కి.మీల దూరం ఉంటుంది. చండీఘడ్ నుంచి 115 కి.మీల దూరం ఉంది. ఈ నగరాల నుంచి బస్సులో సిమ్లా చేరుకోవచ్చు. ప్రైవేటు ట్యాక్సీలు కూడా అందుబాటులో ఉంటాయు.


**రైలులో:** ఢిల్లీ నుంచి కల్కాకు రైలులో చేరుకోవచ్చు. కల్కా నుంచి సిమ్లాకు టాయ్ ట్రైన్ సౌకర్యం ఉంది. ఢిల్లీ నుంచి కల్కా రైల్వే స్టేషన్‌కు రైలు ప్రయాణం సుమారు 4 గంటలు.

## ఏం తీసుకెళ్లాలి?

వేసవిలో సిమ్లా టూర్ ప్లాన్ చేసుకున్నట్లయితే తేలికపాటి కాటన్ దుస్తులను తీసుకెళ్లాలి. సాయంత్రం వేళల్లో ఉష్ణోగ్రతలు బాగా పడిపోతాయు. కాబట్టి లైట్ జాకెట్స్ అందుబాటులో ఉంచుకోవాలి. సన్‌గ్లాసెస్ తీసుకెళ్లడం మరిచిపోవద్దు.

# 'క్లూ' ఇచ్చేస్తుంది!

మీరు ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లినప్పుడు అక్కడ ఉన్న వింతలూ, విశేషాలు ఏమిటో తెలుసుకోవాలనుకుంటారు. టూర్‌కు బయలుదేరే సమయానికి ఏది అందుబాటులో ఉందో తెలిస్తే... మీ సమయం, డబ్బు రెండూ వృథా కావు. దీని కోసం మీ ఫోన్‌లో 'క్లూక్' యాప్ ఉండాల్సిందే. ఉదాహరణకు మీరు హైదరాబాద్‌లోని రామోజీఫిలింసిటీ, సాలార్‌జంగ్ మ్యూజియంలను చూడాలనుకుంటే ఈ యాప్‌నుంచే నేరుగా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. 'పర్యాటక స్థలాలు, ప్రత్యేక షోలు, బెస్ట్ ఫుడ్స్ అండ్ మస్ట్ ఈట్స్'... ఇలా విభాగాల వారీగా ప్రాంతాలను ఈ యాప్‌లో విభజించారు. అంతేకాదు, అసలు మీరు టూర్‌కు వెళ్లే సమయానికి ఫలానా ప్రదేశంలో ప్రవేశం ఉంటుందో లేదో కూడా ఇది చెప్పేస్తుంది. విదేశాలకు వెళ్లినప్పుడు కూడా అక్కడి టికెట్లను మన కరెన్సీలోనే బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తుంది. సరసమైన ధరలకు హోటల్ గదులను కూడా పొందవచ్చు. గూగుల్, ఐఓఎస్ వినియోగ దారులకు ఈ యాప్ అందుబాటులో ఉంది.



# సోలో జర్నీ... సోహ్యాపీ



- ఒంటరి ప్రయాణాలను ఇష్టపడుతున్న మహిళలు
- ప్రయాణ నిర్ణయాలలో వారిదే అగ్రతాంబూలం
- సెక్యూరిటీ సమస్యే కాదంటూ ఉద్ఘాటన
- సోలో ట్రావెలర్ల కోసం ప్రత్యేక గ్రూప్‌లు
- ప్రత్యేక ఆఫర్లు ప్రకటిస్తున్న కంపెనీలు

**ఒంటరిగానా..!? వామ్మో ఇంకేమైనా ఉందా! అసలే రోజులు ఎలా ఉన్నాయి. ఆకతాయిల కళ్లలో పడితే.. మహిళల విషయంలో ఇలాంటి భయాలు చాలా మందికి అనుభవమే. కానీ, ఇటీవలి కాలంలో విడుదలవుతున్న పలు ట్రావెల్ సంస్థల అధ్యయనాలను పరిశీలిస్తే సోలో ఉమెన్ ట్రావెలర్ల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతోంది. మరీ ముఖ్యంగా ఢిల్లీ, ముంబై, మన హైదరాబాద్ లాంటి నగరాల్లో.**

మహిళల్లో 45 % మంది సోలోగా ప్రయాణించడానికి ఇష్టపడుతున్నారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. 'ఒంటరిగా ఈ ప్రపంచాన్ని చుట్టొచ్చేస్తాం..' అని సవాలు విసురుతున్నారు చాలా మంది. మహిళల ఈ ఆత్మవిశ్వాసమే ప్రయాణ నిర్ణయాలలో 80% వరకూ వారివే ఫైనల్ కావడానికి కారణమవుతున్నాయి. వివాహమైనా, కాకపోయినా, విడాకులు తీసుకున్నా.. ఎలాగైనా సరే ఆమె నాయకత్వంలోనే ప్రయాణ నిర్ణయాలు జరుగుతున్నాయని అధ్యయాలు చెబుతున్నాయి.

మహిళలు ఒంటరిగా లేదంటే జంటగా అయినా ప్రయాణించడంలో తమ నిర్ణయాలతో ప్రభావం చూపుతున్నారు. అంతేకాదు.. వీరిలో 70 శాతం మంది భారతదేశంలో పలు ప్రాంతాలను తిరిగి వచ్చామని చెబుతున్నారు. ఇటీవలి కాలంలోనే మహిళలు ఒంటరిగా ప్రయాణించటం వేగంగా పెరుగుతుందని మేక్ మై ట్రిప్ మొదలు కాక్స్ అండ్ కింగ్ వరకూ ప్రతి ఒక్క ట్రావెల్ సంస్థ చెబుతోంది. ప్రత్యేకంగా ప్యాకేజీలూ విడుదల చేస్తున్నాయి. ఈ దసరా సీజన్ కోసమూ మహిళలు.. మరీ ముఖ్యంగా ఒంటరిగా పలు ప్రాంతాలను సందర్శించడానికి ఇష్టపడుతున్నారని, గుజరాత్ లాంటి ప్రాంతాలకు బుకింగ్‌లు ఎక్కువగానే ఉన్నాయంటున్నారు నిర్వాహకులు.

## అన్వేషించాలి.. తెలుసుకోవాలి...

వివాహం కాని వారే కాదు... పెళ్లయి మహిళలు సైతం సోలోగా ప్రయాణించడానికి ఇష్టపడుతున్నారు. గతంలో మగవారు సోలోగా ట్రావెల్ చేయడం ఎక్కువగా ఉండేది కానీ ఇప్పుడు మాత్రం మహిళలు వీరితో పోటీపడుతున్నారు. ఎందుకింత మార్పు అని అంటే.. మహిళలు స్వతంత్ర్యంగా ఆలోచించడం పెరగడం, వారి ఆదాయం వృద్ధి చెందడం, ఖర్చు చేయడానికి వెనుకాడకపోవడం కారణాలు. నిజానికి నేటి మహిళలు కెరీర్ పట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు. ఆఫీసు.. ఇల్లు.. మాత్రమే పరిమితం కావాలని ఎవరూ కోరుకోవడం లేదు. కొత్త ప్రదేశాలను అన్వేషించాలి.

మరింతగా తెలుసుకోవాలనేది ఎక్కువ మంది కోరిక. అదే వారిని సోలో ట్రావెలింగ్ వైపు మొగ్గు చూపేలా చేస్తోంది. దీనికి తోడు సౌకర్యవంతమైన బుకింగ్ ఆప్షన్స్, అత్యుత్తమ భద్రత వంటివి వీరు ధైర్యం చేయడానికి తోడ్పడుతున్నాయి. ఇదే విషయమై ఓ ఐటీ కంపెనీ ఉద్యోగిని వాసంతి మాట్లాడుతూ 'సోలో ట్రావెలింగ్ వల్ల మాకు ఆత్మవిశ్వాసం కలుగుతుంది' అని అన్నారు. లార్వెన్ టూర్స్ అండ్ ట్రావెల్స్‌కు చెందిన అజయ్ కె రామిడి మాట్లాడుతూ 'ఏదో ఒక ప్రదేశాన్ని చూడడం కాకుండా సాహస యాత్రలను చేయాలని పర్యాటకులు కోరుకుంటున్నారు. సోలో ఉమెన్ ట్రావెల్ అనేది ఇప్పుడు ట్రెండ్‌గా కొనసాగుతోంది.

స్వతంత్రం కోసమే కాదు.. కొత్త అనుభవాల కోసం అన్వేషిస్తున్నారు నేటి మహిళలు. అదే ఈ ట్రెండ్ విస్తరిస్తుండటానికి కారణం' అన్నారు. ట్రావెల్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (టాయ్), ఏపీ తెలంగాణా చాప్టర్ చైర్మన్ అయిన అజయ్ కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేశారు. కెరీర్‌లో అవకాశాలని అందిపుచ్చుకోవాలంటే మహిళలు పలు ప్రాంతాలను అన్వేషించాల్సిందే అంటున్నారు. 'మాలాంటి మహిళలు వ్యాపార అవసరాల రీత్యా ట్రావెల్ చేయాల్సి వస్తుంది. ప్రతి సారీ తోడుండాలని కోరుకోవడం సాధ్యమయ్యే పని కాదు. బిజినెస్ ట్రావెల్ లేదంటే లీజర్ ట్రావెల్ ఏదైనా ఒంటరి ప్రయాణం మనకి స్ఫూర్తి కలిగిస్తుంది' అన్నారు నగర సోషలైట్ ఉష.

## ప్రయోజనాలెన్నో.. ఆనందమూ అంతే..!

సోలో ట్రావెలింగ్ వల్ల ప్రయోజనాలెన్నో ఉన్నాయని ట్రావెలర్, బ్లాగర్ పద్మిని అంటున్నారు. ఉద్యోగ రీత్యా బెంగళూరులో ఉంటున్న ఆమె సోలో ట్రావెల్ వల్ల ఇతరుల షెడ్యూల్స్‌తో పని చేయాల్సిన అవసరం లేదంటున్నారు. సాధారణంగా ఫ్యామిలీ లేదంటే లేడీస్ సోలో ట్రావెలర్ గ్రూప్‌లలో ఒక్కోసారి సమస్యలు వస్తుంటాయి. సోలో ట్రావెల్ వల్ల ఆఫ్ సీజన్‌లో సైతం ఆనందంగా ప్లాన్ చేసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. నిజానికి ప్రతి మహిళ సోలోగా ప్రయాణించాలన్నది ఇప్పటికే ఈ తరహా ప్రయాణం చేసిన వారి మాట. తమలో ఉన్న అనుమానాలు పోగొట్టుకోవడానికి, జీవితం పట్ల ఓ దృక్పథం ఏర్పరుచుకోవడానికి ఇవి ఉపయోగపడతాయంటున్నారు.

సాధారణంగా ఎంజాయ్ చేయటానికి వయసు పరిమితిలని చూస్తారు చాలామంది. కానీ ఇటీవలి కాలంలో టీనేజర్లు, మిడిల్ ఏజ్ ఉమెన్స్ మాత్రమే కాకుండా సీనియర్ సిటిజన్స్ కూడా లీజర్ టూర్స్‌ని ఇష్టపడుతున్నారని చెబుతున్నారు ట్రావెల్ ఆపరేటర్లు. ముఖ్యంగా గత రెండేళ్ల నుంచీ ఈ ట్రెండ్ పెరిగిందని చెబుతున్నారు రాజ్ ట్రావెల్స్ నిర్వాహకుడు ప్రవీణ్. ఒంటరిగా ప్రయాణించే మహిళలకి భద్రత సమస్యకానే కాదన్నది ఎక్కువ మంది భావిస్తుండటం కూడా ఈ తరహా ప్రయాణాలకి కారణమంటున్నారు.



## సోలో ట్రావెలర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- సోలో ట్రావెలింగ్ ఎడ్వెంచర్‌సగా ఉన్నా అది సృష్టించే ఇబ్బందులూ చాలానే ఉంటాయి. సురక్షిత ప్రయాణం కోసం కొన్ని సూచనలు అనుసరించాల్సిందేనని చెబుతున్నారు ట్రావెల్ ఏజెంట్లు.
- మీరు సందర్శించబోయే ప్రదేశం గురించి తెలుసుకోవడంతో పాటుగా అక్కడి సంస్కృతి, సంప్రదాయాలను ముందుగా తెలుసుకోవడం మంచిది.
- నగదు ఎప్పుడూ ఒకే చోట ఉంచుకోవడం మంచిది కాదు. విలువైన వస్తువులు ఎప్పుడూ విభిన్న ప్రదేశాలలో ఉంచాలి. అంటే ఇన్‌సైడ్ పాకెట్ లేదంటే హిప్ పాకెట్, సాక్స్ లాంటి చోట. అనుకోని సంఘటనల్లో ఇబ్బందులను ఇది తొలగిస్తుంది.
- సోలో ట్రావెలర్‌గా వచ్చారని ఎవరికీ తెలియకుండా జాగ్రత్త పడాలి. మీరు ఒంటరిగా ప్రయాణిస్తున్నారనే విషయం తెలియని వ్యక్తులతో పంచుకోకూడదు.
- ప్రతి సారీ మ్యాప్ చూడటం లేదంటే అడ్రసలు అడగడం మంచిది కాదు. హోటల్ రూమ్ నుంచి బయటకు వచ్చేటప్పుడే కాస్త అవగాహన ఉంచుకోవడం అవసరం. మీ స్మార్ట్‌ఫోన్‌లో జీపీఎస్ వాడటం ద్వారా డైరెక్షన్స్ తెలుసుకోవచ్చు.
- అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలు త్వరగా నమ్మొద్దు.
- ఇతర ప్రదేశాలకు వెళ్లినప్పుడు తక్కువలో వస్తుందని కాకుండా భద్రత పరంగా మంచి రేటింగ్ ఉన్న హోటల్స్‌లో స్టే చేయడం మంచిది.
- అత్యవసర నెంబర్స్‌ను మీ ఫోన్‌లో సేవ్ చేసుకోవడం మంచిది. ఎలాంటి విపత్కర పరిస్థితిల్లో అయినా అదిమంచి చేస్తుంది.
- లోకల్స్‌తో ఆత్మవిశ్వాసంతో మాట్లాడాలి. మొదటి సారి మీరు రావడమా అని ఎవరైనా అడిగితే కాదని గట్టిగానే చెప్పండి.
- సేఫ్టీ కిట్ వెంట తీసుకువెళ్లడం మరిచిపోవద్దు. వాటిలో పెప్పర్ స్ప్రే, స్విస్ నైఫ్, విజిల్ లాంటివి తప్పనిసరి.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ చేసే దమ్మేదీ?

**విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఇబ్రహీంపట్నంలో బీజేపీ మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ పి మురళీధర్ రావు**



**హైదరాబాద్, ఫిబ్రవరి23(వెలుతురు):** మేడారం జాతరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీజేపీ పై చేసిన వ్యాఖ్యలపై మురళీధర్ రావు మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బీజేపీ బీఆర్ఎస్‌తో కలిసిందంటూ ... ఎటుపడితే అటు మాట్లాడుతున్నడు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ జరపాలని మాట్లాడిన రేవంత్ రెడ్డి.. అధికారంలోకి వచ్చి 70 రోజులు గడిచినా ఎందుకు విచారణ జర పడం లేదు? ప్రభుత్వంలో మీరున్నారు. పోలీసు యంత్రాంగం మీ చేతిలో ఉంది. దమ్ముంటే సీబీఐ దర్యాప్తు జరపాలి అని కేంద్ర ప్రభుత్వం కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున లేఖ రాయాలి. లేదంటే రాజీనామా చేసి బయటకు రా? మీకు సత్తా లేకపోతే, దర్యాప్తు చేయలేకపోతే.. కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రజల పైసలు తిన్న దొంగలను జైలుకు పంపలేకపోతే.. మీకు నైతిక అధికారం లేదు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించకపోతే భారతీయ జనతా పార్టీ మిమ్మల్ని అగ్గిలో నిలబెడుతుందని హెచ్చరిస్తున్నాం. గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తానన్నడు. డబుల్ లేదు.. సింగిల్ లేదు. గత బీఆర్ఎస్ సర్కారు మహేశ్వరంలో ముస్లింలకే డబుల్ బెడ్ రూమ్ లు కేటాయించింది. ప్రధాని నరేంద్ర మోదీ కులమతాలకు అతీతంగా ఇండ్లు లేని పేదలందరికీ పక్కా ఇల్లు కట్టించారు. అవినీతి మరక లేకుండా ప్రధాని నరేంద్ర మోదీ సుపరిపాలన అందిస్తున్నారు.

కుటుంబ రాజకీయాలకు తావివ్వకుండా, సొంత ఆస్తులు పెంచుకోకుండా నరేంద్ర మోదీ పాలన అందిస్తున్నారు.

నరేంద్ర మోదీ ప్రభుత్వం పదేండ్ల పాలనలో 13 కోట్ల మరుగుదొడ్లు నిర్మించింది. ఇల్లు లేని నిరుపేదలకు పక్కా ఇండ్లను నిర్మించింది. ప్రతి ఇంటికీ నల్లా కనెక్షన్ అందించారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమ ఘనతగా చెప్పుకొచ్చింది. మహిళలను కట్టెల పొయ్యి పొగబారి నుంచి విముక్తి కలిగించేలా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు అందించింది. 500 ఏండ్ల పోరాటం తర్వాత అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమం జరిగిన రోజున తెలంగాణలో సెలవు ప్రకటించని కాంగ్రెస్ ప్రభుత్వం.. ముస్లిం దేశాల్లో కూడా సెలవు ఇవ్వని షబ్-ఎ-మెరాజ్ పండుగకు మాత్రం మన రాష్ట్రంలో సెలవు ప్రకటించింది.

# జగన్ ఇసుక దోపిడీపై పోరాటం

**నేడు రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపు**

**టిడిపి-జనసేన ఉమ్మడి పోరాటాలు**

**దోపిడీలో జగన్, పెద్దిరెడ్డిలకు జైలు ఖాయమన్న పట్టాభి**

**అమరావతి, ఫిబ్రవరి23(వెలుతురు):** జగన్ రెడ్డి అక్రమ ఇసుక దోపిడిపై శనివారం టీడీపీ, జనసేన కూటమి ఆధ్వర్యంలో ఆందో ళనలు చేపడుతున్నట్లు ఏపీ టీడీపీ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే టీడీపీ ఇచ్చిన ఉచిత ఇసుకను రద్దు చేసి ఇసుక మాఫియాతో జగన్ రెడ్డి ఐదేళ్లలో రూ. 50 వేల కోట్ల లూటీకి పాల్పడ్డారని చెప్పారు. ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలు నిజమేనని అక్రమ తవ్వకాల ఫొటోలు, నకిలీ బిల్లు పుస్తకాలు, తదితర ఆధారాలతో సహా కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ, ఎన్జీటి నిర్ధారించాయని.. అయినా జగన్ రెడ్డి మాత్రం ఇసుక దోపిడిని ఆపటం లేదని మండిపడ్డారు. ఏపీ వ్యాప్తంగా వైసీపీ నేతల కనుసన్నల్లో 500కి పైగా ఇసుక రీచ్‌ల్లో అక్రమంగా అనుమతి లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని చెప్పారు. ఈ అక్రమ ఇసుక తవ్వకాలు జరిగే ప్రాంతాల్లో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన కూటమి నేతలు, కార్యకర్తలు ఆందోళనలు నిర్వహిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా టీడీపీ, జనసేన శ్రేణులు ఇసుక రీచ్‌ల వద్ద నిరసనలు తెల పటంతో పాటు వైసీపీ అక్రమ ఇసుక దోపి డికి సంబంధించిన ఫొటోలు, సెల్ఫీలను ప్రజ ల్లోకి తీసుకెళ్లాలని అచ్చెన్నాయుడు అన్నారు. ఇదిలా వుంటే ఇసుకాసురుడు జగన్ రెడ్డి.. మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి చేసిన దోపిడీకి జైలు కెళ్లడం ఖాయమని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హెచ్చరిం చారు. శుక్రవారం నాడు టీడీపీ కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలోని అక్రమ ఇసుక తవ్వకాలపై కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఇచ్చిన నివేదికపై జగన్ రెడ్డి, పెద్దిరెడ్డి ఎందుకు నోరువిప్పడం లేదని ప్రశ్నించారు. తన తొత్తు డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ వెంకటరెడ్డితో కలిసి పెద్దిరెడ్డి మీడియా ముందుకొచ్చి నివేదికపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఏపీలో జరుగు తున్న ఇసుక దోపిడీని కప్పి పుచ్చుతూ గతంలో వెంకటరెడ్డి ఏకంగా ఎన్జీ టికే తప్పుడు సమాచారమిచ్చారని మండి పడ్డారు. తాము 110 రీచ్‌లను పరిశీలించా మని, ఎక్కడా నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు జరగడం లేదంటూ తప్పుడు సమాచారమిచ్చిన వెంకటరెడ్డి కూడా తప్పించు కోలేరని వార్నింగ్ ఇచ్చారు. ఇసుకాసురుడు జగన్ రెడ్డి మొత్తంగా పాల్పడిన ఇసుక లూటీ రూ.50వేల నుంచి రూ.60వేల కోట్లని గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజెంటేషన్ ద్వారా చెప్పింది నూటికి నూరుశాతం వాస్తవమని



నేడు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ ఉమ్మడి కమిటీ తేల్చిచెప్పిందన్నారు. విచ్చలవిడిగా ఇసుక దోపిడీకి పాల్పడి అడ్డంగా దొరికిపోయారు కాబట్టే తేలుకుట్టిన దొంగల్లా జగన్ రెడ్డి.. పెద్దిరెడ్డి నోరెత్తడం లేదని ధ్వజమెత్తారు. పేదలు ఇళ్లు నిర్మించుకోవడానికి వీల్లేకుండా వేల కోట్ల ఇసుక దోపిడీకి పాల్పడిన జగన్ రెడ్డి పేదవాడా అని నిలదీశారు. తన ఇసుక దోపిడీ కోసం ముఖ్యమంత్రే ఏకంగా ప్రభుత్వ అధికారులతో ఏకంగా ఎన్జీటికే తప్పుడు నివేదికలు ఇప్పించే స్థాయికి వెళ్లారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరు గుతున్న ఇసుక తవ్వకాలపై ఇచ్చిన మార్గదర్శకాల్లో ఒక్కటీ పాటించలేదని అన్నారు. చెప్పిన విధంగా లీజు కాలపరిమితి పూర్తయ్యే లోపు ఒక్కసారి కూడా ఒక్క ఇసుక రీచ్‌ను ప్రభుత్వాధికారులు సందర్శించింది లేదని అన్నారు. ఒక్కరోజు కూడా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి ఇసుక తవ్వ కాలపై సమీక్ష చేసింది లేదు.. తప్పుచేసిన అధికారులపై చర్యలు తీసుకున్నది లేదని మండిపడ్డారు. జగన్ రెడ్డి సాగిస్తున్న ఇసుక దోపిడీని ప్రజలకు తెలియ చేయడానికి అమరావతి ప్రాంతంలోకి వెళ్లిన ఈనాడు విలేకరిపై వైసీపీ గూండాలు దాడి చేశారని విరుచుకుపడ్డారు. వైసీపీ నేతల దోపిడీకి సహకరించిన చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారులు, కలెక్టర్లు, మైనింగ్ శాఖ అధికారులు తమ పరి స్థితి ఏమిటో ఆలోచించుకోవాలని కొమ్మారెడ్డి పట్టాభి రామ్ మందలించారు.

# వామపక్షాలతో పొత్తు...

- **హెూదా విషయంలో జగన్,బాబు విఫలం**
- **ఆళ్ల రామకృష్ణ రెడ్డి నాకు దగ్గర మనిషి**
- **ఒక్క శాతం కూడా ఓటు షేర్ లేని బీజేపీ శాసిస్తుంది**
- **ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి**


**అనంతపురం,ఫిబ్రవరి23(వెలుతురు):** వైసీపీ టీడీపీలు బీజేపీకి బానిసలు. బీజేపీకి తొత్తులుగా మారి ఆంధ్ర రాష్ట్ర హక్కులను కాలరాస్తున్నారు. ఆంధ్ర రాష్ట్ర హక్కుల కోసం పోరాడే పార్టీ కాంగ్రెస్. ఈ ప్రయాణంలో బాగంగా వామపక్షాలతో పొత్తు పెట్టుకుంటున్నాం. కలిసి పోరాడే అంశంపై చర్చలు చేశాం. మేమంతా కలిసికట్టుగా పోరాటాలు చేస్తాం. కలిసి కట్టుగా లేక పోతే ఈ పెద్ద పర్వతాలను దించడం అసాధ్యం. అనంతపురం సభకు సీపీఐ సీపీఎంలను ఆహ్వానించా. ఎన్నికల్లో సీట్లపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులపై త్వరలో అన్ని అంశాల మీద క్లారిటీ వస్తుంది. కాంగ్రెస్ 2014 అధికారంలో వచ్చి ఉంటే ఆంధ్ర రాష్ట్రానికి 10 ఏళ్లు ప్రత్యేక హెూదా వచ్చేది. హెూదా విషయంలో జగన్,బాబు ఇద్దరు విఫలం అయ్యారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చి ఉంటే పోలవరం పూర్తి అయ్యేది. మోడీ తిరుపతి లో మాట ఇచ్చి హెూదా పై మాట మార్చారు. రామభక్తులు అని చెప్పుకుంటే సరిపోతుందా? ఆళ్ల రామకృష్ణ రెడ్డి నాకు దగ్గర మనిషి. ఆయన ఎక్కడున్నా బాగుండాలి..సమానంగా ఉండాలి..సంతోషంగా ఉండాలి. ఆయన మీద తీవ్ర స్థాయిలో ఒత్తిడులు ఉన్నాయి. ఆయన చెల్లెలి గా నేను అర్థం చేసుకున్న. ఒక మంచి పర్సన్, ఒక రాంగ్ ప్లేస్‌లో ఉన్నాడు. ఎన్నికల్లో పోటీ చేస్తాం. ఈ దృష్ట కూటమిలను ఓడగొడతాం. బీజేపీ నీ,వారికి కాపు గాసే వారిని సాగ నంపుతాం. సీపీఐ నేత రామకృష్ణ ఏమన్నారంటే.. బీజేపీ మత తత్వ రాజకీయం. బీజేపీ మళ్ళీ అధికా



సీపీఎం నేత శ్రీనివాసరావు ఏమన్నారంటే.. బీజేపీ ఈ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసింది. బీజేపీ, వైసీపీ టీడీపీ మీదనే మా పోరాటం. ఈ కూటములు రాష్ట్రాన్ని ఘోరంగా మోసం చేశాయి.రాష్ట్రంలో ఒక్క శాతం కూడా ఓటు షేర్ లేని బీజేపీ శాసిస్తుంది. బీజేపీ మీద దుమ్మెత్తి పోసిన బాబు ఇప్పుడు పొర్లు దండాలు పెడుతున్నారు. బీజేపీ ముఖ్యమంత్రులు కూడా ఇన్ని సార్లు డిల్లీ చుట్టూ తిరగడం లేదు. ఇన్ని సార్లు తిరిగిన ఒక్క హామీ కూడా అమలు కాలేదు. రాజధానికి నిధులు లేవు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ తో సహకారం తీసుకుంటాం. అందరం కలిసి కట్టుగా రంలో వస్తె అంబేద్కర్ రాజ్యాంగాన్ని మారుస్తారు. దేశం అత్యంత ప్రమాదంలో ఉంది. ప్రధాన మైన ప్రాంతీయ పార్టీలు బీజేపీ కి భయపడుతున్నారు. జగన్,బాబు,పవన్ మోడీకి దాసోహం అంటున్నారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవం బీజేపీ దగ్గర తాకట్టు పెట్టారు. ఇతర ప్రజా తంత్ర పార్టీలను కూడా కూడ గడతం. దేశంలో బీజేపీ మళ్ళీ అధికారం రాకూడదు. జగన్ 5 ఏళ్లు పాలనలో రాష్ట్రం సర్వనాశనం. ప్రజలను బిచ్చగాళ్ల ను చేశారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. ఈ ప్రభుత్వం సిగ్గుపడాలి. షర్మిలా రెడ్డి ని అరెస్ట్ చేయడం దారుణం.

# ఈ దిక్కుమాలిన వైసీపీకి రాజీనామా చేస్తున్నా...

- **ఎంపి పదవికీ రాజీనామా చేస్తా**
- **ముఖ్యమంత్రి అనుచరుల అక్రమ ఇసుక వసూళ్లు ప్రతినెల వందల కోట్లు**
- **కోర్టును తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన ఎన్‌జి టిలోని జి పి**
- **వెంకట్ రెడ్డిని సస్పెండ్ చేసి జైల్లో నిర్బంధించాలి**
- **హెలికాప్టర్లలో డబ్బుని తరలించే అవకాశం**
- **28న కూటమి బహిరంగ సభను విజయవంతం చేయాలి**
- **నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణంరాజు**



**హైదరాబాద్,ఫిబ్రవరి23(వెలుతురు):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనుచరులు ప్రతినెల జిల్లాల వారీగా, ఇసుక రీచ్ ల వారీగా వందల కోట్ల రూపాయలు అక్రమ వసూళ్లు చేసుకున్నారని నరసాపురం ఎంపీ, వైకాపా నాయకులు రఘురామకృష్ణంరాజు అన్నారు. శుక్రవారం నాడు రచ్చబండ కార్యక్రమంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... నరసాపురం నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లిగూడెం సమీపంలోని ప్రతిపాడు తెదేపా, బిజెపి కూటమి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. 28వ తేదీ నాటికి కూటమిలో బిజెపి కూడా చేరే అవకాశం పై స్పష్టత వస్తుందని ఆయన, బిజెపి కూడా బహిరంగ సభలో పాల్గొనే అవకాశం ఉందన్నారు. ప్రతిపక్ష కూటమి నిర్వహిస్తున్న సభలో పాలక పక్షంలో ప్రతిపక్షంగా ఉన్న నేను కూడా పాల్గొంటాను. ఇవాళో, రేపో ఈ దిక్కుమాలిన పార్టీకి నా రాజీనామాను సమర్పిస్తాను. ఆ తర్వాత ఎంపీ పదవికి కూడా రాజీనామా చేస్తాను. నరసాపురం స్థానాన్ని పొత్తులో భాగంగా ఏ పార్టీ కోరుకుంటే, ఆ పార్టీ అభ్యర్థిగా కూటమి తరపున పోటీ చేస్తాను. రెండేళ్ల క్రితమే నాకున్న ఇన్ఫర్మేషన్ ని కన్ఫర్మేషన్ గా మార్చుకొని మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తాయని చెప్పానని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు అనుమతులు లేకుండా ఇసుకను తెగ తవ్వేశారన్నది అక్షరాలా నిజం. తవ్విన క్వాంటిటీ సగటున వెయ్యి నుంచి రెండు వేల టన్నులకు పైగానే ఉంటుంది. తొవ్విన ఇసుకలో ప్రభుత్వ రాబడి ఎంత?, మిగిలినది ఆదాయం ఎవరు తినేశారన్నది ఇప్పుడు సర్వత్రా ఆసక్తి కరం.

తాడేపల్లి ప్యాలెస్ లోని వ్యక్తులు తినేశారా?, ముఖ్యమంత్రి సమీప బంధువులు తినేశారా? అని ప్రశ్నించారు. అక్రమంగా తవ్విన ఇసుక అంచనా 40 వేల కోట్ల రూపాయలు ఉంటుందని, ఇంత దారుణమైన వంచనకు రాష్ట్ర ప్రజలకు ఇసుకాసురుని నాయకత్వంలో జరిగిందనేది నగ్నసత్యం. ఇసుక అక్రమ తవ్వకాలపై ఎన్జీటీని ఆశ్రయించి, న్యాయం కోసం పోరాడుతున్న సామాజిక కార్యకర్తపై, రాష్ట్ర ప్రభుత్వం అక్రమ కేసులను పెట్టి వేధించింది . కోర్టును తప్పుదోవ పట్టించే విధంగా ఎన్జీటీలోని ప్రభుత్వ న్యాయవాది దొంతి రెడ్డి మాధవి, మాధురి వ్యవహరించారని రఘురామకృష్ణం రాజు అన్నారు. కోర్టును తప్పుదోవ పట్టించడం పెడ్ జ్యూరీ అవుతుందని, పెడ్ జ్యూరీకి పాల్పడినందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ఇసుక తవ్వకాలపై ఎన్జీటీలో నాలుగు రకాల వాదనలను వినిపించారని, ఒకసారి ఇసుక తవ్వకాలకు అసలు యంత్రాలనే ఉపయోగించలేదని చెప్పారు. మరొకసారి అసలు ఇసుక తవ్వకాలని చేపట్టలేదని పేర్కొన్నారు. పర్యావరణ శాఖ అధికారులు ఇచ్చిన నివేదిక ఆధారంగా అనుమతులు లేకుండానే అక్రమంగా ఇసుక తవ్వకాలను చేపట్టారని ఎన్జీటీ స్పష్టమైన తీర్పును ఇచ్చింది.

చెన్నై ఎన్జీటీ విభాగాన్ని మేనేజ్ చేయాలని ఏపీఎండీసీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న వెంకట్ రెడ్డి తీవ్ర ప్రయత్నాలనే చేశారన్నారు. ఇసుక దోపిడి వల్ల భవన నిర్మాణ రంగ కార్మికులు కుదేలైపోయారు. ఇల్లు కట్టుకున్న వారు ఎక్కువ ధరలు చెల్లించి ఇసుక కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఒకవైపు ఇసుక దోపిడీకి పాల్పడుతూనే, మరొకవైపు పారదర్శకంగా ఇసుక అంటూ పత్రికకు వ్యాపార ప్రకటనలను ఇచ్చారని, పత్రికలకు ఇచ్చిన వ్యాపార ప్రకటనల్లోనూ దోపిడి జరిగిందన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై ఎన్జీటీ ఇచ్చిన తీర్పును సాక్షి దినపత్రిక తప్పుపడుతుందేమోనని అన్నారు. గత ఆరు నెలలుగా అసలు ఇసుక తవ్వకాలు చేపట్టడం లేదని, అయినా అక్రమ ఇసుక తవ్వకాలు చేపట్టామని ఎన్జిటి తప్పుడు తీర్పును ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తుందేమోనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే, న్యాయస్థానం పర్యావరణ శాఖ అధికారులు ఇచ్చిన నివేదికలను పట్టించుకోకుండా కండ్లు మూసుకుంటుందా? అని ప్రశ్నించారు. ఇసుక అక్రమ తవ్వకాలపై ఎన్జీటీలో కేసు వేసి పోరాడిన వ్యక్తిని రఘురామ కృష్ణంరాజు ప్రత్యేకంగా అభినందించారు. ఎటువంటి భయాలు లేకుండా పోరాటాన్ని కొనసాగించాలని సూచించారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రాణహాని ఉన్నదని ఒక పోలీసు అధికారి పేర్కొంటూ, ఆయన రక్షణ నిమిత్తం రెండు హెలికాప్టర్లను అద్దెకు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించడం విడ్డూరంగా ఉందని రఘురామ కృష్ణం రాజు తెలిపారు . ఒక్కొక్క హెలికాప్టర్ కు కోటి 91 లక్షల రూపాయల నెలసరి అద్దెకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రక్షణ కోసం అద్దెకు తీసుకోవాలని సూచించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.

ఇక పైలట్ ఖర్చులు, ఇతరత్రా ఖర్చులు 30 నుంచి 40 వరకు అదనంగా ఉంటాయంటున్నారు .ముఖ్యమంత్రికి ప్రాణహాని ఉందన్న సాకుతో ముఖ్యమంత్రి హెలికాప్టర్లలో డబ్బులు కూడా తరలించవచ్చు అనేది వారి ఉద్దేశమై ఉండి ఉంటుంది. ముఖ్యమంత్రికి ప్రాణహాని ఉన్నదని హెలికాప్టర్లు అద్దెకు తీసుకోవడం సరికాదంటూ, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడాన్ని అడ్డుకోవాలని కోరుతూ ఎన్నికల కమిషన్ ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ కు లేఖ రాసినట్లు రఘురామకృష్ణం రాజు తెలిపారు. హెలికాప్టర్లలో డబ్బుని తరలించే అవకాశం ఉందని అందుకే హెలికాప్టర్ ల్యాండింగ్, టేక్ ఆఫ్ సమయాలలో పోలీసులతో తనిఖీలను చేయించాలని కోరానన్నారు . ఎన్నికల కమిషన్ కు రాసిన లేఖ పై అధికారులు తక్షణమే స్పందిస్తారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

వాలంటీర్లు స్వచ్ఛంద సేవకులు అయితే వారికి జీతం ఎందుకు ఇస్తున్నారని రఘురామకృష్ణం రాజు ప్రశ్నించారు. వాలంటీర్లకు సర్వీస్ రూల్స్ ఉండవని, వాలంటీర్లు కేవలం స్వచ్ఛంద సేవకులను మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద వాలంటీర్ల ఫోటోలను, పోలీస్ స్టేషన్లో జేబు దొంగల ఫోటోలను పెట్టినట్లుగానే పెట్టి, వాలంటీర్ అనే వ్యక్తి ఏజెంట్ గా కూర్చుంటే ఎత్తి బయట పడేయడం జరుగుతుందని హెచ్చరించారు. వాలంటీర్లను ఏజెంట్లు గా ఉపయోగించుకోవడం ద్వారా ఓటర్లను ప్రభావితం చేయవచ్చునని భావిస్తున్నారన్నారు. ఒక సీనియర్ మంత్రిగా ధర్మాన ప్రసాదరావు ఈ విధంగా అధర్మ వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

# శరవేగంగా బుల్లెట్ ట్రైన్ పనులు

**ముంబైలో టన్నెల్ పనులు ప్రారంభించిన అశ్వినీ వైష్ణవ్**

**హైదరాబాద్, ఫిబ్రవరి23(వెలుతురు):** భారత్ తొలి బుల్లెట్ ప్రాజెక్ట్ మొదటి దశ పనులు వడివడిగా జరుగుతున్నాయి. అహ్మదా బాద్-ముంబై మధ్య ప్రాజెక్ట్ పనులు శర వేగంగా సాగుతున్నాయి. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ శుక్రవారం ముంబయిలో టన్నెల్ పనుల్ని ప్రారంభించారు. ముంబయి లోని విక్రోలిలో పనుల పరిశీలన అనంతరం ఆయన ప్రాజెక్ట్ విశేషాలు వివరించారు. 'సొరంగం దాదాపు 40 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నారు. దాని లోపల రైలు గంటకు 320 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. ఉద్ధవ్ ఠాక్రే ప్రభుత్వం ప్రాజెక్టుకు అడ్డంకులు సృష్టించింది. సీఎంగా ఏక్‌నాథ్ షిండే బాధ్యతలు స్వీకరించాక ప్రాజెక్టు పనుల్లో కదలిక వచ్చింది. అన్ని వైపులా ఏకకాలంలో పనులు జరుగుతున్నాయి. ఇది భారతదేశపు మొట్టమొదటి హై-స్పీడ్ కారిడార్ ప్రాజెక్ట్. తొలి దశ.. 2026 జులై-ఆగస్టు మధ్యలో సూరత్ - బిలిమోరా మధ్య అందుబాటులోకి వస్తుంది. ఈ రైల్వేలో షింకన్‌సేన్ టెక్నాలజీ ఉపయోగి స్తున్నాం. ఇది ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన వ్యవస్థలలో ఒకటి' అని వైష్ణవ్ వెల్లడించారు. ముంబయి - అహ్మదాబాద్ తొలి బులెట్ ప్రాజెక్టును ప్రధాని మోదీ, జపాన్ ప్రధాని షింజో అబే 2017 సెప్టెంబర్ 14న శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్‌కి ముంబయి-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్ అని పేరు పెట్టారు. గుజరాత్ వైపు ఈ ప్రాజెక్టు నిర్మాణం దాదాపుగా పూర్తయింది. మొత్తం రూ.1.10 లక్షల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. నిజానికి.. దీనిని 2022 నాటికే పూర్తి చేయాలని అనుకున్నారు. కానీ, భూసేకరణలో ఆటంకాలు రాకడంతో ఆలస్యం అయ్యింది. ఈ రైలు కారిడార్ పొడవు





508.17 కి.మీలు. మహారాష్ట్రలోని బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, శిల్‌ఫాటా మధ్య 21 కిలోమీటర్ల పొడవైన సొరంగంలో భాగంగా.. 7 కిలోమీటర్ల సముద్రగర్భ రైలు సొరంగం నిర్మిస్తున్నారు.

గుజరాత్‌లోని వల్సాద్ జిల్లా జరోలి గ్రామ సమీపంలో ఉన్న 350 మీటర్ల పొడవు, 12.6 మీటర్ల వ్యాసం కలిగిన మొదటి కొండ సొరంగాన్ని పూర్తి చేశారు. సూరత్‌లోని ఎన్‌హెచ్ 53పై 70 మీటర్ల పొడవు, 673 మెట్రిక్ టన్నుల బరువుతో మొదటి స్టీల్ బ్రిడ్జిని నిర్మించారు. అలాంటి 28 వంతెన నిర్మాణంలో ఉన్నాయి. ఈ రైలు సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే.. అహ్మదాబాద్ నుంచి ముంబయికి కేవలం మూడు గంటల్లోనే చేరుకోవచ్చు.

# సీసీఎల్‌కు హైదరాబాద్ ఆతిథ్యం


- **బాలీవుడ్, టాలీవుడ్ సెలబ్రెటీలు ఆడనున్నారు**
- **ఉచితంగా 10 వేల మంది కాలేజీ విద్యార్థులకు ఎంట్రీ**
- **హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు**

**హైదరాబాద్, ఫిబ్రవరి23(వెలుతురు):** సెలబ్రెటీ క్రికెట్ లీగ్ (సీసీఎల్)కు ఆతిథ్యమిచ్చేందుకు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం ముస్తాబవుతుందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడించారు. ఈ లీగ్ తొలి అంచె మ్యాచ్‌లు షార్జాలో జరుగుతుండగా, వచ్చే నెల 1వ తేదీ నుంచి 3 తేదీ వరకు జరగనున్న రెండో అంచె పోటీలు హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ లీగ్‌లో ఆడేందుకు బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌తో పాటు దేశంలోని పలువురు సినీ ప్రముఖులు, తారలు హైదరాబాద్ విచ్చేస్తున్నారని చెప్పారు.

10 వేల మంది కాలేజ్ విద్యార్థులకు ఫ్రీ

ఈ మ్యాచ్‌లను హైదరాబాద్, తెలంగాణ కాలేజీ విద్యార్థులకు ఉచితంగా చూపించాలనే తన తాపత్రయంతో సీసీఎల్ వారిని కోరగా, అడగ్గానే అంగీకరించారని జగన్‌మోహన్ రావు తెలిపారు. దీంతో రోజుకు పది వేల మంది కాలేజీ (ఇంటర్మీడియేట్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడికల్) విద్యార్థులను స్టేడియంలోకి ఉచితంగా అనుమతిస్తామని చెప్పారు.

ఆసక్తి గల కళాశాలల ప్రిన్సిపాల్స్ హెచ్‌సీఏ ఈం-మెయిల్ hca.ccl2024@gmail.comకు తమ విద్యాసంస్థల నుంచి ఎంత మంది వస్తున్నారో విద్యార్థుల పేర్లతో సహా ఈమెయిల్ చేయాలని సూచించారు. స్క్రూట్నీ అనంతరం తమ సిబ్బంది వారికి ప్రత్యుత్తరం ఇస్తారని తెలిపారు. మ్యాచ్‌లకు విచ్చేసే విద్యార్థులు ఐడీ కార్డులతో




రావాల్సి ఉంటుందని చెప్పారు.

**హైదరాబాద్‌లో ఆరు మ్యాచ్‌లు**

హైదరాబాద్‌లో మొత్తం ఆరు మ్యాచ్‌లు జరగనున్నాయని జగన్‌మోహన్ రావు చెప్పారు. ఇందులో హీరో అక్కినేని అఖిల్ కెప్టెన్సీలోని టాలీవుడ్ టీమ్ తెలుగు వారియర్స్ కూడా ఆడుతోందని తెలిపారు. రోజుకు రెండు మ్యాచ్‌లు చొప్పున మూడ్రోజులు ఆరు మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

ముంబై హీరోస్, కేరళ స్ట్రయికర్స్, భోజ్‌పురి దబాంగ్స్, బెంగాల్ టైగర్స్, చెన్నై రైనోస్, కర్ణాటక బుల్డోజర్స్, పంజాబ్ డి షేర్ జట్లు తలపడనున్నాయని తెలిపారు. ప్రతి టీమ్ తరపున ఆయా సినీ ఇండస్ట్రీ సెలబ్రెటీలు ఆడనున్నారని జగన్ మోహన్ రావు చెప్పారు.

# ఈ 5 అలవాట్లతో కడుపు క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువ.. తీసుకోవాల్సిన జాగ్రత్తలివే..!



**కడుపులో అదేపనిగా నొప్పిగా ఉంటుందా? తీవ్ర అలసట, తరచుగా రక్తపడటం వంటి ఇతరేతర లక్షణాలు ఉన్నాయా? అయితే, తస్మాత్ జాగ్రత్త.. అది క్యాన్సర్ కావొచ్చు. ప్రపంచవ్యాప్తంగా మూడో అత్యంత ప్రాణాంతకమైన, ఐదో అత్యంత సాధారణ క్యాన్సర్‌గా కడుపు క్యాన్సర్ ఉంది. ఈ ప్రాణాంతక వ్యాధి కారణంగా కడుపులోని లోపలి పొరను దెబ్బతీస్తుంది. 2020లో, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సుమారు 50వేల కొత్త కడుపు క్యాన్సర్ కేసులు ఉన్నాయని పేర్కొంది. జన్యుశాస్త్రం, జీవనశైలి అలవాట్లు క్యాన్సర్ బారినపడేలా చేస్తాయి. అందుకే, అలాంటి అలవాట్లకు దూరంగా ఉండి అరోగ్యకరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. దీర్ఘకాలిక అజీర్ణం లేదా గుండెల్లో మంట, అవాంఛిత బరువు తగ్గడం, పొత్తికడుపు నొప్పి, వికారం లేదా నిరంతర వాంతులు, ముఖ్యంగా రక్తం పడటం, ఆకలి లేకపోవటం, మలం విసర్జనలో ఇబ్బంది వంటి కొన్ని లక్షణాలు కడుపు క్యాన్సర్‌ను సూచిస్తాయి. ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యుని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి నిర్ధారణ అనంతరం అవసరమైన చికిత్స తీసుకోవడం చాలా అవసరం. మన అలవాట్లు, జీవనశైలి అలవాట్ల కారణంగా అనారోగ్య సమస్యలకు దారితీస్తాయని గమనించడం చాలా ముఖ్యం. దూరంగా ఉండవలసిన 5 అలవాట్లు ఏంటో ఓసారి పరిశీలిద్దాం..**

**1. సాల్టీ ఫుడ్స్ అతిగా తినడం**

పిక్లింగ్ వెజిటేబుల్స్, స్మోక్డ్ మీట్స్, ప్రాసెస్ చేసిన స్నాక్స్ వంటి వాటిలో మితిమీరిన ఉప్పు ఉంటుంది. ఇలాంటి ఉప్పు అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల మీ పొట్టలో మంటను పెంచుతుంది. అలానే కొనసాగిస్తే కడుపు క్యాన్సర్ వచ్చే రిస్క్ ఎక్కువ. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను మాత్రమే పాటించడం ఆరోగ్యానికి ఎంతో మంచిది.

**2. అతిగా ధూమపానం :**

ధూమపానం అలవాటు ఆరోగ్యానికి హానికరం.. మీ శరీరానికి తీవ్రహాని చేస్తుంది. మీ ఊపిరితిత్తులు, చర్మం లేదా కడుపులో ఎక్కడైనా క్యాన్సర్ కణాలు వృద్ధిచెందుతాయి. అతిగా ధూమపానం చేసేవారిలో అనారోగ్యకరమైన సమస్యలు అధికంగా ఉంటాయి. వారిలో రోగనిరోధక శక్తిని బలహీనపరుస్తుంది. క్యాన్సర్‌తో సహా అనేక వ్యాధుల తీవ్రతను పెంచుతుంది.

**3. చక్కెర పానీయాలు, స్నాక్స్ తినొద్దు :**

అధిక చక్కెరను కలిగిన పానీయాలు, చిరుతిళ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్థూలకాయం, కడుపు క్యాన్సర్ వంటి అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఆకలి లేకపోయినా అతిగా తినే అలవాటు మంచిది కాదు. చిరుతిళ్లు ఎక్కువగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యం దెబ్బతింటుంది. ఎక్కువగా నీరు తీసుకోవాలి. తియ్యని పదార్థాలను తీసుకోవడం నివారించాలి.

**4. పండ్లు, కూరగాయలను తక్కువగా తినడం :**


సరైన పండ్లు, కూరగాయలను తినకపోవడం ద్వారా అవసరమైన పోషకాలు శరీరానికి అందవు. అది తీవ్రమైన హానికి దారితీస్తుంది. అందువల్ల, సరైన ఆహారంలో మార్పులు చేయడం వల్ల తీవ్రమైన కడుపు సంబంధిత అనారోగ్య సమస్యలను నివారించవచ్చు. ప్రతిరోజూ ఏదో ఒక పండును ఆహారంలో భాగం చేసుకోవడం అలవాటు చేసుకోవాలి.

**5. అధిక ఒత్తిడి :**

దీర్ఘకాలిక ఒత్తిడి అనేది శరీరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. మీ రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తుంది. అది కాస్తా క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. విశ్రాంతి, ప్రశాంతత కోసం యోగా, ధ్యానం వంటివి ఎక్కువగా చేస్తుండాలి. ఒత్తిడి తగ్గించుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు. చాలా కాలం పాటు ఈ లక్షణాలను కలిగి ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. శస్త్రచికిత్సా విధానాలు, కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ వంటి చికిత్సల ద్వారా క్యాన్సర్ లక్షణాలను గుర్తించవచ్చు. ఆరోగ్యకరమైన జీవనశైలి పద్ధతులను పాటించడం ద్వారా మీ కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు.

# రెడ్‌లైట్ థెరపీ - షుగర్‌కి చెక్

చిన్నాపెద్దా తేడా లేకుండా అందరినీ పట్టిపీడిస్తున్న మధుమేహానికి 'రెడ్‌లైట్ థెరపీ'(ఎరుపు రంగు కాంతి)తో అడ్డుకట్ట వేయొచ్చని తాజా అధ్యయనం ఒకటి నిరూపించింది. భోజనం తర్వాత మన శరీరంపై 15 నుంచి 45 నిమిషాలపాటు ఎరుపురంగు కాంతి పడేటట్టు చేయడం ద్వారా మధుమేహానికి అడ్డుకట్ట వేయొచ్చని లండన్ యూనివర్సిటీ పరిశోధకులు తేల్చారు. 'బయోఫోటోనిక్స్' జర్నల్‌లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమయ్యాయి.



**ఇంటర్నల్‌గా చేంజెస్..**

రెడ్ లైట్ థెరపీ ద్వారా మైటోకాండ్రియాలో 670 నానోమీటర్ల ఉత్తేజిత శక్తి (స్టిమ్యులేటెడ్ ఎనర్జీ)ని ఉత్పత్తి చేయగలిగితే అది గ్లూకోజ్ వినియోగానికి దారితీస్తుందని తేలింది. మరీ ముఖ్యంగా గ్లూకోజ్ తీసుకున్న తర్వాత 27.7 శాతం గ్లూకోజ్ స్థాయిలు తగ్గినట్టు కనుగొన్నారు. గరిష్ఠంగా గ్లూకోజ్ పెరుగుదలను 7.5 శాతం తగ్గించింది. శరీరంపై ఎరుపురంగు కాంతి పడగానే జీవకణంలోని మైటోకాండ్రియా ఉత్తేజితమై వెంటనే శక్తిని విడుదల చేయడం మొదలుపెడుతుందని పరిశోధనకు నేతృత్వం వహించిన డాక్టర్ మైఖేల్ పానర్ పేర్కొన్నారు. భోజనం తర్వాత గ్లూకోజ్ స్థాయిలు అమాంతం పెరగకుండా ఇది అడ్డుకుంటుందని వివరించారు. ఎల్ఈడీ లైట్లలో నీలిరంగు (బ్లూ లైట్) కాంతి ఆరోగ్యానికి హాని చేస్తుందని, నీలంరంగు కాంతికి శరీరం ఎక్కువసేపు గురికావడం వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు డిస్ రెగ్యులేషన్‌కు గురవుతాయని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు ఎల్ఈడీ లైట్ల వినియోగం పెరగడంతో ఈ ముప్పును గుర్తించాలని సూచించారు.

# ప్రైవేట్ పార్ట్స్ లో దురద, ఇన్ఫెక్షన్ చీకాకు పెడుతుందా? ఇలా చేస్తే తక్షణ ఉపశమనం పొందుతారు



ప్రయివేట్ పార్ట్ లో ఇన్ఫెక్షన్ వస్తే అది ఎంత బాధాకరంగా ఉంటుందో తెలుసుకోవాలి. కానీ దీనికి కారణం మీ స్వంత తప్పిదమే కావచ్చు? జననేంద్రియ ప్రాంతంలో దురద ఇన్ఫెక్షన్ అనేవి ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే సమస్య. ఈ సమస్య స్త్రీలలో యోని లేదా పురుషుల్లో పురుషాంగం ప్రాంతంలో దురద మరియు ఇన్ఫెక్షన్ ఏ విధంగానైనా సంభవించవచ్చు . కొన్నిసార్లు ఇది కొన్ని ప్రధాన వ్యాధికి సంకేతంగా కూడా పరిగణించబడుతుంది. ఒక విధంగా, పరిశుభ్రత సమస్యల కారణంగా సన్నిహిత ప్రాంతంలో దురద మరియుఇన్ఫెక్షన్లు సోకుతుంటాయి. సన్నిహిత ప్రాంతంలో దురద మరియు అసౌకర్యం మీరు ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడని విషయం కాదని మీరు అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా మొదటి విషయంల అటువంటి పరిస్థితి ఎందుకు సంభవిస్తుందో తెలుసుకోవాలి. ఆరోగ్య నిపుణుల ప్రకారం జననేంద్రియ ప్రాంతంలో దురద మరియు ఇన్ఫెక్షన్ల గురించి కొంత సమాచారాన్ని ఇక్కడ అందించాము.

**జననేంద్రియ ప్రాంతంలో దురదకు కారణాలు ఏమిటి?**

చర్మ పరిస్థితి కారణంగా - జననేంద్రియ ప్రాంతం యొక్క చర్మంలో ఏదో ఒక రకమైన సమస్య ఉండే అవకాశం ఉంది. జాక్ ఇట్చ్ అని పిలువబడే ఒక రకమైన ఫంగల్ ఇన్ఫెక్షన్ కూడా ఉంది, ఇది జననేంద్రియ ప్రాంతం యొక్క చర్మాన్ని దెబ్బతీస్తుంది. ఇది ముఖ్యంగా అథ్లెట్లు లేదా చాలా గట్టి బట్టలు ధరించే వ్యక్తులకు జరుగుతుంది.

ఈస్ట్ ఇన్ఫెక్షన్- యోని దురదకు అత్యంత సాధారణ కారణం ఈస్ట్ ఇన్ఫెక్షన్, మహిళలు తమ జీవితంలో ఏదో ఒక సమయంలో దీనితో బాధపడుతుంటారు. ఇక్కడ సింథటిక్ దుస్తులు ధరించడం, వెజినల్ డిశ్చార్జ్ లో ఇబ్బంది, దురద తదితర సమస్యలు ఎదురవుతాయి. అటువంటి సమయంలో గైనకాలజిస్ట్‌తో మాట్లాడటం చాలా ముఖ్యం.

అలెర్జీ ప్రతిచర్య కారణంగా - జననేంద్రియ ప్రాంతంలో కొన్ని రకాల అలెర్జీ ఉండవచ్చు, ఇది సమస్యలను కలిగిస్తుంది. ఇది పిల్లల నుండి పెద్దల వరకు అందరికీ సంభవించవచ్చు. జననేంద్రియ ప్రాంతంలో ఇంటిమేట్ వాష్, క్రీమ్, సబ్బు లేదా సుగంధ సువాసన మొదలైన వాటిని వర్తించే ప్రయత్నం చేస్తే, అప్పుడు అలెర్జీ ప్రతిచర్య సహజంగా ఉంటుంది. ఇది కాకుండా, కొన్ని సందర్భాల్లో తడి లోదుస్తులు వేసుకోవడం, సుగంధ సబ్బులు, టైట్ సింథటిక్ బట్టలు మొదలైనవి కూడా సమస్యలను కలిగిస్తాయి.

సోరియాసిస్ కారణంగా - ఈ చర్మ పరిస్థితి జననేంద్రియ ప్రాంతంలో కూడా సంభవించవచ్చు. ఈ సమస్య వల్వా మరియు ఆసన ప్రాంతంతో పాటు తొడలలోనూ రావచ్చు.

ఏదైనా ఇతర కారణం- బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, చర్మపు పురుగులు, చర్మ క్యాన్సర్ వంటి అనేక విషయాలు ఇక్కడ జరగవచ్చు. యోని దురద చాలా కాలంగా ఉంటే, మీరు ఖచ్చితంగా వైద్య సలహా తీసుకోవాలి. చాలా సార్లు ఈ రకమైన సమస్య మెనోపాజ్ సమయంలో కూడా కనిపిస్తుంది.

**ఉపశమనం కలిగించే ఇంటి నివారణలు**

బేకింగ్ సోడా అప్లై చేయడం, లేదా సొంత వైద్యంతో లేదా కొన్ని గూగుల్ సూచించే క్రీముల, వైజనల్ వాష్ లు వంటి అనేక రకాల హోం రెమెడీస్ గూగుల్‌లో పేర్కొనబడ్డాయి. కానీ వీటిలో ఏదీ వైద్యులు ధృవీకరించలేదు. అటువంటి నివారణ ఏదైనా మీ సన్నిహిత ప్రాంతాన్ని మరింత చికాకుపెడుతుంది.

గోరువెచ్చని నీటితో సన్నిహిత ప్రాంతాన్ని ఐసింగ్ చేయడం మంచి ఇంటి నివారణగా స్త్రీ జననేంద్రియ నిపుణులు భావిస్తారు. కొన్ని సందర్భాల్లో, నీటిలో కలిపిన బెటాడిన్ వంటి క్రిమినాశక ద్రావణాన్ని కూడా వైద్యులు సిఫార్సు చేస్తారు.

లైంగికంగా చురుగ్గా ఉండే వ్యక్తులు తప్పనిసరిగా కండోమ్‌లను ఉపయోగించాలి, ఎందుకంటే దురదకు కారణం ఒక రకమైన STD అయితే, అది మీ భాగస్వామికి కూడా సంభవించవచ్చు.

ఏ రకమైన పెర్ఫ్యూమ్ ఆధారిత సబ్బును ఉపయోగించవద్దు లేదా ఇంటి నివారణలుగా వాష్ చేయవద్దు. ఇలా చేయడం వల్ల సన్నిహిత ప్రాంతం యొక్క pH స్థాయి క్షీణిస్తుంది, దాని కారణంగా సమస్య పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, మీకు అవసరం అనిపిస్తే, డాక్టర్ సూచించిన తర్వాత కొన్ని మందులను ఉపయోగించడం మరింత సౌకర్యవంతంగా ఉంటుంది.

ఎలాంటి వ్యాధి రాకుండా ఉండాలంటే మీ లక్షణాలను వైద్యుడికి చూపించడం మంచిది. మీరు ఆలోచించకుండా Googleలో అందుబాటులో ఉన్న ఏదైనా రెమెడీని ఉపయోగించడం సరైనది కాదు.

# ఈ కంపెనీ షేర్ ధర రూ.100 కంటే తక్కువే.. అయినా వాటాదారులకు డివిడెండ్, బోనస్ షేర్లు



స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయిన కంపెనీలు వివిధ రూపాల్లో తమ వాటాదారులకు లాభాలను పంచుతాయి. డివిడెండ్‌ల రూపంలో డబ్బు లేదా అదనంగా షేర్‌లను అందిస్తాయి. కొన్ని రోజుల్లో థింకింక్ పిక్చర్స్ లిమిటెడ్ (%ఢ్టజఅఅఎఅఎ్రాఅఙ్బతీవఓ శ్ా%) డైరెక్టర్ల బోర్డు మధ్యంతర డివిడెండ్, బోనస్ షేర్లు, స్టాక్ స్ప్లిట్ ప్రతిపాదనను పరిశీలించి ఆమోదించబోతోంది. బోర్డ్ మీటింగ్ ఎజెండాను అప్‌డేట్ చేస్తున్న నేపథ్యంలో, ఈ స్మాల్ క్యాప్ కంపెనీ ఈ ప్రతిపాదన గురించి భారత స్టాక్ మార్కెట్ ఎక్స్ఛేంజీలకు తెలియజేసింది.

**రూ.3 మాత్రమే ..**

థింకింక్ పిక్చర్స్ లిమిటెడ్ కంపెనీ బోర్డు సమావేశం 2024 మార్చి 1న నిర్వహించనున్నారు. అర్హత గల షేర్‌హోల్డర్‌లకు ఒక్కో షేరుకు రూ.3 చొప్పున డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించినట్లు కంపెనీ ప్రకటించింది. ఫైలింగ్‌లో పేర్కొన్న కీలక అంశాల గురించి తెలుసుకుందాం.

**థింక్ పిక్చర్ అప్‌డేట్**

థింకింక్ పిక్చర్స్ లిమిటెడ్ ఒక స్మాల్-క్యాప్ కంపెనీ. ఈ సంస్థ తాజా ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో మంచి వృద్ధి కనబర్చింది. %ాజుదీ×% (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 రెగ్యులేషన్ 30 ప్రకారం.. కంపెనీ రాబోయే బోర్డ్ మీటింగ్ గురించి షేర్‌హోల్డర్‌లకు తెలియజేసింది. 2024న మార్చి 1న శుక్రవారం కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో బోర్డ్ మీటింగ్ జరగనుంది. ఈ సమావేశంలో థింక్‌కింక్ పిక్చర్స్ లిమిటెడ్‌కు సంబంధించిన కీలకమైన విషయాలను బోర్డు డైరెక్టర్లు చర్చించే అవకాశం ఉంది. రూ.100 కంటే తక్కువ ఉన్న స్మాల్ క్యాప్ స్టాక్ మీటింగ్ ఎజెండాలో కీలక అంశాలు కొన్ని ఉన్నాయి.

**డివిడెండ్ డిక్లరేషన్**

ప్రతిపాదిత కార్యక్రమాలు థింక్‌కింక్ పిక్చర్స్ లిమిటెడ్ బలమైన ఆర్థిక పనితీరు, వాటాదారుల విలువను పెంచడంలో అంకిత భావాన్ని ప్రతిబింబిస్తాయి. ప్రత్యేకించి డివిడెండ్ డిక్లరేషన్ కంపెనీ లాభదాయకతను హైలైట్ చేస్తూ, వాటాదారులకు ప్రత్యక్ష ప్రయోజనంగా ఉపయోగపడుతుంది. ఒక్కో షేరుకు రూ.3 వరకు డివిడెండ్ ప్రకటించడాన్ని బోర్డు పరిశీలిస్తుంది. పెట్టుబడిదారులు, వాటాదారులు 2024 మార్చి 1న బోర్డ్ మీటింగ్ తర్వాత మరిన్ని అప్‌డేట్‌లను ఆశించవచ్చు.


**స్టాక్ స్ప్లిట్**

కంపెనీ ఈక్విటీ షేర్‌లను ఒక్కొక్కటి రూ.5 ఫేస్ వ్యాల్యూతో సబ్ డివిజన్ చేయడం లక్ష్యంగా స్టాక్ స్ప్లిట్‌ను పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ ప్రతిపాదన, షేర్ హోల్డర్, రెగ్యులేటరీ ఆమోదాలకు లోబడి, ఒక్కో షేరుకు మార్కెట్ ధరను తగ్గించడం ద్వారా చిన్న పెట్టుబడిదారులకు యాక్సెసబిలిటీని పెంచడానికి ప్రయత్నిస్తుంది.

**బోనస్ షేర్‌లు**

కంపెనీ ప్రస్తుత వాటాదారులకు బోనస్ షేర్లను జారీ చేయడాన్ని కూడా బోర్డు పరిగణనలోకి తీసుకుంటుంది. అవసరమైన ఆమోదాలకు లోబడి ఈ నిర్ణయం ఉంటుంది. షేర్‌హోల్డర్లకు బోనస్ షేర్లను జారీ చేయడం, వారి నిరంతర మద్దతుకు రివార్డ్ ఇవ్వడం, కంపెనీ ఈక్విటీ బేస్‌ను పెంచడంపై చర్చలు జరుగుతాయి. అదనపు పెట్టుబడి లేకుండా వాటాదారులకు వాటాలను పెంచడం లక్ష్యంగా బోనస్ ఇషక్యు చేస్తున్నట్లు ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీ తెలిపింది.

# తగ్గిన బంగారం, వెండి ధరలు..



ఇండియాలో భారీగా బంగారం పెరుగుతున్న సమయంలో బంగారం కొనుగోలు చేసేటువంటి మగువలకు గుడ్ న్యూస్ అందింది. నిన్న స్థిరంగా ఉన్న బంగారం ధరలు ఇవాళ కూడా కాస్త తగ్గాయి. బంగారం గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. బంగారం%ెూ%ప్రపంచంలోనే అత్యంత విలువైన వస్తువు. ఇక మన దేశంలో అయితే.. దీనికి ఉన్న డిమాండ్ మరీ ఎక్కువే. ఏ చిన్న పండగ జరిగినా%ెూ% బంగారం, వెండి కొనుగోలు చేయడానికి మహిళలు చాలా ఆసక్తి చూపుతారు. ఇది ఇలా ఉండగా తాజాగా బంగారం ధరలు భారీగా తగ్గాయి. హైదరాబాద్ నగరంలో బంగారం ధరల వివరాల్లోకి వెళితే%ెూ% హైదరాబాద్ మార్కెట్ లో ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 10 తగ్గి, రూ. 62, 720 గా నమోదు కాగా.. అదే సమయం లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 10 తగ్గి, రూ. 57, 490 గా పలుకుతుంది. ఇక వెండి ధరలు కూడా కాస్త తగ్గుదల నమోదు అయ్యాయి. దీంతో కేజీ వెండి ధర రూ. 100 తగ్గి రూ. 76, 400 గా నమోదు అయింది.

# రిలయన్స్ జియో నుంచి చౌకైన రీఛార్జ్ ప్లాన్..




టెలికాం పరిశ్రమలో పెరుగుతున్న పోటీ మధ్య, కంపెనీలు తమ వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకోవడం ద్వారా కొత్త ప్లాన్‌లతో వస్తున్నాయి. రిలయన్స్ జియో నుంచి రకరకాల ప్లాన్స్ అందుబాటులోకి వస్తున్నాయి. మీరు కూడా జియో కస్టమర్ అయితే జియో మీ కోసం ఒక గొప్ప ప్లాన్‌తో ముందుకు వచ్చింది. ఈ జియో ప్లాన్ ధర రూ. 249, అయితే ఈ రీఛార్జ్‌లో అనేక ఇతర ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి. రూ. 249 ప్లాన్ జియో చౌకైన ప్లాన్‌లలో ఒకటిగా పరిగణించబడుతుంది. జియో ఈ ప్లాన్‌లో, కస్టమర్‌లు ఎక్కువ డేటా, ఉచిత వాయిస్ కాల్‌లు, ఎస్ఎంఎస్ ప్రయోజనాలను పొందుతారు. రూ.249 ప్లాన్‌లో 5%+% ఫోన్‌లు ఉన్న కస్టమర్‌లు కూడా ఉచిత డేటాను పొందుతున్నారు. రిలయన్స్ జియో యొక్క రూ.249 ప్లాన్ 23 రోజుల చెల్లుబాటును కలిగి ఉంది. జియో రూ.249 ప్లాన్ వినియోగదారులకు రోజుకు 2 GB డేటాను అందిస్తుంది. అంటే కస్టమర్లకు మొత్తం 46 జీబీ డేటా లభిస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో అపరిమిత వాయిస్ కాల్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. జియో యొక్క ఈ ప్లాన్‌లో లోకల్, ఎస్టీడీ, రోమింగ్ కాల్‌లు కూడా ఉచితంగా లభిస్తాయి. జియో ప్లాన్ రోజుకు 100 ఎస్ఎంఎస్‌ల ప్రయోజనంతో వస్తుంది.

# జూన్ 4 నుంచి 'గూగుల్ పే' బంద్!..




ఆన్‌లైన్ పేమెంట్? యాప్‌లలో అత్యంత ప్రజాదరణ పొందిన 'గూగుల్ పే' (Google Pay) చాలా దేశాల్లో తన కార్యకలాపాలను నిర్వహిస్తోంది. అయితే 2024 జూన్ 4 నుంచి అమెరికాలో గూగుల్ పే సేవలు నిలిపివేసేందుకు గూగుల్ సిద్ధమవుతోంది. అమెరికాలో ఎక్కువమంది గూగుల్ పే కంటే 'గూగుల్ వాలెట్' ఉపయోగిస్తున్న కారణంగా కంపెనీ ఈ నిర్ణయం తీసుకుంది. గూగుల్ వాలెట్ ద్వారా పేమెంట్ కార్డులను యాడ్ చేసుకోవచ్చు. ఇలా చేసుకున్న తరువాత షాపింగ్ లేదా ఇతరత్రా ఆన్?లైన్? పేమెంట్ చేసేటప్పుడు ట్యాప్ అండ్ పే పద్ధతిలో పని సులభంగా పూర్తయిపోతుంది.



ఆరోగ్యంగా ఉండాలంటే...

# స్నాక్స్‌గా బాదం..

- ❖ భోజనానికి, భోజనానికి మధ్య స్నాక్స్‌గా బాదం గింజలు తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి. శరీరానికి అవసరమైన పోషకాలు అందడంతోపాటు కొవ్వు తగ్గుతుంది. షుగర్ నియంత్రణలో ఉంటుంది.
- ❖ భోజనానికి, భోజనానికి మధ్య స్నాక్స్‌గా బాదం గింజలు తింటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు మీ సొంతం అవుతాయి.
- ❖ శరీరానికి అవసరమైన పోషకాలు అందడంతోపాటు కొవ్వు తగ్గుతుంది.
- ❖ షుగర్ నియంత్రణలో ఉంటుంది.
- ❖ బాదం ఆరోగ్యానికి మేలు చేస్తుందనే సంగతి తెలిసిందే. రోజూ క్రమం తప్పకుండా బాదం గింజలు తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. స్నాక్స్‌గా వీటిని తీసుకోవడం బెస్ట్ ఛాయిస్ అని న్యూట్రిషియనిస్టులు చెబుతున్నారు. వీటిలో విటమిన్‌ఇ, కాల్షియం, శరీరానికి మేలు చేసే కొవ్వులు, పీచు పదార్థాలు, రైబోఫ్లోవిన్, మాంగనీస్, కాపర్ కూడా ఎక్కువ మోతాదులో ఉంటాయి.
- ❖ రోజూ గుప్పెడు (దాదాపు 23) బాదం గింజలను స్నాక్స్‌గా తీసుకుంటే.. 161 కెలోరీల శక్తి శరీరానికి అందుతుంది. 2.5 గ్రాముల కార్బోహైడ్రేట్స్ అందుతాయి. వీటిలో మోనోశాచ్యురేటెడ్ ఫ్యాట్స్, ఫైబర్, ప్రొటీన్లు, ముఖ్య పోషకాలు ఉంటాయి.



- ❖ బాదం గింజలు యాంటీ ఆక్సిడెంట్లు. కణాలు దెబ్బతినకుండా ఇవి కాపాడతాయి. కణాలు దెబ్బతినడం ద్వారా త్వరగా వృద్ధాప్యం దరి చేరడంతోపాటు జబ్బుల బారిన పడతారు. స్మోకింగ్ చేసేవారు బాదం గింజలు తింటే ఆక్సిడేటివ్ స్ట్రెస్ తగ్గుతుంది.
- ❖ బాదంలో విటమిన్‌ఇ అధిక మోతాదులో ఉంటుంది. గుండె జబ్బులు, కేన్సర్, అల్జీమర్స్ ముప్పు తగ్గడానికి.. విటమిన్‌ఇ ఎక్కువగా తీసుకోవడానికి మధ్య సంబంధం ఉందని పరిశోధనల్లో తేలింది.

శాకాహారం తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలున్నాయి. కేన్సర్ లాంటి రోగాలకు దూరంగా ఉండటతోపాటు.. బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చు.

శాకాహారం ఆరోగ్యానికి ఎంతో మంచిది. మాంసంతో పోలిస్తే.. వెజిటేరియన్ ఫుడ్ త్వరగా జీర్ణం అవుతుంది. అదీగాక జీవ హింస పాపం అని మనం భావిస్తుంటాం. మాంసం వినియోగం పెరిగే కొద్దీ వనరుల వాడకం ఎక్కువవుతుంది. కాబట్టి చాలా మంది ఇప్పుడు వెజిటేరియన్లుగా మారిపోతున్నారు. విదేశాల్లోనూ యువత శాకాహారానికి ఓటేస్తున్నారు.

# వెజ్ ఫుడ్డే వెరీ గుడ్డు

## కేన్సర్‌కు చెక్.. బీపీ, షుగర్ కంట్రోల్‌లో!



**హృదయం పదిలం..**

శాకాహారం వల్ల మీ గుండె పదిలంగా ఉంటుంది. హృదయ సంబంధ సమస్యలు దూరంగా ఉంటాయి. వెజిటేరియన్ ఫుడ్ బీపీని తగ్గిస్తుంది. హార్ట్ ఎటాక్ వచ్చే ముప్పును తగ్గిస్తుంది. బీన్స్, కూరగాయలు, పప్పులు, బఠాణీలు తీసుకోవడం వల్ల శరీరానికి పొటాషియం, ఫైబర్, ఐరన్ సమృద్ధిగా అందుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి శాకాహారం బెస్ట్ ఆప్షన్. వయసు పెరిగే కొద్దీ వచ్చే అనారోగ్యం, జీర్ణ సంబంధ సమస్యలను తగ్గించడానికి వెజిటేరియన్ ఫుడ్ ఉపయోగపడుతుంది.

కొందరికి మాంసాహారం అంటే తెగ ఇష్టం. ఇలాంటి వారికి ముక్కలేనిదే ముద్ద దిగదు. మరి కొందరికేమో శాకాహారమే ముద్దు. మాసం వాసనొస్తేనే వీరికి వాంతికొస్తుంది. ఇంతకూ మాంసాహారం మంచిదా? లేదంటే శాకాహారమా? అని చాలా మంది కన్ఫ్యూజ్ అవుతుంటారు. మాంసాహారంలో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి నాన్ వెజ్ తప్పకుండా తీసుకోవాలని అనుకుంటారు.

**కేన్సర్‌కి చెక్..**

మాంసాహారులతో పోలిస్తే శాకాహారుల్లో కేన్సర్ బారిన పడే ముప్పు 40 శాతం తక్కువట. శాకాహారంలో ఉండే ఫైబర్, విటమిన్లు, ఫైటోకెమికల్స్ కేన్సర్ రాకుండా అడ్డుకుంటాయి. వెజిటేరియన్లలో కేన్సర్ కణాలతో పోరాడేందుకు ప్రత్యేకంగా తెల్ల రక్త కణాలు ఉంటాయట.

**కండరాలకు మంచిది..**

ఆరోగ్యంగా ఉండటానికి శరీరంలో మంచి బ్యాక్టీరియా ఉండటం అవసరమనే సంగతి తెలిసిందే. రోగనిరోధక వ్యవస్థ మెరుగ్గా పని చేయడానికి ఇది అవసరం. శాకాహారం కండరాల్లో ఉండే మంచి బ్యాక్టీరియాపై సానుకూల ప్రభావం చూపుతుంది. కూరగాయలు, ఆకుకూరలతోపాటు పెరుగు తినడం వల్ల ఉదర సంబంధ సమస్యలు దూరమవుతాయి. శాకాహారంతో చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది.

**డయాబెటిస్ కంట్రోల్‌లో..**

ప్రపంచాన్ని భయపెడుతున్న సమస్య డయాబెటిస్. 40 ఏళ్లు దాటిన వారిలో ఎక్కువ మంది షుగర్ వ్యాధి బారిన పడుతున్నారు. రోజూ ఎక్సర్‌సైజ్ చేస్తూ.. తక్కువ ఫ్యాట్ ఉండే వెజిటేరియన్ డైట్ తీసుకోవడం వల్ల డయాబెటిస్‌ను నియంత్రించొచ్చు. ఒక్కోసారి డయాబెటిస్‌ను తగ్గించొచ్చు కూడా. కార్బోహైడ్రేట్లు, పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఇన్సులిన్ ఉత్పత్తి మెరుగవుతుంది. శాకాహారంతో డయాబెటిస్ రోగులు గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించుకోవచ్చు. మాంసం తరచుగా తినే వారు టైప్2 డయాబెటిస్ బారిన పడే ముప్పు అధికం.

**మంచి మూడ్..**

శాకాహారం తీసుకునే వారిలో మూడ్ బాగుంటుంది. మానసికంగా ఆరోగ్యంగా ఉంటారు. మాంసాహారంలో ఉండే అరాకిడోనిక్ యాసిడ్ మూడ్‌ను డిస్ట్రబ్ చేస్తుంది. మాంసం, చేపలు, గుడ్లను దూరం పెట్టడం వల్ల మూడ్ బాగుంటుందని బెనెడిక్టైన్ యూనివర్సిటీ పరిశోధనలో వెల్లడైంది.

**నో సైడ్ ఎఫెక్ట్స్:**

శాకాహారం తీసుకోవడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. వెజ్ డైట్‌లో విటమిన్ బి12, విటమిన్ డి లోపిస్తుందని చాలా మంది భావిస్తుంటారు. పండ్లు, కూరగాయలు తీసుకోవడం వల్ల విటమిన్ బి12 లోపాన్ని నివారించొచ్చు.

బొప్పాయితో బరువు తగ్గండి..

# అందం పెంచుకోండి!

**మన దగ్గర విరివిగా లభించే పండ్లలో బొప్పాయి ఒకటి. చౌకగా లభించే ఈ పండులో విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండ్లను రోజూ తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు.**

- మన దగ్గర విరివిగా లభించే పండ్లలో బొప్పాయి ఒకటి.
- చౌకగా లభించే ఈ పండులో విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి.
- ఈ పండ్లను రోజూ తినడం వల్ల బోలెడు ఆరోగ్య ప్రయోజనాలను సొంతం చేసుకోవచ్చు.



పల్లెటూళ్లలో దాదాపు ప్రతి ఇంట్లో బొప్పాయి చెట్లు ఉంటాయి. వీటి పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇంగ్లిష్‌లో 'ఫ్రూట్ ఆఫ్ ఏంజెల్స్'గా పిలిచే బొప్పాయిలో శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. బొప్పాయిలో కేరోటిన్స్, ఫ్లేవనాయిడ్స్, విటమిన్ సి, విటమిన్ కె అధిక మోతాదులో ఉంటాయి. పీచు పదార్థం, మెగ్నీషియం కూడా విరివిగా లభిస్తాయి. బొప్పాయి వల్ల లభించే ప్రయోజనాలేంటో చూద్దాం..

**జీర్ణక్రియ మెరుగవుతుంది:**

జీర్ణ సంబంధ సమస్యలు ఉన్నవారికి బొప్పాయి తినడం ప్రయోజనకరం. వీటిలో అల్సర్లను తగ్గించే గుణాలుంటాయి. ఇందులో ఉండే పపైన్ అనే ఎంజైమ్ జీర్ణశక్తిని పెంపొందిస్తుంది. మలబద్ధకాన్ని బొప్పాయి నివారిస్తుంది.

**బరువు తగ్గడం**

బరువు తగ్గాలనుకుంటున్న వారికి బొప్పాయి మంచి ఆహారం. ఇందులో పీచుపదార్థాలు అధికంగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. బొప్పాయి ఆకలిని నియంత్రిస్తుంది. ఎక్కువ సేపు కడుపు నిండిన భావన కలిగిస్తుంది. కాబట్టి త్వరగా బరువు తగ్గుతారు.

**మంటను తగ్గిస్తుంది**

ఇందులోని పపైన్, కిమోపపైన్ ఎంజైమ్‌లు కడుపులో మంటను తగ్గిస్తాయి. గాయాలను కూడా త్వరగా మానేలా చేస్తాయి.

**రోగనిరోధక శక్తి పెరుగుతుంది:**

రోగనిరోధక వ్యవస్థ సరిగా పని చేయడం కోసం విటమిన్‌ఎ, విటమిన్‌సి అవసరం. బొప్పాయిలో ఉండే ఈ విటమిన్లు ఇమ్యూనిటీని పెంచుతాయి. జలుబు, ఫ్లూ రాకుండా బొప్పాయి అడ్డుకుంటుంది.

**కంటి చూపు తగ్గకుండా..**

రోజూ బొప్పాయి తినడం వల్ల కంటి చూపు తగ్గకుండా ఉంటుంది. ఇందులో ల్యూటిన్, జియాక్సాన్థిన్, క్రిప్టాక్సాన్థిన్ అనే ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి సంరక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ వల్ల త్వరగా వయసు మీద బడటంతోపాటు జబ్బుల బారిన పడే ప్రమాదం ఉంది.

**కేన్సర్‌తో పోరాడుతుంది..**

పెద్ద పేగు, ప్రొస్టేట్ కేన్సర్లను తగ్గించే గుణం బొప్పాయికి ఉంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్లు, ఫైటోన్యూట్రియెంట్స్ ఉండటమే దీనికి కారణం.

**చర్మానికి..**

చర్మ సంరక్షణకు బొప్పాయి ఎంతో ఉత్తమం. దీన్ని చర్మానికి రాసుకుంటే.. పపైన్ అనే ఎంజైమ్ వల్ల శరీరం కాంతివంతం అవుతుంది. మొటిమలు తగ్గుముఖం పడతాయి. చర్మం ముడతలు పడకుండా ఉంటుంది.

## ఆహార అలవాట్లతో డయాబెటిస్ ముప్పు..

భారతీయులను డయాబెటిస్ ముప్పు భయపెడుతోంది. 3040 ఏళ్ల వయస్కులు కూడా షుగర్ వ్యాధి బారిన పడుతున్నారు. కదలకుండా గంటల తరబడి కూర్చోవడం, ఒబేసిటీ, ఒత్తిడి, ఆహార అలవాట్లు, నిద్ర లేమి మొదలైనవి డయాబెటిస్ బారిన పడటానికి ప్రధాన కారణాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నోయిడాలో ఉత్తర ప్రదేశ్ డయాబెటిస్ అసోసియేషన్ 17వ సదస్సు నిర్వహించారు. ఇందులో దేశ రాజధాని ప్రాంతం, ఉత్తర ప్రదేశ్ నుంచి 500 మందికిపైగా డాక్టర్లు పాల్గొన్నారు.

'గత కొన్నేళ్లుగా డయాబెటిస్ బారిన పడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. భారత్ ప్రపంచ డయాబెటిస్ రాజధానిగా మారుతోంది' అని ఈ సదస్సు ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ అమిత్ గుప్తా తెలిపారు. కదలకుండా కూర్చోవడం, ఒత్తిడి పెరగడం, సరిగా నిద్రించకపోవడం, ఆహారం అలవాట్లు డయాబెటిస్‌కు దారి తీస్తున్నాయన్నారు.

శరీరం ఇన్సులిన్ స్థాయిలను నియంత్రణలో ఉంచలేకపోవడం వల్ల కణాలు దెబ్బతినడం, అవయవాలు విఫలమవడం లాంటి పరిస్థితి తలెత్తుతుందని డాక్టర్ ఆర్‌ఆర్ సింగ్, అమితేష్ అగర్వాల్ తెలిపారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం డయాబెటిస్ భారత్‌కు ఛాలెంజ్‌గా మారుతోంది. మనదేశంలో డయాబెటిస్ సోకిన వారిలో 8.7 శాతం మంది 2030 ఏళ్ల మధ్య వయస్కులే కావడం ఆందోళన కలిగిస్తోంది. పట్టణీకరణ, కూర్చొనే చేసే ఉద్యోగాలు, అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, పొగాకు వాడకం, ఆయుర్దాయం పెరగడం లాంటివి డయాబెటిస్, ఇతర వ్యాధులు పెరగడానికి కారణం అవుతున్నాయని డబ్ల్యూహెచ్‌వో రిపోర్ట్ వెల్లడించింది.

# పబ్‌జీతో మానసిక సమస్యలు?

– పబ్‌జీ అంటే 'ప్లేయర్ అన్‌నోన్స్ బ్యాటిల్ గ్రౌండ్' (PubG) అని అర్థం. దక్షిణ కొరియాలోని ఓ గేమింగ్ సంస్థ ఈ మల్టీ ప్లేయర్ గేమింగ్ యాప్‌ను రూపొందించింది.

– ప్రపంచవ్యాప్తంగా 20 కోట్ల మంది ఈ ఆట ఆడుతున్నారని, ఇందులో సుమారు 4 కోట్ల మంది నిత్యం యాక్టివ్‌గా ఉంటున్నారని తెలిసింది.

పిల్లలను, యువతను బానిసలుగా చేసుకుంటున్న మరో ఆట 'పబ్‌జీ'. ఈ గేమ్ ఆడుతున్న వ్యక్తులు.. ఇప్పుడు పిచ్చివాళ్లలా ప్రవర్తిస్తున్నారు. అంతేకాదు, డిస్టబ్ చేస్తే హత్యలూ చేస్తున్నారు. ఇంతకీ ఈ ఆట ఏమిటీ? దీన్ని ఎందుకు బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు?

మొన్నటి వరకు పోకేమాన్ అంటూ రోడ్డున పడ్డ యువత.. ఆ తర్వాత బ్లూవేల్‌కు బానిసలై ఆత్మహత్యలు చేసుకోవడం మొదలుపెట్టారు. నెమ్మదిగా దాని పీడ వదిలింది కదా అనుకుంటే.. మొమో సూసైడ్ ఛాలెంజ్ మరోసారి వణికించింది. తాజాగా 'పబ్‌జీ' అంటూ వచ్చిన మరో గేమ్.. యువతను బానిసలుగా చేసుకుంటోంది.

ఇటీవల ఈ గేమ్ ఆడొద్దని చెప్పినందుకు ఢిల్లీలో ఓ యువకుడు తన సోదరిని కత్తితో పొడిచి చంపాడంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో 'పబ్‌జీ' గేమ్‌పై సర్వత్రా చర్చ జరుగుతోంది. అంతేకాదు, ఈ గేమ్ తమ పిల్లలను బానిసలుగా చేసుకుంటుందంటూ పెద్దలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ 'పబ్‌జీ' అంటే ఏమిటీ? దీనికి యువత ఎందుకు బానిసలవుతున్నారు. దీనివల్ల కలిగే ప్రమాదం ఏమిటీ?

**'పబ్‌జీ' అంటే?:**

పబ్‌జీ అంటే 'ప్లేయర్ అన్‌నోన్స్ బ్యాటిల్ గ్రౌండ్' (PubG) అని అర్థం. దక్షిణ కొరియాలోని ఓ గేమింగ్ సంస్థ ఈ మల్టీ ప్లేయర్ గేమింగ్ యాప్‌ను రూపొందించింది. ఈ గేమ్ ఆడాలంటే ముందుగా పబ్‌జీ యాప్‌ను మొబైల్‌లోకి డౌన్లోడ్ చేసుకోవాలి. డౌన్లోడ్ తర్వాత ఐడీ లభిస్తుంది. అయితే, ఈ ఆటను సింగిల్‌గా కాకుండా జట్టుగా ఆడితేనే మజా ఉంటుంది. దీంతో కొంతమంది టీమ్‌లుగా ఏర్పడి మరీ ఈ గేమ్ ఆడుతున్నారు. ఈ గేమ్ ఆడే వ్యక్తి.. ఆ ఆటలో సైనికులుగా మారిపోతారు. ఆ తర్వాత వందకు పైగా శత్రువులతో పోరాడాల్సి ఉంటుంది. ఒకసారి ఆట మొదలైందంటే.. యుద్ధంలో ఉన్నట్లే. అప్రమత్తంగా లేకపోతే శత్రువులు చంపేస్తారు. దీంతో ఈ ఆట ఆడేవారు పరిసరాలను మరిచిపోయి అందులో లీనమైపోతారు. ఈ ఆట పీసీ, ఎక్స్‌బాక్స్ వన్, ఐఓఎస్, ఆండ్రాయిడ్ ఫోన్లల్లో అందుబాటులో ఉంది.



ఈ ఆటలో లీనమైతే మళ్లీ బయటకు రావడం కష్టమే. పైగా గ్రూప్‌తో కలిసి ఆడినప్పుడు మరింత ఆసక్తికరంగా ఉంటుంది. ఈ ఆట ఆడేవారు తమని తాము సైనికులుగా భావిస్తారు. అందులో శత్రువుల నుంచి తప్పించుకోడానికి బంకర్లు కూడా ఉంటాయి. బాంబులు, గన్‌లు ఇలా రకరకాల ఆయుధాలు ఉంటాయి. యుద్ధంలో గాయపడితే చికిత్స కోసం మెడికల్ కిట్ కూడా ఉంటుంది. ఇది గ్రూప్ వాయిస్ గేమ్ కావడంతో ఆ ఆటలో యుద్ధం చేస్తుంది తామే అనే అనుభవం ఏర్పడుతుంది. బైకులు, కార్లు, బోట్లలో తిరుగుతూ దాడులు చేస్తారు. అలా ఆ నూరు మందిలో ప్రాణాలతో మిగిలే వారే విజేతలుగా నిలుస్తారు. ఈ ఆటలో ఒక్కసారి చనిపోతే గేమ్ పూర్తయినట్లే. అయితే, యుద్ధంలో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో చాలామంది పదే పదే ఈ ఆటను ఆడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 20 కోట్ల మంది ఈ ఆట ఆడుతున్నారని, ఇందులో సుమారు 4 కోట్ల మంది నిత్యం యాక్టివ్‌గా ఉంటున్నారని తెలిసింది. ఇటీవల జమ్మూలో ఓ ఫిట్‌నెస్ ట్రైనర్ పబ్‌జీకి బానిసై పిచ్చివాడై పోయాడు. అతన్ని అతను గాయపరుచుకున్నాడు. దీంతో అక్కడి ప్రభుత్వం పబ్‌జీని నిషేధించింది.

## పిచ్చికి పరాకాష్ట ఈ ఆట!

**పబ్‌జీతో వస్తున్న సమస్యలేమిటీ?:**

ఈ ఆట ఆడుతున్న సమయంలో వారు ఎవరినీ పట్టించుకోరు. గేమ్ నుంచి దృష్టి మరిల్చితే శత్రువుల చంపేస్తారనే భయంతో పరిసరాలను మరిచిపోతున్నారు. ఆ సమయంలో ఎవరైనా ఫోన్ చేసినా, పిలిచినా పట్టించుకోరు. ఎవరైనా డిస్టబ్ చేస్తే అసహనం ప్రదర్శిస్తారు. కొంతమంది కోపంతో ఊగిపోతారు. ఈ ఆటకు బానిసలైన యువత నిద్రలేమి, కంటి సమస్యలతో బాధపడతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఒకే చోట కూర్చొని ఉండటం వల్ల నరాల సంబంధిత వ్యాధులకు గురవ్వుతున్నారు. కోపం, చిరాకు, హింసాత్మక ప్రవర్తన అలవడుతోందని, చదువులో ఏకాగ్రత లోపిస్తోంది.



**ఇండియాకు పాకిన జాడ్యం:**

ఈ ఆట ఇప్పుడు ఇండియాకూ పాకింది. రోజుకు 8 నుంచి 10 గంటలు ఆడడం వల్ల జీవితంలో అన్ని పనులను వదులుకునే స్థాయికి వస్తున్నారు. దీంతో కొన్ని రాష్ట్రాలు ఈ గేమ్‌పై నిషేదం విధించాయి. తాజాగా గుజరాత్ ప్రభుత్వం స్కూళ్లలో ఈ ఆటను నిషేధిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. విద్యార్థులను స్కూళ్లకు స్మార్ట్ ఫోన్లు తీసుకెళ్లరాదని ఆదేశించింది. వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీఐటీ) సైతం ఈ గేమ్‌పై నిషేదం విధించింది. మహారాష్ట్ర హైకోర్ట్ కూడా ఈ గేమ్‌ను నిషేదించింది. దేశవ్యాప్తంగా ఈ గేమ్‌పై నిషేదం విధించాలని, ఆ ఆట సర్వర్ లింక్‌లను తొలగించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



# బ్లాక్ ఎందుకు ధరించాలి?..

ఫ్యాషన్‌లో అశుభమన్న మాటకు తావులేదంటున్న డిజైనర్లు
ధరించడంలో కాస్త మెలకువ పాటిస్తే మీరే ఫ్యాషన్ ఐకాన్ అంటూ సూచన

బ్లాక్ (నలుపు) అశుభానికి చిహ్నంగా భావించే వారెందరో.. ఫ్యాషన్ ప్రియులు మాత్రం ఎవర్‌గ్రీన్ కలర్స్‌లో ఒకటిగా దీనికి ప్రత్యేక స్థానమే ఇస్తుంటారు. ఈ కలర్ ఎలాంటి వారికైనా కొత్తందాలను అందిస్తుందన్నది డిజైనర్ల మాట. క్యాజువల్ మొదలు పార్టీ డ్రెస్సింగ్, వెడ్డింగ్స్‌లో అక్కడక్కడా ఈ నలుపందాలు కనిపిస్తుంటాయి.

**హైదరాబాద్:** అంతర్జాతీయ ధోరణుల కారణంగా ఫ్యాషన్‌లో తప్పనిసరి రంగుగా బ్లాక్ చేరింది. వేడుకలలో బ్లాక్‌కు అసలు స్థానం లేదన్నది సత్యం కానీ పలువురు సినీతారలు మొదలుకుని సోషలైట్స్ వరకూ వేడుకలు, సంప్రదాయ పండుగలలో ఆ రంగు వస్త్రాలను సౌకర్యవంతంగా ధరిస్తున్నారు. ఎందుకలా అని అంటే, బ్లాక్ డ్రెస్‌కు డిజైన్ పరంగా పెద్దగా కష్టపడాల్సిన అవసరం ఉండదు. పైగా కాంబినేషన్‌గా బ్లాక్ చాలా వరకూ కలర్స్‌తో సులువుగా కలిసిపోతుంది. బ్లాక్ డ్రెస్‌పై కొద్దిగా ఎంబ్రాయిడరీ వర్క్ చేసినా చాలు.. అందంగా కనిపిస్తుంది... పైగా పదిమందిలో సైతం ప్రత్యేకంగా కనిపించవచ్చు. ఈ కారణాలే బ్లాక్‌ను ఇప్పుడు అభిమాన కలర్‌గా మారుస్తున్నాయని డిజైనర్ హరీష్ అన్నారు.

### బ్లాక్ ఎందుకు ధరించాలంటే..

ఫ్యాషన్‌లో రంగులకు ఓ గుర్తింపు ఉంది. నమ్మకాల పరంగానూ వీటికి అధికప్రాధాన్యతే ఉంది. బ్రౌన్ కలర్ నమ్మకానికి ప్రతీకగా, ఎర్తీ కలర్‌గా చెబితే, వైట్‌ను శుభ్రతకు ప్రతీకగా చెబుతారు. కానీ బ్లాక్‌కు అలాంటి గుర్తింపేమీ లేదు. అయినప్పటికీ దీనికి ఫ్యాషన్‌లో ప్రత్యేకస్థానముంది. ఎందుకూ అంటే ఇది మీ మొహం మీద మాత్రమే ఎదుటి వారి చూపు పడేలా చేస్తుందంటున్నారు డిజైనర్లు. మరీముఖ్యంగా సినీతారలు, బిజినెస్ టైకూన్స్ ప్రత్యేక సందర్భాలలో బ్లాక్ ధరించడానికి కారణమిదే అని కూడా చెబుతున్నారు. ఇదే విషయమై డిజైనర్ అర్షియా మాట్లాడుతూ బ్లాక్ ధరించడానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదు. దాదాపుగా అన్ని రంగులతోనూ ఇది బాగుంటుంది. ఎలాంటి స్కిన్‌టోన్‌పై అయినా ఇది బాగుంటుంది. సీజన్‌లతో సంబంధం ఉండదు సరికదా ఎలాంటి యాక్ససరీస్ ధరించినా అవి మరింతగా అందంగా కనబడతాయి.. అనిఅన్నారు.

### బ్లాక్ షర్ట్ ఎలా ధరించాలంటే..

బ్లాక్ షర్ట్‌ను ఎలా పడితే అలా ధరించొచ్చు అనుకుంటే పొరబడినట్లే అని అంటున్నారు హరీష్. కొద్దిపాటి మెలకువలు పాటించాల్సిందేనని ఆయన చెబుతూ పలు సూచనలు చేశారు. అవేమిటంటే..

- ప్రతిరోజూ ఉద్యోగానికి వెళ్తూ వైట్స్ లేదంటే పేస్టల్ కలర్స్.. వాటికి కాంబినేషన్స్ ఎంచుకోవడం కష్టమనుకుంటే సింపుల్‌గా బ్లాక్ షర్ట్ ధరించొచ్చు. కాకపోతే మనం చేసే ఉద్యోగం కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఐటీ రంగంలో ఇది పెద్ద ఇబ్బంది కాకపోవచ్చు. అలాగని బ్లాక్ షర్ట్, నేవీబ్లూ ట్రౌజర్స్ ధరిస్తే కౌబాయ్‌లా ఉంటారు.
- బ్లాక్ కాంబినేషన్‌గా థిక్ కలర్స్ ఉంటే బాగుంటుంది. అదీ ఫుల్ బ్లాక్ అయితే మీ సహచరులు మీపై అధిక శ్రద్ధ చూపేందుకు ఎక్కువ అవకాశముంటుంది. ఔట్‌ఫిట్ ఎప్పుడూ కూడా సింపుల్‌గా ఉండాలి.
- చాలామంది బ్లాక్ షర్ట్ ధరించి జీన్స్ ఫ్యాంట్ వేస్తారు. క్యాజువల్ డిజైన్‌గా బాగానేఉంటుంది కానీ అన్ని సందర్భాలలోనూ ఇది బాగోదు. అలాకాకుండా ఉండాలంటే స్కిన్నీ జీన్స్‌తో ధరిస్తే బెటర్. స్కిన్నీ జీన్స్‌మనకు పడదనుకుంటే స్లిమ్ ఫిట్టింగ్ చినోస్ అయినా బాగానే ఉంటాయి. ఇంకాస్త వెరైటీ చూపాలనుకుంటే రిప్డ్ జీన్స్ కూడా ధరించొచ్చు.
- ఎలాంటి ఇబ్బంది లేకుండా క్యాజువల్ లుక్ చూపాలనుకుంటే, కాంట్రాస్టింగ్ కలర్‌లో టీషర్ట్ వేస్తే చాలు. రిలాక్సింగ్, క్యాజువల్ ఔట్‌లుక్ కావాలనుకుంటే బ్లాక్ హుడీనీ బ్లాక్ జీన్స్‌తో ధరించొచ్చు.
- బ్లాక్ షర్ట్‌ను గ్రే ప్యాంట్స్‌తో ధరిస్తే క్లాసిక్ లుక్ ఇవ్వొచ్చు. మొత్తం బ్లాక్ కూడా మంచి ఆలోచన కానీ అది సూట్స్‌తో అయితే ఎదుటి వారిని ఇంప్రెస్ చేయొచ్చు.
- ఒన్లీ బ్లాక్ కష్టం.... ఇంకాస్త వెరైటీ కావాలనుకుంటే, బ్లాక్ చెక్స్ షర్ట్ ధరించొచ్చు. ఈ తరహా షర్ట్ ధరించినప్పుడు బ్లాక్ స్కిన్నీ జీన్స్ ధరిస్తే క్యాజువల్ ఔట్‌ఫిట్ ధరించిన అనుభూతి పొందొచ్చు.
- మన వాతావరణానికి పూర్తి అనువైన బ్లాక్ షర్ట్ అంటే షార్ట్ స్లీవ్ షర్ట్. కాకపోతే ఈవెనింగ్ వేర్‌గా మాత్రమే వీటిని ట్రై చేయాల్సి ఉంటుంది.
- బైకర్స్ కాస్త వెరైటీ ట్రై చేయాలనుకుంటే బ్లాక్ షర్ట్‌ను లెదర్ జాకెట్‌తో కలిపి ధరించొచ్చు. స్మార్ట్‌గా, కాంట్రాస్ట్‌గా ఇది ఉంటుంది. ఈ తరహా షర్ట్ వేసినప్పుడు ఫేడెడ్ బ్లాక్ జీన్స్, చంకీ బూట్స్ వాడాలి.
- కాలేజీ విద్యార్థులు బ్లాక్ షర్ట్ ధరించాలనుకుంటే పోలో షర్ట్ ధరించొచ్చు. అదే వర్కవుట్స్‌కు వెళ్లేవారు ఆలివ్ గ్రీన్ జాగర్ ప్యాంట్స్‌తో పాటుగా బ్లాక్ టీ షర్ట్ ధరించొచ్చు.



## శ్వేత సోయగాలు

తెలుపు రంగును ఫ్యాషన్ డిజైనర్లు తెగ ప్రేమించేస్తారు తెలుసా. ఈ ప్రేమకు సరైన పోలిక... చిత్రకారులు. అదెలాగంటే ఖాళీ కాన్వాస్ మీద రంగులద్దేందుకు చిత్రకారులు ఎంతగా తపించిపోతారో అంతగా ఫ్యాషన్ డిజైనర్లు తెలుపు రంగును ప్రేమిస్తారన్నమాట. తెలుపురంగు మిగతా ఏ రంగులతో జతకట్టినా అందంగా కనిపించడమే ఇందుకు కారణం. ముత్యంలా మెరిసిపోయే స్వచ్ఛమైన తెలుపు రంగుకు గులాబీ రంగు అద్దితే యువతుల చెక్కిళ్లు తలపుకొస్తాయి. ఎరుపు రంగు అద్దితే నుదిటిమీద కుంకుమ నాట్యమాడుతున్నట్టు ఉంటుంది. పసుపు రంగు అద్దితే ఇంటి వాకిలి గడప ఆనందాల స్వాగతాలు పలికినట్టే అనిపిస్తుంది. అదే ఆకుపచ్చ రంగుతో కలిస్తే ప్రకృతి ఒడిలో సేదతీరిన భావనే కలుగుతుంది. ఇలా తెలుపు రంగును ఏ రంగుతో జత చేర్చినా మనసుకు హాయైన భావనలు కలగడం ఖాయం. ఒక్క మాటలో చెప్పాలంటే మనసు పలికే తెలుపు భావనలు ఎంతో అపురూపం. ఈ మధ్య జరిగిన ఒక పరిశోధన కూడా కాస్త అటుఇటుగా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తపరిచింది.

తెలుపు రంగు వస్త్రాలు ధరిస్తే నిరాశా పూరిత భావాలు తగ్గుతాయనేది ఆ పరిశోధనా సారాంశం. మనసుకు హాయి కలిగించే మంత్రదండం తెలుపు రంగును ఆప్యాయంగా కౌగిలించుకోవడమే ఆలస్యం.



## ఎరుపు మెరుపు

బోల్డ్ ఈజ్ బ్యూటిఫుల్! అది రంగులకూ వర్తిస్తుంది. కాబట్టే ముదురు రంగులు ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌గా మారాయి. మరీ ముఖ్యంగా ఎరుపు రంగు లేటెస్ట్ ఫ్యాషన్ ట్రెండ్! కాబట్టి రౌడీ రెడ్ స్టయిల్స్ ఫాలో అయిపోదాం!




### రెడ్ స్పెక్స్

కళ్లజోడు ఫ్రేములు ఇప్పుడు ఎన్నో రకాల్లో దొరుకుతున్నాయి. వీటిలో ఎరుపు రంగువి ఎంచుకుంటే అందర్లోకి ప్రత్యేకంగా కనిపిస్తాం! ఎరుపు రంగు ఎంత దూరం నుంచి అయినా కళ్లను ఆకర్షిస్తుంది కాబట్టి కళ్లజోడు మిస్ కాదు.

### లిప్‌స్టిక్

లేలేత పెదవులకు ఎర్రరంగు లిప్‌స్టిక్ మరింత అందాన్నిస్తుంది. అందులోనూ మాట్ టైప్ రెడ్ లిప్‌స్టిక్స్, నెయిల్ పాలిష్‌లు వేస్తే కిల్లింగ్ స్టయిల్!

### యాక్సెసరీస్

గొడుగు నల్లగానే ఎందుకుండాలి?
ఎరుపుది ఎంచుకుంటే అదొక ఆకర్షణ.

### రెడ్ షూస్

అటైర్‌లో ఆటిట్యూడ్ కనిపించాలంటే ఎరుపును జోడించాలి. కాంట్రాస్ట్‌గా రెడ్ కలర్ షూ, బ్యాగ్ మ్యాచ్ చేస్తే అదిరిపోతుంది.

### రెడ్ ఫ్రాక్

ఫ్రాకులు ఎరుపువైతే ఆ ఆకర్షణే వేరు. నలుగురిలో నదురుగా కనిపించాలనుకుంటే మోకాళ్ల వరకూ ఉండే రెడ్ ఫ్రాక్ ఎంచుకోవాలి. లాంగ్‌ఫ్రాక్‌ల స్టయిల్ కూడా బాగుంటుంది. అయితే వీటికి మ్యాచింగ్ నెయిల్ పాలిష్, ఐ షాడో తప్పనిసరి.





## సమ్మర్ స్టయిల్

**హ్యాట్స్**, గాగుల్స్ పెట్టుకుని సమ్మర్ ఫ్యాషన్‌కి షిఫ్ట్ అయిపోతారు చాలామంది అమ్మాయిలు. అంతవరకు ఓకే కాని సమ్మర్‌లో సింపుల్‌గా, స్టయిలిష్‌గా కనిపించాలంటే ఏం చేయాలి... అదింకా సింపుల్. ఈ ఫోటోల్లో కనిపిస్తున్న అమ్మాయికి మల్లే రెడీ అయిపోవాలి. క్యాప్రిలు, ట్రౌజర్స్... ఏవి వేసుకున్నా వాటిపై టీషర్ట్ వేసుకోవాలి. జుట్టు మెడ మీద పడి చిరాకు పెట్టకుండా తలకి ఒక పక్కగా హెయిర్ బ్యాండ్ పెట్టేయాలి. ఒకవేళ ఈ హెయిర్‌స్టయిల్ నచ్చకపోతే జుట్టు ముఖం మీదకి పడకుండా హ్యాట్‌తో మేనేజ్ చేసేయొచ్చు. ఈ డ్రస్సింగ్‌తో హాట్‌హాట్ సమ్మర్‌లో మరింత హాట్‌గా కనిపించడం ఖాయం.

# వన్ గ్రామ్ గోల్డ్ జువెలరీ...

వన్గ్రామ్ గోల్డ్ జువెలరీ... ఒకప్పుడు దిగువ మధ్యతరగతి ప్రజలకు మాత్రమే పరిమితమైన ఈ ఆభరణాలు ఇప్పుడు సంపన్న వర్గాల మహిళలను కూడా ఆకర్షిస్తున్నాయి. పార్టీలు, వేడుకల్లో అతివలు వీటినే వినియోగిస్తున్నారిప్పుడు. బంగారం ధరలు రోజూ రికార్డులను తాకుతున్నాయి. దీపావళి నాటికి 30 వేల రూపాయల మార్క్‌కు 10 గ్రాముల బంగారం చేరిపోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పెరుగుతున్న ధరలు ఒకవైపు ఆందోళన కలిగిస్తుంటే.. మరోవైపు చైన్ స్నాచర్‌లు, దొంగల భయం. బయటకు వెళ్లిన వారు మంగళ సూత్రాలతో సహా అయినా సురక్షితంగా ఇంటికి వస్తారన్న గ్యారంటీ లేదు.

ప్రతి రోజూ చైన్ స్నాచర్ల విజృంభణ చూస్తూనే ఉన్నాం. ఈ భయాలకు చెక్ పెడుతూనే అతివలకు కావాల్సిన డిజైన్స్‌లో లభిస్తూ స్టైలిష్‌గా మార్కెట్‌ను ఆక్రమిస్తున్నాయి వన్ గ్రామ్ గోల్డ్ ఆభరణాలు.యాంటిక్ నుండి స్లిమ్ ఫిట్ జువెలరీ వరకూ వేలాది మోడల్స్ వస్తున్నాయి. ఇక సినిమా, టీవీ సీరియల్స్‌లో ఓ ఆభరణం కనిపించింది అని అంటే.. మరుసటి రోజుకు ఆ ఆభరణం ప్రత్యక్షమవటం కూడా నగరంలో కనిపిస్తోన్న నయా ట్రెండ్.

### బంగారానికి ప్రత్యామ్నాయం...



సప్లయ్ తక్కువ కావడం.. డిమాండ్ పెరగడం.. ప్రభుత్వాలు విధించే పన్నులు.. వెరసి పసిడి ధరలు ఆకాశంలో పయణించడం మొదలుపెట్టాయి. మరి ప్రత్యామ్నాయం ఏమిటి..? ఆ ఆలోచనలో నుండి పుట్టుకు వచ్చిందే వన్ గ్రామ్ గోల్డ్. మెడలో వీసమెత్తు బంగారం లేకుండానా అనే వారు కూడా ఇప్పుడు ఈ వన్గ్రామ్ జువెలరీ మెరుపుల పట్ల ఆకర్షితులవుతున్నారు. దీనికి తోడు ఫ్యాషన్ల పట్ల మోజు ఎలాగూ ఉంది. తమ డ్రెస్‌కు సారించేలా మ్యాచ్ అయ్యే రీతిలో ఆభరణాలు ఉండాలని కోరుకుంటోన్న మహిళలు పెరిగారు. ఇటీవలి కాలంలో అతి ఎక్కువగా కనిపిస్తోన్న ట్రెండ్ నల్లపూసలు (బ్లాక్ బీడ్స్) ను కూడా వన్గ్రామ్ గోల్డ్‌తో చేసినవే వాడుతుండటం. దాదాపు 100కు పైగా డిజైన్స్ ఈ నల్లపూసల్లో లభిస్తున్నాయిప్పుడు. ఆఫీస్‌వేర్ కలెక్షన్‌గా ఎక్కువమంది అతివలు ఇష్టపడుతున్న పెండెంట్, ఇయర్ రింగ్స్, చైన్‌లు కూడా ఎన్నో వెరైటీల్లో లభిస్తున్నాయి. వన్గ్రామ్ గోల్డ్‌కు ఇటీవలి కాలంలో విపరీతమైన ఆదరణ లభిస్తోందంటున్నారు చిరాగ్ అలీ లేన్‌లోని సాయి పెరల్స్ అండ్ గిఫ్ట్స్ అధినేత రమేష్‌కుమార్.

సరిగ్గా చెప్పాలంటే పది పన్నెండేళ్ల నుంచీ వీటిని ఆదరిస్తున్నారు కానీ ఇటీవలికాలంలో డిమాండ్ పెరిగింది. కేవలం 100 రూపాయల నుంచే వీటి ధరలు ఉండటం.. గరిష్టంగా 25 వేల రూపాయలకు తల నుంచి పాదాల వరకూ కావాల్సిన జ్యుయెలరీ మొత్తం వైవిధ్యమైన డిజైన్లలో లభించటం.. వీటికి తోడు కనీసం ఆరు నెలల వారెంటీ... ఇవన్నీ ఇటు వైపు మహిళలు దృష్టి సారించేలా చేసున్నాయంటున్నారు. అందుకే ఒకప్పుడు చిరాగ్ అలీ లేన్ లాంటి ప్రాంతాల్లో మాత్రమే కనిపించే ఈ ఆభరణాలు ఇప్పుడు ఫ్యాన్సీ షాపుల్లో కూడా కనిపిస్తున్నాయి. అయితే వన్గ్రామ్ గోల్డ్ ఆభరణాలను మాత్రమే అమ్మే షాప్‌లు హైదరాబాద్, సికిందరాబాద్‌లలోనే దాదాపు 500 వరకూ ఉన్నాయి. ఆబిడ్స్‌లోని చిరాగ్ అలీలేన్‌లోనే కనీసం 30 వరకూ ఈ తరహా ఆభరణాల షాపులు దర్శనమిస్తుండటం విశేషం.

### జాగ్రత్తలు తప్పనిసరి..

సాధారణంగా ఈ జువెలరీ ఓ సంవత్సరం పాటు అందాలను చిందిస్తాయి కానీ.. కొద్దిపాటి జాగ్రత్తలు తీసుకుంటే 10 సంవత్సరాలు కూడా పాడవకుండా ఉంటాయి. అలా ఎక్కువ కాలం మన్నాలంటే ఇలా చేయాల్సిందే అంటూ కొన్ని సూచనలు చేస్తున్నారు..

1 పాలిథిన్ కవర్ లేదా ప్లాస్టిక్ బాక్స్‌లలోనే వీటిని భద్రపరచాలి

2 ఆభరణాలను ధరించిన తరువాత పెర్ఫ్యూమ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ స్ప్రే చేయకూడదు.

3 స్నానం చేసేటప్పుడు ఈ ఆభరణాలను ధరించకూడదు. సబ్బు నీళ్లు తగిలితే త్వరగా పాడయ్యే అవకాశం ఉందట.

4 అతి ఎక్కువ వేడి ఉన్న ప్రాంతాల్లో ఈ జువెలరీ వాడకపోవడం మంచిది. ఎక్కువ వేడి శరీరం తత్త్వం కలిగిన వాళ్లు ఈ తరహా జువెలరీ జోలికి వెళ్లకపోవడమే ఉత్తమం.




## బీబీసీ చైర్మన్‌గా భారతీయుడు

# డాక్టర్ సమీర్ షా

### చైర్మన్‌గా రూ.1.68 కోట్ల వార్షిక వేతనం

**లండన్, (వెలుతురు):**
బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్(బీబీసీ) నూతన చైర్మన్‌గా తొలిసారిగా భారతీయ మూలాలున్న డాక్టర్ సమీర్ షా ఎంపికయ్యారు. 72 ఏళ్ల సమీర్ భారత్‌లోని ఔరంగాబాద్‌లో జన్మించారు. తర్వాత 1960లో బ్రిటన్‌కు వలస వెళ్లారు. టీవీ ప్రొడక్షన్, పాత్రికేయ రంగంలో నాలుగు దశాబ్దాల అనుభవం గడించిన సమీర్ గతంలో బీబీసీ నాన్-ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సేవలందించారు. బీబీసీలో సమకాలీన, రాజకీయ వ్యవహారాల విభాగం చీఫ్‌గానూ పనిచేశారు.

బ్రిటన్ రాజు చార్లెస్-3 ఈవారమే సంబంధిత ఎంపిక ప్రక్రియకు ఆమోద ముద్ర వేయడంతో గురువారం ఆయన నియామకాన్ని అధికారికంగా ప్రకటించారు.

మార్చి నాలుగో తేదీ నుంచి నాలుగేళ్లపాటు ఈ పదవిలో కొనసాగే సమీర్ దాదాపు రూ.1.68 కోట్ల వార్షిక వేతనం అందుకోనున్నారు. బ్రిటన్ టెలివిజన్ రంగానికి చేసిన విశేష కృషికిగాను 2019లో దివంగత బ్రిటన్ రాణి ఎలిజబెత్-2 సమీర్‌ను కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది బ్రిటిష్ ఎంపైర్‌తో సత్కరించారు. 1998 నుంచి సొంతంగా జ్యూపిటర్ టీవీని ఈయన నడుపుతున్నారు.

## పెద్దపల్లి లోక్‌సభలో

# బీజేపీ జెండా ఎగరేస్తాం...

### - విజయ సంకల్ప యాత్రలో భాగంగా బెల్లంపల్లి రోడ్ షోలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**బెల్లంపల్లి, (వెలుతురు):**
మరికొన్ని రోజుల్లో దేశంలో ఎన్నికలు జరగనున్నాయి. ఎవరూ ప్రధాని అయితే మన పిల్లల భవిష్యత్తు, దేశ భవిష్యత్ బాగుటుందే వారే ప్రధాని ఎన్నిక కావాల్సి అవసరం ఉంది. దాని కోసమే ఈ రోజు తెలంగాణ వ్యాప్తంగా ప్రజలను చైతన్యం చేసే విధంగా ఈ యాత్రలు ప్రారంభించడం జరిగింది. తెలంగాణ వ్యాప్తంగా 5 యాత్రలు ప్రారంభించడం జరిగింది.
మోడీ నాయకత్వంలో 9 ఏళ్ళుగా చేసిన కార్యక్రమా లను గుర్తు చేసుకోవాలి. పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో మోడీ గారి 4000 కోట్లతో ఎరువుల ప్యాక్టరీని ఓపెన్ చేయడం జరిగింది. యూరియా ఈ రోజు రైతులకు ఎంతో లాభం చేకూరుతుంది. రామగుండంలో 800 మోగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని మోడి శంకుస్థాపన చేసి ప్రారంభించారు. రామగుండంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఈ సారి పెద్దపల్లి లోక్ సభలో బీజేపీ జెండా ఎగరేస్తాం. పెద్దపల్లి లో జీజేపీ ఖచ్చితంగా గెలవాల్సిన అవసరం ఉంది.




## ఒంగోలులో తిరిగి అవే

# అబద్ధాలు చెప్పిన జగన్‌రెడ్డి

- చంద్రబాబు 2 సెంట్లు ఇంటి పట్టా ఇస్తే... దాన్ని సెంటుకు కుదించిన జగన్‌రెడ్డి
- గృహనిర్మాణానికి కేంద్ర నిధులకు తోడు రాష్ట నిధుల నుంచి లక్ష రూపాయలు ఇచ్చిన చంద్రన్న
- గృహ నిర్మాణానికి కేంద్ర నిధులతోనే సరిపెట్టి రాష్ట్ర నిధుల నుంచి ఒక్క రూపాయి ఇవ్వకుండా పేదలను అప్పులపాలు చేసిన జగన్‌రెడ్డి
- టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

**అమరావతి, (వెలుతురు):**
57 నెలల పాలనలో 14 లక్షల ఎకరాల అసైన్ మెంట్ భూములు కబ్జా చేసిన జగన్‌రెడ్డి ముఠా పేదల ద్రోహులు కాదా? దళిత, బడుగు వర్గాల కోసం చంద్రబాబు భూమి కొనుగోలు పథకం పెట్టి 5 వేల ఎకరాలు పేదలకు ఇస్తే, జగన్ ఈ పథకాన్ని రద్దు చేశారు. గృహ నిర్మాణానికి చంద్రబాబు 2 సెంట్లు ఇస్తే, దాన్ని జగన్ సెంటుకు కుదించారు.
సెంటు పట్టా పేరుతో రూ.7 వేల కోట్లు అవినీతి చేశారు. చంద్రబాబు విలువైన 2.60 లక్షల టిడ్కో ఇళ్లు నిర్మిస్తే, వాటిని లబ్దిదారులకు ఇవ్వకుండా ఎన్నికలు వచ్చేసరికి పేదల్ని మోసం చేయడానికి ఇళ్ల పట్టాల పేరుతో మోసం చేస్తున్నారు.
రాబోయే చంద్రబాబు ప్రభుత్వం ప్రతి పేదవారికి 2 సెంట్ల ఇంటి పట్టా ఇస్తారు. టీడీపీ 5 ఏళ్ల పాలనలో 12 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు ఇచ్చి జగన్‌రెడ్డి 25 లక్షల ఇళ్లు నిర్మించి పేదలకు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పారు. కేవలం 5 లక్షల ఇళ్లే నిర్మించారు. గృహనిర్మాణం పేరుతో పేదల్ని అప్పులపాలు చేశారు. గృహ నిర్మాణానికి చంద్రన్న కేంద్రం ఇచ్చే దానికి



అదనంగా రాష్ట్ర నిధుల నుండి అదనంగా లక్ష రూపాయలు ఇచ్చారు. జగన్ కేంద్రం ఇచ్చే రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చి, రాష్ట్ర నిధుల నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. దీనివల్ల పేదలు అప్పులపాలయ్యారు. ఇంతేకాకుండా ఎన్టీఆర్, చంద్రబాబు ఎన్నో ఏళ్ల క్రింద ఉచితంగా ఇచ్చిన ఇళ్లకు ఓటీయస్ పేరుతో బలవంతంగా రూ.10వేల నుండి రూ.30 వేలు వసూలు చేశారు. ప్రజా రాజధాని అమరావతి 29 గ్రామాల్లో దళితులు, బీసీలు, మైనారిటీలు 80 శాతంపైగా ఉన్నారు. వీరి భూముల్లో బయటి గ్రామాల వారిని తెచ్చి అమరావతి స్థానిక పేద లకు బయటి వారికి మధ్య రచ్చ పెట్టిన పేదల ద్రోహి జగన్. చంద్రబాబు పాలనలోనే పేదలకు ఇళ్ళస్థలాలు, సాగుభూములు, పక్కా ఇళ్ల నిర్మాణం అధికంగా జరిగిందనేది నిజం. ఒంగోలులో నేడు జగన్ చెప్పినవన్నీ పాత అబద్ధాలే.

# ఉద్యోగులపై బొత్స చిరాకు

- ఉద్యోగ సంఘాలతో మంత్రుల కమిటీ భేటీ

**అమరావతి, (వెలుతురు):**



జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శుక్రవారం మంత్రుల కమిటీ చర్చలు చేపట్టింది. 16 ఉద్యోగ సంఘాలతో మంత్రి బొత్స, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి సమావేశమయ్యారు. పీఆర్సీ బకాయిలు, పెండింగ్ డీఏలపై ఈ భేటీలో చర్చించారు. డిమాండ్ల పరిష్కారానికి ఈ నెల 27న చలో విజయవాడకు ఏపీ ఐకాస పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఉద్యోగ సంఘాల నేతలతో మంత్రుల కమిటీ అత్యవసరంగా భేటీ అయింది. ఉద్యోగులకు మధ్యంతర భృతి చెల్లించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది..

బకాయిలు చెల్లించాలని వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర సచివాలయ ఉద్యోగులపై మంత్రి బొత్స చిరాకు పడ్డారు. ఏపీ జేఏసీ ఉద్యోగ సంఘాలతో భేటీ అయ్యేం దుకు సచివాలయానికి వచ్చిన మంత్రిని ఉద్యోగులు చుట్టుముట్టారు. సమస్యలను మంత్రికి తెలిపారు. ఎన్ని కల కోడ్ రాకముందే బకాయిలు చెల్లించాలని కోరిన ఉద్యోగులపై బొత్స అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల కోడ్‌కు, బకాయిలు విడుదలకు సంబంధం ఎంటని ప్రశ్నించారు. మరోసారి వచ్చి కలవాలని కోరారు.

## నేడు జనసేన-టిడిపి తొలి జాబితా విడుదల?

**అమరావతి,(వెలుతురు):**
టీడీపీ-జనసేన ఉమ్మడి జాబితా శనివారం విడుదలయ్యే అవకాశం ఉన్నట్టుగా తెలుస్తోంది . సుమారుగా 60 నుంచి 70 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉంది. వివాదాలు లేని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించే ఆలోచనలో ఇరు పార్టీలుఉన్నట్లు సమాచారం. ముఖ్యనేతలు అందుబాటులో ఉండాలని ఇప్పటికే ఇరు పార్టీల సమాచారం అందించారు. ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ముఖ్య నేతలతో కలిసి జాబితాపై కసరత్తు చేస్తున్నారు. అటు మంగళగిరిలోని పార్టీ ఆఫీసులో కూడా పవన్ కల్యాణ్ జాబితాపై కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో జనసేనాని పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ పోటీచేసే స్థానాలు ఉండనున్నాయి.

# బస్సు యాత్రకు బ్రహ్మరథం

- బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్

**హైదరాబాద్, (వెలుతురు):**
లాస్య నందిత మరణ వార్త మాకు తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. బీజేపీ యాత్రకు మంచి స్పందన వస్తుంది.45 అసెంబ్లీ స్థానాలలో 6 పార్లమెంట్ స్థానాలలో యాత్ర ముగిసింది.ప్రజలు పెద్ద ఎత్తున పార్టీలకు అతీతంగా యాత్రలో పాల్గొంటున్నారు. రాముని గుడి కట్టారని పల్లెల్లో ప్రజలు బస్సు యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారు. రాముని ప్రాణ ప్రతిష్ట కు రాని కాంగ్రెస్ పై ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారు.
మంత్రులు,ముఖ్యమంత్రులు వారి స్థాయిని తగ్గించుకొని బీజేపీపై నీచంగా మాట్లాడు తున్నారు. బస్సు యాత్ర రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు తీసుకొస్తుంది.ప్రజలకిచ్చిన హామీలను మర్చిపోయేలా బీజేపీ పై అనవసర దాడులు కాంగ్రెస్ చేస్తుంది.బస్సు యాత్ర స్పందన చూసి కాంగ్రెస్ ఓర్వలేకపోతున్నారు. కాంగ్రెస్ వచ్చిందంటే అవినీతి పాలనకు గారంటీ అని అర్థం.హామీల విషయంలో అవసరం తీరాక ఒకలా..తీరకముందు ఒకలా



కాంగ్రెస్ వ్యవహరిస్తుంది. నా పర్యటనలో చూసా ..సీతారామపురంలో 1100 ఎకరాల భూమిని అప్పనంగా గత ప్రభుత్వం దోచు కుంది. రెండు మాసాలు గడచినా రుణ మాఫీ, రైతుబంధు, ఇచ్చిన హామీలు ఎందుకు ఇవ్వడం లేదు? పార్లమెంట్ ఎన్నికల పేరుతో కాంగ్రెస్ కాలయాపన చేస్తుంది. విభజన హామీలలో భాగంగా ములుగులో ట్రైబల్ ఇనిస్టిట్యూట్ కేంద్రం మంజూరు చేసింది.



## బహిరంగ ప్రదేశాల్లో

# సౌర విద్యుత్తు ఉత్పతి

- పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి
- ఐదు ఏండ్లుగా పాలసీ లేకపోవడంతో రాష్ట్రానికి నష్టం
- సాగునీటి జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తికి చర్యలు
- ప్రజాభవన్‌లో టిఎస్ రెడ్కో అధికారులతో డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క సమీక్ష

**హైదరాబాద్, (వెలుతురు):**
మారుతున్న కాలమాన పరిస్థితులు, కేంద్రం ఇతర సంస్థల నుంచి అందుతున్న ఆర్థిక సహాయం తదితర అంశాలను దృష్టిలో పెట్టు కొని రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శు క్రవారం ప్రజాభవన్‌లో పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిపై టి.ఎస్ రెడ్కో అధికారులతో డిప్యూటి సీఎం సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాలుష్య రహిత విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి పునరుత్పాదక విద్యుత్తు వనరులపై దృష్టి కేంద్రీకరించాలని అధికారులను అదేశిం చారు. పునరుత్పాదక విద్యుత్తు పెంచుకునేం దుకు బహిరంగ స్థలాలు, ప్రభుత్వ కార్యాల యాలు, జలాశాయాలను గుర్తించి అవసరమైన ప్రతిపాదనలు వెను వెంటనే సిద్ధం చేయాలని చెప్పారు. గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవసరమైన అన్ని శాఖలను భాగస్వాములుగా చేసి త్వరలో సమీక్ష చేస్తామన్నారు.
ప్రత్యేక పాలసీ లేకపోవడం మూలంగా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వినియోగించుకోలేక పోయామని, కాలమాన పరిస్థితుల్లో పెరుగు తున్న కాలుష్యాన్ని తగ్గించుకోలేకపోయామ న్నారు.

త్వరలో సాగునీటి శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని అందుబాటులోకి తెచ్చే ప్రక్రి యను వేగవంతం చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో టి.ఎస్ రెడ్కో వైస్ అండ్ చైర్మెన్ జానయ్య, సింగరేణి సంస్థల చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, టి.ఎస్ రెడ్కో జనరల్ మేనేజర్ జిఎస్‌వి ప్రసాద్, ప్రాజెక్టు డైరెక్టర్లు రామకృష్ణ, కిరణ్ కుమార్ తది తరులు పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ కావాలంటే

# కుల గణన జరగాలి

- కులగణనలో నిజాయితీగా ఉన్నాం: మంత్రి పొన్నం ప్రభాకర్
- కులగణన తీర్మానం చారిత్రాత్మకం: బీసీ మేధావులు
- కులగణన సమావేశంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్, (వెలుతురు):**
బీసీ సబ్ ప్లాన్ కావాలంటే కుల గణన జరగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు, శుక్రవారం సాయంత్రం సచివాలయంలో జరిగిన కులగణన సమావేశంలో ఆయన పలు అంశాలు బీసీ మేధావులతో, అధికారులతో చర్చించి మాట్లాడారు. దేశ సంపద కొద్ది మంది చేతుల్లో ఉంది, ఎక్కువమంది ప్రజలు కనీస అవసరాలు కూడా తీర్చుకోలేక పోతున్నారు. ఈ అంతరాలు తొలగి పోవాలంటే కులగణన జరగాల్సిందేనని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు.

కులగణనకు సంబంధించి వివిధ రాష్ట్రాలతో పాటు బీహార్లో ఎటువంటి న్యాయపర చిక్కులు లేకుండా, విజయవంతంగా సర్వే జరిగి చట్టరూపం దాల్చిన తీరును ఆయన అధికారులు అడిగి తెలుసుకున్నారు. కులగణనకు సంబంధించి రాష్ట్ర క్యాబినెట్ కట్టుబడి ఉందన్నారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన చేపడుతామని దేశానికి ఆదర్శంగా నిలుస్తామని అసెంబ్లీ ఎన్నికల సమయంలో మా నాయకుడు రాహుల్ గాంధీ స్పష్టం చేశారని డిప్యూటీ సీఎం బీసీ నేతలకు వివరించారు. కుల గణన కేవలం పొలిటికల్ రిక్రూట్మెంట్ కోసమే కాకుండా జనాభాకు అనుగుణంగా దేశ సంపద పంచాలి. సంపద ఎక్కడ ఉంది, భూమిలేని నిరుపేదలు ఎందరు, విద్యలో వెనుకబాటు, ఇల్లు లేని వారు, ద్విచక్ర వాహనాలు లేని వారు ఇలా అన్ని అంశాలు కులగణన సర్వేలో వెలుగులోకి వస్తాయన్నారు. బీసీ సబ్ ప్లాన్ ద్వారా ప్రయోజనం చేకూర్చాలంటే కులగణన జరిగి తీరాలని అన్నారు.



అసెంబ్లీలో కులగణన తీర్మానం ప్రవేశపెట్టడం ద్వారా ఒక ఘట్టం ముగిసిందని బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మేం నిజాయితీగా ఉన్నాం, క్యాబినెట్లో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా కులగణన తీర్మానాన్ని ఆమోదించాం. ఈ విషయాన్ని పబ్లిక్ డిమాండ్ లో పెట్టామని పొన్నం ప్రభాకర్ తెలిపారు. కులగణన విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశు ద్ధితో ఉందని ప్రజలకు అర్థమైందనీ మాజీ జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంతో మరో 15 ఏళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఉంటుందని ఆయన అభినందించారు. కులగనన తీర్మానం అసెంబ్లీలో ఆమోదింప చేయడం ద్వారా కొత్త ప్రభుత్వం పొలిటికల్ విల్లింగ్ అర్థమైందని ప్రొఫెసర్ మురళీధర్ అన్నారు.

ఈ అంశాన్ని చివరి వరకు తీసుకెళ్తారు, అధికారులకు ప్రభుత్వానికి ఈ అంశంలో చిత్తశుద్ధి ఉందని మాకు ప్రగాఢ నమ్మకం కలిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక పెద్ద జాతీయ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ కులగననకు కట్టుబడి ఉండడం విప్లవాత్మకమైన చర్య అని ప్రొఫెసర్ సింహాద్రి అన్నారు. కుల గణన విజయవంతంగా పూర్తి అయితే మిగిలిన అన్ని అంశాలు ఒక్కొక్కటిగా పరిష్కారం అవుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. కింది కులాల పట్ల ఈ ప్రభుత్వానికి నిజాయితీ నిబద్ధత ఉందని మాకు భరోసా కలిగిందని బీసీ నేత క్రాంతి కుమార్ అన్నారు. అంధకారంలో ఉన్న బతుకులకు కొత్త ప్రభుత్వం వెలుగులు చూపిస్తుందన్న నమ్మకం కలిగిందన్నారు. కార్యక్రమంలో ఆకునూరి మురళి, విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి బుర్ర వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com